

# చైతన్యరథం

సమాజమే దేవాలయం. ప్రజలే దేవుళ్ళు



**Voice of the leader**

సాగునీటి ప్రాజెక్టులను, సాగునీటి రంగాన్ని వైసీపీ ప్రభుత్వం నాశనం చేస్తోంది. కృష్ణా జలాల అంశంలో ప్రభుత్వ విధానంతో రాష్ట్రానికి తీవ్ర నష్టం జరిగనుంది. కృష్ణా జలాల కేటాయింపుల పునఃసమీక్ష అంశంపై ప్రజలు గట్టిగా పోరాటం చేయాలి. ప్రజల సమస్యలపై పోరాటం ఆపొద్దు. నన్ను అక్రమంగా జైల్లో పెట్టినా... ప్రజల సమస్యలపైనే పోరాటం చేస్తూనే ఉండాలి. రేపు కాకపోతే మరొకరోజైనా నేను బయటకు వస్తాను. - నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

లోకేష్‌కు ఊరట!
స్కిల్ కేసులో నిందితుడు
కాదని స్పష్టం చేసిన సీఐడీ
2

అంగళ్లు కేసులో
చంద్రబాబు ముందస్తు
బెయిల్‌పై నేడు తీర్పు
3

స్కిల్ కేసులో చంద్రబాబు
బెయిల్‌పై విచారణ
17కు వాయిదా
3

# ఏపీ హేట్స్ జగన్! ఎందుకు?



## రెండో ఛాన్స్‌కు నో చెప్పటానికి 100 కారణాలు

గత ఎన్నికలకు ముందు ఊరూరా తిరిగి 'ఒక్క ఛాన్స్ ఇవ్వండి ప్లీజ్' అంటూ ప్రాధేయపడి అధికారంలోకి వచ్చాక పూర్తిగా ప్రజల ఆశలు, ఆశయాలకు విరుద్ధంగా పరిపాలన చేస్తూ నవ్యాంధ్రను విధ్వంసానికి గురిచేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిది. తనపైన ఉన్న పలు కేసుల నుండి రక్షణ పొందటానికి అధికారమే శరణ్యమని గుర్తించి ప్రజలను మరోసారి మోసగించటానికి 'వై ఏపీ నీడ్స్ జగన్' అన్న అసత్యపు ప్రచారానికి ఆయన శ్రీకారం చుట్టారు. అయితే... గత ఐదేళ్ల జగన్నాటకాన్ని పూర్తిగా గమనించిన అన్ని వర్గాల ప్రజలు... నీకు ఒక ఛాన్స్ ఇచ్చి చావుదెబ్బ తిన్నాం.. మరో ఛాన్స్ ఇచ్చి రెండోసారి మోసపోము అని చెప్పటానికి సన్నద్ధమయ్యారు. ఇందుకు సంకేతమే ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ, పంచాయతీ ఎన్నికల్లో వైసీపీకి తగిలిన గట్టి ఎదురు దెబ్బలు.

- మిగతా 2లో..

ఇండియా, ఎన్డీఏ కూటములకు

## సమదూరం

అమిత్ షా కలవాలనుకుంటున్నట్లు సమాచారం వచ్చిందన్న లోకేష్



4

దొంగ ఓట్లతో గెలిచేందుకు

## జగన్ కుట్రలు: అచ్చెన్న

- ఓటర్ల జాబితాలో అక్రమాలపై రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి టీడీపీ ఫిర్యాదు
- సానుకూలంగా స్పందించారన్న నేతలు



2

## అభివృద్ధి చేయటమే చంద్రబాబు తప్పా

### అదే నేరమైతే ప్రజలకు దిక్కెవరు: భువనేశ్వరి

అమరావతి: చంద్రబాబు ఏం తప్పు చేశారని జైల్లో పెట్టారని ప్రజలు, కార్యకర్తల్లో ఆవేదన ఉందని భువనేశ్వరి వ్యాఖ్యానించారు. టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు అరెస్ట్‌పై ఆయన భార్య నారా భువనేశ్వరి గురువారం సామాజిక అనుసంధాన వేదిక ఎక్స్ లో స్పందించారు. ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి చేసినందుకు అరెస్ట్ చేశారా? అని ప్రశ్నించారు. ప్రజలు ఆనందంగా ఉండాలి...

- మిగతా 2లో..



చంద్రబాబుపై జగన్‌రెడ్డి

## పైశాచికానందం

- అరెస్ట్ మొదలుకొని అన్నింటా కక్ష సాధింపే!
- జైల్లో సరైన వసతుల్లేక దెబ్బతిన్న టీడీపీ అధినేత ఆరోగ్యం
- ఈ తరుణంలో విజయవాడకు కోర్టుకు వ్యక్తిగతంగా హాజరు
- దెబ్బతిన్న ఆరోగ్యంతో 400 కి.మీ. ప్రయాణమా?
- అరెస్ట్ సమయంలోనూ 48 గంటల పాటు నిద్ర లేకుండా వేధింపులు

8

లోపలి పేజీల్లో..

పేదలకు పక్కాఇళ్ల నిర్మాణంలో జగన్ పూర్తిగా విఫలం: పంచుమర్తి 3

కమీషన్ల స్కిల్ తప్ప సజ్జలకేం తెలుసు: వర్ల రామయ్య 5

నాలుగున్నరేళ్లుగా పేదలను పీడించిన జగన్: ఆనంద్‌బాబు 5

దేశంలోనే అతితక్కువ ఖర్చుతో ఫైబర్ కనెక్షన్లు ఇవ్వటమే చంద్రబాబు నేరమా: పట్టాభి 6

అది ఫ్యాక్ట్ చెక్ కాదు.. ఫేక్ చెక్: విజయ్‌కుమార్ 7

చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌పై 30వ రోజూ కొనసాగిన నిరసనలు 9

# లోకేష్‌కు ఊరట!

- స్కిల్ కేసులో నిందితుడు కాదని స్పష్టం చేసిన సీఐడీ
- ముందస్తు బెయిల్ పిటిషన్ మూసేసిన హైకోర్టు

అమరావతి: ఆధారాలు లేకపోయినా ఎవరు కావాలంటే వారిపై కేసులు పెట్టేస్తున్న సీఐడీ.. లోకేష్ ను నిందితుడిగా చేర్చడానికి మాత్రం వెనుకడుగు వేస్తోంది. గతంలో ఫైబర్ గ్రిడ్ కేసులో లోకేష్ నిందితుడుకాదని చెప్పిన సీఐడీ.. తాజాగా స్కిల్ డెవలప్ మెంట కేసులోనూ అదే మాట చెప్పింది. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను హైకోర్టు మూసేసింది. స్కిల్ కేసులో లోకేష్‌ను ముద్దాయిగా చూపలేదని... అందువల్ల అయనను అరెస్టు చేయబోమని కోర్టుకు సీఐడీ తరపు న్యాయవాదులు తెలిపారు. ఒకవేళ కేసులో లోకేశ్ పేరును చేర్చితే 41ఏ నిబంధనలు అనుసరిస్తామన్నారు. దీంతో లోకేశ్ పిటిషన్‌ను న్యాయస్థానం డిస్పోజ్ చేసింది. లోకేశ్ ముందస్తు బెయిల్ పిటిషన్‌పై ఏపీ హైకోర్టులో ఈ నెల 4నే విచారణ జరిగిన విషయం తెలిసిందే. ఈ నెల 12 వరకు లోకేశ్‌ను అరెస్టు చేయవద్దని సీఐడీని అదేశించిన న్యాయస్థానం... గురువారం మరోసారి విచారణ చేపట్టింది. సీఐడీ దాఖలు చేసిన చంద్రబాబు రిమాండ్ రిపోర్టులో చంద్రబాబు కుటుంబ సభ్యులు లబ్ధి పొందినట్లు పేర్కొన్నారని లోకేశ్ తరపు న్యాయవాది కోర్టు దృష్టికి తెచ్చారు. ఈ నేపథ్యంలోనే పిటిషనర్‌ను అరెస్టు చేసేందుకు అవకాశం ఉన్నందునే ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేసినట్లు కోర్టుకు తెలిపారు. ఇరువైపుల వాదనలు విన్న న్యాయస్థానం... లోకేశ్ పిటిషన్‌ను డిస్పోజ్ చేసింది.

కోర్టుకు చెప్పినందున నిందితునిగా చేర్చాలంటే ముందుగా కోర్టు దృష్టికి తీసుకెళ్లాల్సి ఉంటుంది. ఒక్క ఇన్నర్ రింగ్‌రోడ్డు (ఐఆర్ఆర్) కేసులోనే లోకేష్ ను నిందితుడిగా చేర్చారు. అందులోనూ తర్వాత సెక్షన్లు మార్చి 41ఏ నోటీసులు ఇచ్చారు. రెండు రోజులు విచారణ జరిపారు. రెండు రోజుల విచారణలో కేసుకు సంబంధం లేని.. గూగుల్ లో దొరికే ప్రశ్నలే అడిగారని లోకేష్ తేల్చేశారు.

## జగన్‌కు పిచ్చి ముదిరింది: లోకేష్

అమరావతి: జగన్‌కు పిచ్చి ముదిరిందని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ విమర్శించారు. నాలుగున్నరేళ్లుగా దోచుకోవడం, దాచుకోవడం, దాడులు చేయడం తప్పించి చేసిన అభివృద్ధి శూన్యం. సీఎంగా చేసిన మంచి పని ఒక్కటీ లేదు. అసలే సైకో అయిన జగన్‌కి అధికారమదం ఎక్కింది. ఫ్రస్టేషన్ పీక్స్‌కి చేరి పిచ్చిగా వాగుతున్నాడు. చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌పై జగన్ ప్రేలాపనలు చూస్తుంటే పిచ్చి ముదిరిందని స్పష్టం అవుతోందని లోకేష్ అన్నారు.

## అభివృద్ధి చేయటమే చంద్రబాబు తప్పా

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నతంగా జీవించాలని తపించినందుకు జైలుకు పంపించారా? ఈ రోజు ఆంధ్రప్రదేశ్ ప్రజల్లో కానీ, తెలుగుదేశం పార్టీ కార్యకర్తల్లో కానీ ఒక్కటే ఆవేదన ఉందని, అసలు చంద్రబాబు ఏం తప్పు చేశారని జైల్లో పెట్టారు? ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి చేసినందుకా? ప్రజలు ఆనందంగా ఉండాలి, ఉన్నతంగా జీవించాలి అని తపించినందుకా? అదే తప్పు అంటే ప్రజలకు దిక్కెవరు? అని ట్వీట్ చేశారు. సీబీఎన్ బైల్డ్ ఫర్ డెవలపింగ్ ఏపీ అని హ్యాష్ ట్యాగ్‌తో ట్వీట్ చేశారు. చంద్రబాబు అక్రమ అరెస్ట్‌పై మా కుటుంబానికి మద్దతు తెలుపుతున్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. చంద్రబాబు బయటకు రావాలని ప్రార్థిస్తున్న ప్రతి సోదరుడికి, ప్రతి మహిళకు చేతులు జోడించి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు భువనేశ్వరి ట్వీట్ చేశారు.

# దొంగ ఓట్లతో గెలిచేందుకు జగన్ కుట్రలు: అచ్చెన్న



అమరావతి: ప్రజల మద్దతులేదని తెలిసి దొంగ ఓట్లతో గెలిచేందుకు జగన్‌రెడ్డి,వైసీపీ నేతలు కుట్రలు పన్నుతున్నారని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు ఆరోపించారు. ఓటర్ల జాబితాలో జరుగుతున్న అక్రమాలను ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. రాష్ట్రంలో ఓట్ల తొలగింపు,దొంగ ఓట్లపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్‌కుమార్ మీనాకు టీడీపీ ప్రతినిధి బృందం విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు గురువారం సచివాలయంలో రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారిని అచ్చెన్నాయుడు నేతృత్వంలోని ప్రతినిధి బృందం కలిసి ఫిర్యాదుచేసింది.వైసీపీ ప్రభుత్వం రానున్న ఎన్నికల్లో దొంగ ఓట్లతో గెలవాలని చేస్తున్న అక్రమాలను, వైసీపీ దొంగ ఓట్ల వ్యవహారాన్ని పూర్తి వివరాలతో ఎన్నికల కమిషనర్‌కు వినతిపత్రం ద్వారా వివరించారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికలు జరిగేలా చూడాలని కమిషనర్‌ను కోరారు. అనంతరం అచ్చెన్నాయుడు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం వచ్చాక ఒక్క ఎలక్షన్ కూడా ప్రజామోదంతో గెలిచిన సందర్భాలు లేవన్నారు. ఎప్పుడూ అక్రమాలు చేసి గెలవడం జగన్‌కు అలవాటైంది. గ్రామపంచాయతీ ఎన్నికలు సహా, ప్రతి ఎన్నికల్లోనూ అదే విధంగా గెలిచారు. రానున్న కాలంలో అయినా ఎన్నికలు ప్రజాస్వామ్యబద్ధంగా జరగాలని టీడీపీ భావిస్తోంది. రాష్ట్రంలో ఓట్ల దొంగలు పడ్డారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఓట్ల దొంగలు రాష్ట్రంలో కొత్త వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నారు. అవ్యవస్థను ఉపయోగించి ప్రతిపక్షాల ఓట్లను తొలగిస్తున్నారు. వారికి అనుకూలంగా వున్న వారి పేర్లను బూత్‌లలో చేర్చి అక్రమంగా గెలవాలని చూస్తున్నారు. జరుగుతున్న ఈ తతంగాన్ని స్టేట్ ఎలక్షన్ కమిషన్ దృష్టికి తీసుకెళ్లాం. గతంలో కూడా చంద్రబాబు నాయుడు ఢిల్లీ వెళ్లి సెంట్రల్ ఎన్నికల కమిషన్‌కి కూడా ఫిర్యాదు చేసి ఉన్నారు. వాలంటీర్, సచివాలయ వ్యవస్థలను ఉపయోగించి ఎన్నికల విధానాన్ని భ్రష్టు పట్టించారు. వీటన్నింటినీ రాష్ట్ర ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్లాం. పర్చూరులో జరిగిన సంఘటనపై నిర్దిష్టంగా ఫిర్యాదు ఇస్తే వెంటనే చర్యలు తీసుకుని అధికారులను సస్పెండ్ చేశారు. ఫిర్యాదు అందగానే చర్యలు తీసుకోవాలని కోరాం. తిరుపతి ఉప ఎన్నికల్లో కూడా అవకతవకలు జరిగాయి. మేం కంప్లైంట్ ఇచ్చాం. నామమాత్రంగా ఎఫ్ఐఆర్ నమోదు చేస్తున్నారు తప్ప తదనంతరం ఎటువంటి చర్యలు చేపట్టడంలేదు. పర్చూరు, తిరుపతిలో ఎఫ్ఐఆర్ లు నమోదు చేసి ఆపారు. వెంటనే దానిపై ఎంక్వైరీచేసి యాక్షన్ తీసుకోవాలని చెప్పాం. పయ్యావుల కేశవ్ ఫిర్యాదుతో ఉరవకొండ నియోజకవర్గంలో ఇద్దరు ఆఫీసర్లను సస్పెండ్‌చేశారు. ఇంకా లోతుగా చర్యలు చేపట్టి కఠిన చర్యలు తీసుకోవాలని ఎన్నికల కమిషనర్‌ను కోరాం. వైసీపీ నాయకులు వాలంటీర్లను ఉపయోగించుకొని ఫారం 6, 7లు విపరీతంగా సమర్పిస్తున్నారు. అర్హత కలిగినవారిని మాత్రమే ఓటర్ లిస్టుల్లో చేర్చాలని కమిషన్‌కు తెలిపాం. దానిపై కూడా చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం ఒక వ్యక్తి 5 దరఖాస్తుల కంటే ఎక్కువగా పెట్టడానికి అవకాశం లేదు. నేడు 57మంది దాదాపు వెయ్యేసి దరఖాస్తులు పెట్టారు. సుమారు 2,500మంది పది నుంచి వంద దరఖాస్తులు పెట్టి దొంగ ఓట్లకింద చేర్చాలనే ప్రయత్నం చేస్తున్నారు. మేం పేర్ల వారీగా నాలుగు కంటే తక్కువ అప్లికేషన్‌లు పెట్టామని జిల్లాల వారీగా, నియోజకవర్గాల వారీగా పేర్లతో సహా కమిషనకు పూర్తి వివరాలతో ఫిర్యాదు చేశాం. ఆయన కూడా సీరియస్‌గా యాక్షన్ తీసుకుంటామని చెప్పారు. ఇది సంతోషించదగ్గ విషయం. ఇప్పటికైతే మేం ఇచ్చిన ఫిర్యాదులపైన చర్యలు తీసుకుంటున్నారు. ఇంకా దాన్ని ఉధృతం చేయాలి. వైసీపీ నాయకుల మాటలు విని ఓటర్ లిస్టుల్లో అవకతవకలు చేస్తే అధికారులు తగుమూల్యం చెల్లించుకోక తప్పదు. పద్ధతి ప్రకారం చేయాలని అచ్చెన్నాయుడు హెచ్చరించారు

### జగన్‌ను రాజకీయంగా ఉరి తీయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు

45 సంవత్సరాల రాజకీయ చరిత్ర కలిగిన చంద్రబాబుపై సంబంధంలేని, అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేసి 34 రోజులుగా జైల్లో పెట్టారు. ఇంత వరకు ఎక్కడా అవినీతి జరిగిందని గానీ, ఆయనకు డబ్బులు అందాయని గానీ నిరూపించలేక పోయారు.జగన్ అరెస్టు అయితే ఆయన కుటుంబ సభ్యులు తప్ప ఎవరూ బయటికి రాలేదు. నిజాయితీపరుడు, తెలుగు జాతి గర్వించే వ్యక్తి, ప్రపంచ స్థాయిలో గుర్తింపు తెచ్చిన చంద్రబాబును అన్యాయంగా అరెస్టు చేశారు.యావత్ తెలుగు జాతే కాకుండా, అన్ని రాజకీయ పార్టీలు దీన్ని ఖండిస్తూ రోడ్లపైకి వచ్చి నిరసనలు చేశారు. చంద్రబాబుని అక్రమంగా అరెస్టు చేసినప్పటి నుండి రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీని లేకుండా చేయాలని వైసీపీ సైకోలు పిచ్చి కలలు కంటున్నారు.అది కాస్త బూమరాంగ్ అయింది. ప్రతి ఒక్కరు వైసీపీ వికృత సైకో చేష్టలను తిడుతున్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా వైసీపీని, జగన్‌ను రాజకీయంగా ఉరితీయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు. చంద్రబాబు అరెస్టు గురించి తనకు తెలియదు, నేను లండన్ వెళ్లాను, పోలీసులు ఎత్తి పడేశారని, తన ప్రమేయమే లేదని జగన్ ఎగతాళిగా మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ ప్రమేయంతో ఈ అరెస్టు జరిగిందన్నాడు. రాష్ట్ర ప్రజలకు తప్పుడు సమాచారమిచ్చాడు. రాష్ట్రంలో జరుగుతున్న అక్రమ అరెస్టులు, పరిణామాల్ని, అక్రమ కేసుల విషయాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాల్సిన బాధ్యత ఒక రాజకీయ, ప్రతిపక్ష పార్టీగా మాకుంది. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా దృష్టికి తీసుకెళ్లాం. లోకేష్‌ను, అయన కుటుంబాన్ని ఇబ్బంది పెడుతున్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం, వాక్ స్వాతంత్రపు హక్కు లేదు. అమిత్ షా సానుకూలంగా స్పందించారు. జగన్ చేసింది తప్పు, చంద్రబాబు అరెస్టులో మా ప్రమేయం లేదని అమిత్ షా చెప్పారు. ఈ వ్యవహారాలను గమనిస్తున్నామని, మా మద్దతు ఎప్పుడూ న్యాయానికి, ధర్మానికి ఉంటుందని అమిత్ షా స్పష్టంగా చెప్పారు. మేం అమిత్ షాను కలవాలని పురందేశ్వరి, కిషన్ రెడ్డి లను అడిగితే.. ఫలానా సమయానికి రండని చెబితే మేం వెళ్లే సరికి వారు అక్కడ ఉన్నారు తప్ప కలిసి వెళ్లలేదు. అందరూ కలిసి మాట్లాడారు. రాష్ట్రంలో ఏం జరుగుతోందో వివరించాల్సిన బాధ్యత రాష్ట్ర బీజేపీ అధ్యక్షులపై కూడా ఉంది. పురందేశ్వరి అ విధంగా వెళ్లారే తప్ప ప్లానింగ్ ప్రకారం ఏమీ వెళ్లలేదు. వైసీపీని చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు. వైసీపీ ఆరిపోయే దీపం. వైసీపీ ప్రస్తుతం వెంటిలేటర్ పై ఉంది. ఎల్లకాలం అందరినీ మోసం చేయలేరని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

### విశాఖను దోచుకున్నారు

ఉత్తరాంధ్ర ప్రజలు కష్టాన్ని నమ్ముకున్న ప్రజలు. వ్యవసాయంపై ఆధారపడిన ప్రాంతం. ప్రశాంతంగా ఉన్న ప్రాంతాన్ని చిందరవందర చేశారు. వైజాగ్ ని కబ్జా చేశారు. ఆస్తులను దోచుకున్నారు. ప్రతి ఒక్కర్ని ఇబ్బంది పెట్టాలని ప్రయత్నిస్తున్నారు. ప్రజలు అమాయకులని జగన్, వైసీపీ నాయకులు అనుకుంటున్నారు. కానీవారు తెలివైనవారు. ఉత్తరాంధ్రపై జగన్‌కు ప్రేమ లేదు. అధికారంలోకి వచ్చి 4 సంవత్సరాల 8 మాసాలైంది. ఉత్తరాంధ్ర ప్రజల వలసలు ఆపడానికి ఏమైనా చేశారా? ఏ ప్రాజెక్టుకైనా ఒక్క పైసా ఖర్చు పెట్టారా? ఒక్క పరిశ్రమనైనా తెచ్చి ఒక్క యువకుడికైనా ఉద్యోగం ఇచ్చారా? ఉత్తరాంధ్రలో ప్రకృతి ఇచ్చిన సంపదను దోచుకుంటున్నారు. బెంగళూరు, ఇడుపులపాయ, కడప, లోటస్ పాండ్, తాడేపల్లి లలో కట్టిన విలాసవంతమైన ప్యాలెస్ లు చాలక ప్రకృతి ప్రసాదిత రుషి కొండను నాశనం చేసి అక్రమంగా భవనాలు నిర్మించారు. వైసీపీ పాలనలో ఉత్తరాంధ్రను నాశనం చేస్తున్నారు. మూడు రాజధానుల పేరుతో రాష్ట్ర ప్రజల మధ్య చిచ్చు పెట్టాలనే జగన్ ప్రయత్నాలు ఎప్పటికీ ఫలించవు. రాష్ట్ర ప్రజలు తమకు ఈ నాలుగేళ్లల్లో జరిగిన అన్యాయంపై కక్ష తీర్చుకునేందుకు సమయం కోసం వేచి ఉన్నారని అచ్చెన్నాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు బొండా ఉమామహేశ్వరరావు, వర్ల రామయ్య, ఎమ్మెల్సీ పర్చూరి అశోక్ బాబు, తాడికొండ ఇన్‌ఛార్జ్ తెనాలి శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ హేట్స్ జగన్!... ఎందుకు?

**రెండో ఛాన్స్‌కు నో చెప్పటానికి 100 కారణాలు**

(మొదటి పేజీ తరువాయి)

రెండోసారి జగన్‌ను వద్దనడానికి వంద కారణాలున్నాయి. వీటిని విస్తారంగా పరిశీలించే ముందు జగన్‌కు రెండో ఛాన్స్‌కు నో అని ప్రజలు చెప్పటానికి గల కారణాలను విస్తృత ప్రాతిపదికన పరిశీలిద్దాం.

### తెగిన విశ్వాస బంధం

ప్రజల వలన, ప్రజల చేత, ప్రజల కొరకు పాలన సాగించటానికి మనం రాజ్యాంగబద్ధంగా ఎంచుకున్న ప్రక్రియ ప్రజాస్వామ్యం. ఇది అత్యంత పవిత్రమైనది. ఈ పవిత్రతను కాపాడటానికి, కొనసాగించటానికి రాజ్యాంగ, రాజకీయ, నైతిక, వ్యక్తిగత విలువలకు ప్రజల చేత ఎన్నుకోబడ్డవారు, ప్రభుత్వాలు కట్టుబడి ఉండాలి. ప్రజాస్వామ్యం పటిష్టంగా నిలబడాలంటే ప్రజలు, వారి చేత ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులు, తదనంతరం ఏర్పడే ప్రభుత్వాల మధ్య పరస్పర విశ్వాసం ఉండాలి. ఈ విశ్వాస బంధం తెగిపోతే ప్రజాస్వామ్యం అపహాస్యానికి గురౌతుంది. ప్రజాస్వామ్య ప్రక్రియలో అత్యంత ప్రాధాన భాగస్వామ్యులైన ప్రజలు మోసానికి గురవుతారు. జగన్ రెడ్డి హయాంలో ఇదే జరిగింది. స్థూలంగా.. జగన్ రెడ్డి పాలన.. నిర్వాకాలు నయవంచనకు గురైన ప్రజల వ్యధార్ధ గాధలకు అద్దం పడుతుంది. కనుకనే.. ఏదేమైనా జగన్ రెడ్డికి రెండో ఛాన్స్ ఇవ్వకూడదనే అభిప్రాయానికి ప్రజలు ఇప్పటికే వచ్చారు.

### జగన్‌ను తిరస్కరించడానికి బలమైన విస్తృత కారణాలు

1. రాజ్యాంగ స్ఫూర్తి, నియమాల తీవ్ర ఉల్లంఘన
2. అపహాస్యమైన ప్రజాస్వామ్యం
3. పెత్తందారీతనం
4. విశ్వాస ద్రోహం–అమలుకు నోచుకోని హామీలు
5. విచ్చలవిడి అవినీతి–భారీ దోపిడీ
6. విధ్వంసక పాలన
7. డొల్ల సంక్షేమం
8. అభివృద్ధికి పాతర
9. ఫ్యాక్షన్/హత్యా రాజకీయాలు
10. కేసుల నుంచి రక్షణ కోసం రాష్ట్ర ప్రయోజనాల తాకట్టు
11. కుల గజ్జి
12. విలువలకు తిలోదకాలు
13. బహిరంగమైన దళిత, గిరిజన వ్యతిరేకత
14. వంచనకు గురైన వెనుకబడిన తరగతులు
15. మైనార్టీలకు ద్రోహం
16. హత్యలు/అత్యాచారాలతో విలవిలలాడుతున్న మహిళలు
17. విలవిలలాడుతున్న రైతాంగం/వ్యవసాయరంగం
18. కొడిగట్టిన యువత భవిత
19. భగభగమంటున్న ధరల మంటలు
20. చెల్లాచెదురైన చిరు వ్యాపారులు/పారిశ్రామికవేత్తలు/పెట్టుబడులు
21. గాడితప్పిన పాలన
22. కకావికలమైన విద్య, ఆరోగ్య రంగాలు
23. అస్తవ్యస్తమైన ఆర్థిక వ్యవస్థ
24. అప్పులకుప్పగా నవ్యాంధ్ర
25. విధ్వంసమైన బ్రాండ్ ఏపీ

పైన పేర్కొన్న ప్రధాన అంశాలను విశ్లేషిస్తే జగన్‌రెడ్డి చేసిన వందలాది నిర్వాకాలు, వాటి తీవ్ర వ్యతిరేక పరిణామాలను అనుభవిస్తున్న సామాన్యు ని వ్యధార్థ గాథలు కోకొల్లలుగా వెల్లడవుతాయి. తన పాలన పట్ల ప్రజల్లో నెలకొన్న తీవ్ర వ్యతిరేక తను గమనించిన ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి.. ముఖ్య ంగా తెదేపా అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు అనంతరం.. రాష్ట్ర ప్రజలను మరోసారి మోసగించటానికి ప్రజ ల వద్దకు రావటానికి సమాయత్తమవుతున్నాడు. ఒక ఛాన్స్ ఇచ్చి చావుదెబ్బతిన్న నవ్యాంధ్ర ప్రజానీ కం ఆయన మోసపు మాటలు నమ్మటానికి సిద్ధం గా లేరన్నది రోజు రోజుకి వెల్లడవుతున్న కఠోర వాస్తవం.

(జగన్‌ను వద్దనటానికి కారణాలపై సవివరణ కథనాలు చైతన్య రథంలో త్వరలో ప్రారంభం)

# పేదలకు పక్కాఇళ్ల నిర్మాణంలో జగన్ పూర్తిగా విఫలం

## ఈ సీఎం జీవితమంతా అబద్ధాలమయమే: పంచుమర్తి

- అక్రమ సంపాదనతో పొరుగు రాష్ట్రాల్లో ప్యాలెస్‌లు కట్టుకున్న జగన్ చంద్రబాబుని విమర్శించడమా?
- అసలైన దోపిడీదారు, పెత్తందారు, గజదొంగ జగనే
- పేదల పెన్నిధి చంద్రబాబు నాయుడే

అమరావతి: సామర్లకోట సభలో సీఎం జగన్ పచ్చి అబద్ధాలతో ప్రజల్ని మోసం చేసే ప్రయత్నం చేశారని టీడీపీ ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ ధ్వజమెత్తారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.... పేదలకు పక్కా ఇళ్ల నిర్మాణంలో జగన్ రెడ్డి పూర్తిగా విఫలమయ్యారన్నారు. రూ.43వేల కోట్లు దోచుకుని 10ఏళ్ల నుంచి బెయిల్‌పై తిరుగుతున్న జగన్.. చంద్రబాబు నాయుడిని విమర్శించటం సిగ్గు చేటని మండిపడ్డారు. 2004 ఎన్నికల అఫిడవిట్‌లో జగన్ చూపించిన ఆస్తుల విలువ రూ.1 కోటి 30 లక్షలే. నేడు దేశంలోనే ధనిక ముఖ్యమంత్రి ఎలా అయ్యారు? అక్రమ సంపాదనతో పొరుగు రాష్ట్రాల్లో ప్యాలెస్‌లు కట్టుకున్న జగన్.. చంద్రబాబుని విమర్శించడమా? అసలైన దోపిడీదారు, పెత్తందారు, గజదొంగ జగనే అని పంచుమర్తి దుయ్యబట్టారు.

### జగన్ లా చంద్రబాబుకి వ్యవస్థల్ని మ్యానేజ్ చేయటం రాదు

చంద్రబాబు నాయుడు పేదల పెన్నిధి. రూ.16 వేల కోట్ల లోటు బడ్జెట్ లో సైతం పేదలకు 10 లక్షల 73 ఇళ్లు కట్టిన ఘనత చంద్రబాబు నాయుడుదే. పక్కా గృహాల కోసం కేంద్రం ఇచ్చే రూ. 1.50 లక్షలతో పాటు అదనంగా రూ.1 లక్ష ఇచ్చి పేదలకు ఇళ్లు కట్టించారు. గ్రామీణ ప్రాంతాల్లో 7లక్షల 76వేల 456 ఇళ్లు, పట్టణ ప్రాంతాల్లో 2,62,216 ఇళ్లు నిర్మించాం. వాటితో పాటు గతంలో నిలిచిపోయిన 2,17,375 గృహాల్ని నిర్మించాం. భూమి కొనుగోలు కింద 5 వేల ఎకరాలు ఎస్సీ, ఎస్టీ, బీసీలకు పంపిణీ చేసిన వ్యక్తి



చంద్రబాబు నాయుడు. రాజకీయ నాయకుడు ఏదైనా చేస్తానంటే చేయాలని జగన్ అన్నారు. మరి అయన అమరావతి ఎందుకు నిర్మించలేదు? సీపీఎస్ ఎందుకు రద్దు చేయలేదు? మద్యపాన నిషేదం ఎందుకు చేయలేదు? అయితే జగన్ రాజకీయ నాయకుడు కానట్టే కదా? నా ఎస్సీలు, నా ఎస్టీలంటున్న జగన్ ..దళితుడ్ని చంపిన అనంతబాబును పక్కన పెట్టుకుని ఎందుకు తిరుగుతున్నారు? డాక్టర్ సుధాకర్ ని పిచ్చివాడిగా ముద్ర వేసి చంపితే ఎందుకు నోరు మెదపలేదు? బీసీ రిజర్వేషన్లలో 10 శాతం కోత కోసి 16,800 మందిని రాజకీయంగా ఎదగకుండా అడ్డుకున్న జగన్ కి నా బీసీలు అనే హక్కుందా? నాలుగున్నరేళ్లలో 26 మంది బీసీల్ని వైసీపీ కార్యకర్తలు పొట్టనపెట్టుకున్నారు, వారిపై ఏం చర్యలు తీసుకున్నారు? రేపల్లెలో తమ అక్కను వేధించిన వారిని ప్రశ్నించిన బీసీ విద్యార్థిని చంపిన వారిపై ఏం చర్యలు తీసుకున్నారు? నా మైనార్టీలంటున్న జగన్ అబ్దుల్ సలాం కుటుంబం ఆత్మహత్యపై ఎందుకు మాట్లాడలేదు?అసలైన పెత్తందారులు మీరే. బీసీలు అధికంగా ఉన్న ఉత్తరాంధ్రకు వైవీ సుబ్బారెడ్డి, విజయసాయిరెడ్డిని, కాపులు ఎక్కువగా ఉన్న గోదావరి జిల్లాలకు మిధున్ రెడ్డి, అయోధ్య రామిరెడ్డిలకు పార్టీ బాధ్యతలు అప్పగించారు. పెత్తందారులు మీరు కాదా? నాలుగున్నరేళ్ల నుంచి భూ కబ్జాలు, మాఫియాలతో ప్రజలకు కంటి మీద కునుకులేకుండా చేస్తూ రాష్ట్రాన్ని నాశనం చేస్తున్న దోపిడీ దారులు, పెత్తందారులు, గజ దొంగలు మీరే. రూ. 43 వేల కోట్లు దోచుకుని 10 ఏళ్ల నుంచి జగన్ బెయిల్ పై తిరుగుతున్నారు. జగన్ లా చంద్రబాబుకి వ్యవస్థల్ని మ్యానేజ్ చేయటం రాదు. వైసీపీ అక్రమాలు, అవినీతిని ప్రశ్నిస్తున్నారనే చంద్రబాబు నాయుడిని అక్రమంగా జైల్లో పెట్టారు. జైల్లో పెట్టింది చంద్రబాబు నాయుడిని కాదు, రాష్ట్ర ప్రజల్ని అన్న సంగతి జగన్ గుర్తుంచుకోవాలని అనురాధ హెచ్చరించారు.

### చంద్రబాబు కట్టించిన టిడ్కో ఇళ్లు ఎందుకు పంపిణీ చేయలేదు

ఎన్నికల ముందు 25లక్షల ఇళ్లు కట్టిస్తామని జగన్ చెప్పారు. కానీ కేవలం 4 లక్షలు ఇళ్లు కట్టి, చంద్రబాబు నాయుడు కట్టిన 3 లక్షల టిడ్కో ఇల్లు కలిపి తామే 7 లక్షల ఇళ్లు కట్టినట్టు అబద్ధాలు చెప్తూ సిగ్గులేకుండా టీడీపీ కట్టిన ఇళ్లతో పేపర్లలో ఫొటోలు వేసి ప్రకటనలిస్తున్నారు. జగన్ చెప్పిన లెక్కల ప్రకారం ఇళ్ల స్థలాల పంపిణీకి, ఇళ్ల నిర్మాణానికి రూ.2 లక్షల కోట్లు అవుతుంది. కానీ నాలుగేళ్ల నుంచి బడ్జెట్‌లో మీరు హౌసింగ్ కి కేటాయించింది కేవలం 23 వేల కోట్లే. ఇళ్ల స్థలాల పేరుతో రూ.7 వేల కోట్ల దోపిడీ చేసిన పెత్తందారులు మీరు కాదా జగన్? పేదలపై జగన్‌కి అంత ప్రేమ ఉంటే? నాలుగున్నరేళ్ల నుంచి చంద్రబాబు నాయుడు కట్టిన టిడ్కో ఇళ్లు ఎందుకు పంపిణీ చేయలేదు? అమరావతి ప్రాంతంలో కట్టిన 4500 ఇళ్లకు మౌలిక సదుపాయాలు ఎందుకు కల్పించలేదు? చంద్రబాబు నాయుడు కట్టిన గృహాల్ని సిగ్గులేకుండా వారేకట్టినట్టు పత్రికల్లో ఫొటోలు వేసుకుంటున్నారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.2.70లక్షలు ఇచ్చామని చెబుతున్నారు,కానీ ఇందులో కేంద్రం వాటా రూ.1.80లక్షలు. మిగిలిన రాష్ట్ర ప్రభుత్వం వాటా కూడా ఇవ్వకుండా బిల్లులు ఎగ్గొట్టిన హీన చరిత్ర జగన్‌రెడ్డిది. ఇళ్ల స్థలాల కోసం సేకరించిన 71,811 ఎకరాల్లో నిజంగా కొన్నదెంత? అందులో ప్రభుత్వ భూములెంత? వాటిలో మీ కమీషన్లు ఎంత? ఇది చెప్పే దమ్ము జగన్‌కి ఉందా అని పంచుమర్తి ప్రశ్నించారు.

## స్కిల్ కేసులో చంద్రబాబు బెయిల్‌పై విచారణ 17కు వాయిదా

అమరావతి: స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు బెయిల్ పిటిషన్ పై హైకోర్టులో విచారణ వాయిదా పడింది. చంద్రబాబు పిటిషన్‌పై కౌంటర్ దాఖలు చేయాలని సీఐడీని హైకోర్టు ఆదేశిస్తూ... విచారణను ఈనెల 17కు వాయిదా వేసింది. స్కిల్ కేసులో నిధుల దుర్వినియోగం ఆరోపణలతో సీఐడీ నమోదు చేసిన కేసులో... ఏసీబీ కోర్టు బెయిలు ఇచ్చేందుకు నిరాకరించడంతో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ బుధవారం ఆయన...హైకోర్టులో పిటిషన్‌వేశారు. ప్రధాన వ్యాజ్యంపై విచారణ తేలేంతవరకు మధ్యంతర బెయిల్ ఇవ్వాలని కోరారు. రాజకీయ ప్రతీకారంతో తనను ఈకేసులో ఇరికించారని చంద్రబాబు తనపిటిషన్‌లో పేర్కొన్నారు. కేసు నమోదు చేసిన 22నెలల తర్వాత అకస్మాత్తుగా తన పేరును ఎఫ్ఐఆర్‌లో చేర్చి అక్రమంగా అరెస్టు చేశారన్నారు. ఇప్పటికే తనను పోలీసు కస్టడీలోకి తీసుకొని సీఐడీ రెండు రోజులపాటు విచారించిందన్నారు. మరో అయిదు రోజులు కస్టడీ కోరుతూ సీఐడీ వేసిన పిటిషన్‌ను

ఏసీబీ కోర్టు కొట్టేసిందని గుర్తు చేశారు. కస్టోడియల్ ఇంటరాగేషన్ అవసరం లేదన్నారు. ఇప్పటికే ఈ కేసులో సాక్ష్యాధారాలను దర్యాప్తు సంస్థ సేకరించిందన్నారు. తమ వాదనను పరిగణనలోకి తీసుకోకుండా ఏసీబీ కోర్టు బెయిల్ పిటిషన్‌ను కొట్టేసిందన్నారు. ప్రజా జీవితంలో ఉన్నానని.. చట్టాన్ని గౌరవించే వ్యక్తినన్నారు. దర్యాప్తునకు సహకరిస్తానన్నారు. కోర్టు విధించే షరతులకు కట్టుబడి ఉంటానని పేర్కొన్నారు. ఈ అంశాల్ని పరిగణనలోకి తీసుకొని బెయిల్ మంజూరు చేయాలని కోరారు.




## అంగళ్లు కేసులో చంద్రబాబు ముందస్తు బెయిల్‌పై ముగిసిన విచారణ

### నేడు తీర్పు ఇవ్వనున్న హైకోర్టు

అమరావతి: అంగళ్లు కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు ముందస్తు బెయిల్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ పూర్తైంది. ఇరువైపుల వాదనలు విన్న న్యాయస్థానం తీర్పును రిజర్వ్ చేసింది. తీర్పును శుక్రవారం వెల్లడిస్తామని తెలిపింది. సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్ధభేరి' పేరిట గత ఆగస్టు 4న అన్నమయ్య జిల్లాలో చంద్రబాబు పర్యటించారు.అంగళ్లు మీదుగా ఆయన వెళుతున్నప్పుడు వైకాపా శ్రేణులు కవ్వింపు చర్యలకు పాల్పడడం, టీడీపీ కార్యకర్తలు అడ్డుకోవడంతో ఉద్రిక్తత నెలకొన్న విషయం తెలిసిందే. ఈ ఘటనలో టీడీపీ అధినేత చంద్రబాబు సహా ఆ పార్టీకి చెందిన మొత్తం 179 మంది నేతలపై కురబలకోట మండలం ముదివేడు పోలీసులు కేసులు నమోదు చేశారు. అందులో చంద్రబాబును ఏ-1గా చేర్చారు. హత్యాయత్నంతో పాటు వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. దీనిపై టీడీపీ నేతలు హైకోర్టులను ఆశ్రయించగా.. విచారణ అనంతరం కొందరికి బెయిల్ లభించింది. అంతకు ముందు మరికొంతమందికి ముందస్తు బెయిల్ మంజూరైంది.

చంద్రబాబు బెయిల్ పిటిషన్‌పై ఇంతకు ముందు ఆయన తరఫు న్యాయవాది హైకోర్టులో వాదనలు వినిపించారు. చంద్రబాబుపై అధికార పార్టీ నేతలే దాడి చేసి వాళ్లే కేసు పెట్టారని న్యాయవాది వాదించారు. రాళ్లు రువ్విన ఘటనలో చంద్రబాబును ఎన్ఎస్‌జీ కమాండర్లు కాపాడారని కోర్టుకు తెలిపారు. బాధితుల మీదే పోలీసులు కేసు నమోదుచేయడం సరికాదని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ కేసులో ఇప్పటికే చాలా మందికి ముందస్తు బెయిల్ కూడా మంజూరు చేశారని..అందువల్ల చంద్రబాబుకు బెయిల్ మంజూరుచేయాలని కోర్టును కోరారు. ఇరువైపుల వాదనలు విన్న ధర్మాసనం తీర్పును రిజర్వ్ చేసింది.






# నారా భువనేశ్వరిని కలిసిన మహిళలు, కొమరవోలు వాసులు





రాజమహేంద్రవరం: టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరిని కలిసి సంఘీభావం తెలిపేందుకు మహిళలు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. రాజమహేంద్రవరం గ్రామీణం, రాజానగరం నియోజకవర్గాలతో పాటు భువనేశ్వరి దత్తత తీసుకుని అభివృద్ధి చేసిన కొమరవోలు గ్రామస్తులు గురువారం రాజమహేంద్రవరంలో ఆమెను కలిసి సంఘీభావం తెలిపారు. చంద్రబాబు అరెస్టుతో తాము ఎంతో మనోవేదనకు గురయ్యామని, చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ ఆందోళనలు చేస్తున్న విషయాన్ని భువనేశ్వరి దృష్టికి తీసుకొచ్చారు. చంద్రబాబు అక్రమ అరెస్టుపై ప్రజల్లో ఆగ్రహావేశాలు పెల్లుబుకుతున్నాయన్నారు. నిత్యం రాష్ట్రం కోసం శ్రమించే చంద్రబాబును జైలు లో పెట్టడాన్ని ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారన్నారు. అనంతరం భువనేశ్వరి మాట్లాడుతూ...తమకు అండగా నిలుస్తున్న ప్రతి ఒక్కరికీ రుణపడి ఉంటామన్నారు. త్వరలోనే చంద్రబాబు విడుదలై మళ్లీ ప్రజా క్షేత్రంలోకి వస్తారని భువనేశ్వరి అన్నారు.








## భువనేశ్వరిని కలిసిన పార్టీ సీనియర్ నేతలు

నారా భువనేశ్వరిని పలువురు టీడీపీ సీనియర్ నేతలు గురువారం కలిశారు. భువనేశ్వరిని మాజీ మంత్రులు, యనమల రామకృష్ణుడు, బుచ్చయ్య చౌదరి, కేఎస్ జవహర్ కలిశారు. చంద్రబాబు అరెస్ట్‌కు నిరసనగా పార్టీ పరంగా జరుగుతున్న కార్యక్రమాలు ఆమెకు వివరించారు. విశాఖ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు తన కుటుంబ సభ్యులతో భువనేశ్వరిని కలిశారు. వీరితో పాటు తెలంగాణ రాష్ట్ర తెలుగు దేశంపార్టీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ పార్టీ నాయకులతో కలిసి భువనేశ్వరిని కలిశారు. చంద్రబాబు అరెస్టుపై తెలంగాణలో జరుగుతున్న నిరసనలను వివరించారు.



# ఇండియా, ఎన్డీఏ కూటములకు సమదూరం

న్యూఢిల్లీ: ఏపీలో జరుగుతున్న పరిణామాలకు సంబంధించి కేంద్ర హోం మంత్రి అమిత్ షాకు అన్ని విషయాలు వివరించానని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ తెలిపారు. గురువారం ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అమిత్ షా తో భేటీ వివరాలను వెల్లడించారు. కేంద్ర హోం మంత్రి కలవాలనుకుంటున్నట్టు కిషన్‌రెడ్డి ఫోన్ చేశారు. చంద్రబాబు అరెస్టు, అనంతర పరిణామాలపై హోం మంత్రి అమిత్ షాకు అన్ని విషయాలు వివరించా. చంద్రబాబు ఆరోగ్యపరంగా ఇబ్బంది పడుతున్నట్టు చెప్పాను. ఆయనకు భద్రతా పరంగా ఉన్న ఆందోళన గురించి కూడా చెప్పాను. సీఐడీ ఎందుకు పిలిచింది... ఎన్ని కేసులు పెట్టారని అమిత్ షా అడిగారు. అన్నీ పూర్తిగా రాజకీయ కక్షతో పెట్టిన కేసులే అని అమిత్ షాకు చెప్పా. బీజేపీనే చేయిస్తోందని వైసీపీకి చెందిన ఒక ఎంపీ, మంత్రి నేరుగా అన్నట్టు అమిత్ షాకు తెలిపాను. బీజేపీ పాత్ర ఉందని నేను అనుకోవట్లేదు. బీజేపీ నేతల మౌనంతో ఆరోపణలు వచ్చాయను కుంటున్నా. నిజం వైపు ఉండాలని అమిత్ షాను కోరా. టీడీపీ ఎంపీలు ఇదే విషయమై ప్రధాని, హోం మంత్రికి లేఖలు రాశారు అని లోకేశ్ మీడియాకు వివరించారు.

రాష్ట్రంలో బీజేపీ పేరు చెప్పి కక్ష సాధిస్తున్నారని అమిత్ షా అన్నారు. చంద్రబాబు అరెస్టు వెనుక తాము లేమని అమిత్ షా స్పష్టంగా చెప్పారు. బీజేపీపై జగన్ నిందలు మోపుతున్నారని అన్నారు. అమిత్‌షా వద్ద ఎలాంటి రాజకీయ అంశాలు చర్చకు రాలేదు. రాష్ట్రం నుంచి అమిత్ షా సమాచారం తీసుకున్నట్టు తెలిసింది. క్షేత్రస్థాయిలో ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఉంది. అక్రమ కేసుపై వైకాపా క్యాడర్‌లోనే అనుమానం ఉంది. స్కిల్ కేసు వెనుక ఏదో జరుగుతోంది. పది రోజులుగా ఈ కేసు విషయమై వైకాపా మాట్లాడటంలేదు. నా తల్లి ఐటీ రిటర్న్‌లు సీఐడీ చేతికి ఎలా వచ్చాయి? ఈ అంశంపై సీబీడీటీకి ఫిర్యాదు చేస్తా. ఎన్డీఏ, ఇండియా కూటములకు

సమదూరంలోనే ఉన్నాం. దాదాపు అన్ని ప్రాంతీయ పార్టీల నేతలను కలిశా. మేం సుప్రీంలో సవాల్ చేసిన 17ఏ అంశం చాలా కీలకం. 17 ఏ ను పరిగణనలోకి తీసుకోకుంటే చాలా మంది ఇబ్బంది పడతారు అని లోకేశ్ తెలిపారు.

# నాలుగున్నరేళ్లుగా పేదలను పీడించిన జగన్

## ప్రతి చోటా.. ప్రతి రోజూ అబద్ధాలు, అసత్యాలేనా అని మండిపడ్డ ఆనంద్‌బాబు

- ముఖ్యమంత్రి చెప్పిన జగనన్న ఊళ్లు ఎక్కడున్నాయో చెప్పాలి
- పేదల ఇంటి నిర్మాణానికి రూ.2.70 లక్షలు జగన్ ఎక్కడిచ్చాడో.. ఎన్ని ఇళ్లకు ఇచ్చాడో చెప్పాలి
- జగనన్న కాలనీలు.. పేదలకు సెంటు పట్టాల పేరుతో వేల కోట్లు కొట్టేసి వైసీపీ నేతలు, మంత్రులు బాగుపడ్డారు.. పేదలు కాదు
- నా ఎస్సీలు.. నా ఎస్టీలు.. నా బీసీలు... నా మైనారిటీలు అనే మాట జగన్ నాలుకకే పరిమితం
- వారి కోసం టీడీపీ అమలుచేసిన పథకాలు ఎందుకు రద్దుచేశారు
- జగన్ రెడ్డి పేదల పక్షపాతే అయితే తాడేపల్లిలో పేదల గుడిసెలు ఎందుకు నేలమట్టం చేయించాడు?
- అక్కచెల్లెమ్మలు, అమ్మలను ఉద్ధరిస్తానంటున్న జగన్... తన తల్లి, చెల్లి ఎక్కడున్నారో తెలుసుకోవాలి

అమరావతి: ముఖ్యమంత్రి జగన్ సామర్లకోటలో చేసిన అసత్యాల ప్రసంగం... దాన్ని ప్రజలతో నమ్మించేందుకు బహిరంగ సభల పేరిట ఏకంగా ప్రజల సొమ్మునే దుర్వినియోగం చేస్తున్న తీరుని తీవ్రంగా తప్పుపడుతున్నామని టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యుడు , మాజీ మంత్రి నక్కా ఆనంద్‌బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్‌రెడ్డి చెప్పిన ఊళ్లు ఎక్కడున్నాయో ఆయన వచ్చి చూపిస్తాడో.. లేక మంత్రులు చూపిస్తారో చెప్పాలని నిలదీశారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నాలుగున్నరేళ్లుగా అన్ని వర్గాల పేదలను పీడించిన జగన్‌రెడ్డి సమయం, సందర్భంతో పనిలేకుండా అబద్ధాలు చెప్పడమే పనిగా పెట్టుకున్నాడని విమర్శించారు. నిజం అనేది తన నోటినుంచి వస్తే తన జీవితం తలకిందులవుతుందనే భయం జగన్‌లో కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది. ముఖ్యమంత్రి చెప్పిన జగనన్న కాలనీల (ఊళ్లు) మాటున వైసీపీ నేతలు వేల కోట్ల రూపాయలు కొట్టేశారు. ముఖ్యమంత్రి పేదలకు 30 లక్షల ఇళ్ల పట్టాలిచ్చానంటున్నాడు. ఒక్కో ఇంటి స్థలం రూ.12లక్షల విలువ చేస్తుందని చెబుతున్న ముఖ్యమంత్రికి ఎకరాకు ఎన్ని సెంట్లు ఉంటాయో తెలుసునా? ఒకఎకరం కొని లేఅవుట్లు వేసి పేదలకు పంచితే, దానిలో దాదాపు 35నుంచి 40సెంట్ల భూమి పోతుంది. మిగిలిన 65 సెంట్ల భూమిని ఒక్కొక్కరికీ సెంటు చొప్పున పంచితే, దాని మొత్తం విలువ రూ.65 లక్షలు ఉంటుంది. కానీ సెంటు రూ.12లక్షలు ఎలా అవుతుందో ముఖ్యమంత్రే చెప్పాలి.కేవలం ఇళ్ల నిర్మాణానికి రాష్ట్రప్రభుత్వ వాటాగానే రూ.2.70లక్షలు ఇస్తున్నట్టు కూడా జగన్ చెప్పాడు. ఆ మొత్తాన్ని ఎక్కడ ఎన్ని ఇళ్ల నిర్మాణానికి ఇచ్చాడో చెబితే మేం కూడా వెళ్లి ఆ ఇళ్లను పరిశీలిస్తాం. పేదల ఇళ్ల నిర్మాణానికి ఇచ్చే సొమ్ములో రాష్ట్రప్రభుత్వ వాటా రూపాయి కూడాలేదు.కేంద్ర ప్రభుత్వం ఇచ్చే రూ.1.80లక్షలు తప్ప, జగన్‌రెడ్డి రూపాయి ఇవ్వడం లేదు. ప్రచారం మాత్రం ఒక్కో ఇంటికి రూ.2.70 లక్షలు ఇస్తున్నట్టు చేస్తున్నాడు. వాస్తవాలు ఇలా కనిపిస్తుంటే...జనాలు ఏంచెప్పినా నమ్ముతారులే అన్నట్టు జగన్ అబద్ధాలు చెబుతున్నాడని ఆనంద్ బాబు తప్పుబట్టారు.

### తల్లిని, చెల్లిని గెంటేసినవాడు... రాష్ట్రంలోని అమ్మలు, అక్కచెల్లెళ్లను ఉద్ధరిస్తాడా?

పేదలపై తనకు ఒక్కడికే అమితమైన ప్రేమ ఉన్నట్టు నక్క వినయాలు ప్రదర్శిస్తున్న జగన్‌రెడ్డి.. తన తాడేపల్లి ప్యాలెస్ చుట్టుపక్కల ఉన్న గుడిసెలు నేల మట్టం చేసి, ఆ దరిదాపుల్లో ఎక్కడా పేదలు లేకుండా ఎందుకు చేశాడో సమాధానం చెప్పాలి. రాష్ట్రానికి, ప్రజలకు నాలుగున్నరేళ్లలో తానేం చేసింది ఏమీ లేకపోవడంతో, ఏం చెప్పాలో తెలియక ఏ కార్యక్రమంలో మాట్లాడినా ప్రతిపక్షాలను.. మీడియా సంస్థలను... తిట్టడమే జగన్ పనిగా పెట్టుకుంటున్నాడు. రిలయన్స్ అంబానీ..అదానీ



వంటివారితో తిరిగే అసలైన పెత్తందారు అయిన జగన్ రెడ్డి పేదలపక్షపాతా? చంద్రబాబుకి ఇల్లులేదు... పవన్ కల్యాణ్ కు ఇల్లులేదు అనే జగన్‌రెడ్డికి ఊరికో ఇల్లు ఉంది. హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, ఇడుపులపాయ, పులివెందుల, తాడేపల్లి ఇలా.. ఎక్కడచూసినా పెద్దపెద్ద రాజ భవనాలు నిర్మించుకున్నాడు. వాటిలో ఏంచేస్తాడో ఎవరికీ తెలియదు? చంద్రబాబుకి ఇల్లు లేకపోవచ్చుగానీ.. ప్రజల గుండెల్లో స్థానముంది. ఆయన నిత్యం ప్రజల పక్షాన పోరాడుతూ... జగన్ అవినీతి, దోపిడీని ప్రశ్నిస్తూ రాష్ట్రానికి జరిగిన నష్టాన్ని బయటపెడుతున్నాడనే అన్యాయంగా జైలుకు పంపాడు. అక్కచెల్లెళ్లను తానే ఉద్ధరించానంటున్న జగన్‌రెడ్డి సొంత చెల్లిని ఎందుకు తరిమేశాడో చెప్పాలి. జగనన్న వదిలిన బాణం తెలంగాణలో ఎందుకుతిరుగుతోంది? ఈ రాష్ట్రంలో తనకు న్యాయంజరగదంటూ సొంత బాబాయ్ కూతురు ప్రాణభయంతో ఎందుకు పారిపోయిందో, తనకు రక్షణ లేదని న్యాయస్థానాలకు ఎందుకు చెప్పుకుందో ముఖ్యమంత్రి చెప్పాలి. తల్లి తనను వదిలేసి ఎక్కడో ఎందుకుంటోందో జగన్ చెప్పాలి. తల్లిని, చెల్లిని గెంటేసినవాడు.. రాష్ట్రంలోని అమ్మలు, అక్కచెల్లెళ్లను ఉద్ధరిస్తాడా అని ఆనంద్ బాబు ఎద్దేవా చేశారు.

### ఆ మాటలు జగన్ నాలుకకే పరిమితం

నా ఎస్సీలు.. నాఎస్టీలు.. నా బీసీలు... నా మైనారిటీలు అనే మాట జగన్ నాలుకపై నుంచి మాత్రమే వస్తుంది. మనసులో వారిపై ఆయనకుఎలాంటి ప్రేమ, అభిమానం లేకపోగా ఈర్ష్యాద్వేషాలు ఉన్నాయనడానికి టీడీపీ ప్రభుత్వం వారికోసం తీసుకొచ్చిన పథకాలు రద్దుచేయడమే నిదర్శనం. ఆఖరికి ఎస్సీ, ఎస్టీల కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేసే పథకాల్ని కూడా రాష్ట్రంలో లేకుండా చేశాడు. ఎందుకంటే వాటి అమలుకోసం రాష్ట్ర వాటాగా నిధులు చెల్లించాల్సి వస్తుందని. ఎస్సీల పథకాలు తమకు అవసరం లేదని కేంద్రానికి లేఖలు రాసిన ముఖ్యమంత్రి కింద పనిచేస్తున్నందుకు నిజంగా వైసీపీ ఎస్సీ నేతలు, ఆ సామాజికవర్గ మంత్రులు సిగ్గుతో తలదించుకోవాలని ఆనంద్ బాబు అన్నారు.

### జగన్‌కు జనం తగిన శాస్తి చేస్తారు

అధికారంలో ఉన్నా... ప్రతిపక్షంలో ఉన్నా.. చంద్రబాబు ఎప్పుడూ జనంలోనే ఉంటారు. కానీ జగన్ పరిస్థితి ఎప్పుడు ఎలాఉంటుందో ఆయనకే తెలియదు. అధికారం కోల్పోతే జైలుకెళ్లడం ఖాయమని తెలిసే, పదేపదే అబద్ధాలు.. అసత్యాలతో ప్రజల్ని నమ్మించేందుకు వెంపర్లాడుతున్నాడు. తనపై ఉన్న అవినీతి కేసుల విచారణ తిరిగి న్యాయస్థానాల్లో మొదలైతే చాలు.. జగన్‌కు నిద్రపట్టదు. చంద్రబాబునాయుడు నిజంగా తప్పు చేసి ఉంటే.. స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్ట్.. ఫైబర్ నెట్‌ప్రాజెక్ట్... ఇన్నర్ రింగ్‌రోడ్ అంశాల్లో నిజంగా అవినీతి జరిగి ఉంటే, జగన్ ఇన్నాళ్లు చంద్రబాబుని, టీడీపీని వదిలేసేవాడా? దాదాపు 11ఏళ్లుగా తనపై ఉన్న కేసుల విచారణకు హాజరు కాకుండా, న్యాయస్థానాలకు కుంటిసాకులు చెప్పి తప్పించుకుంటూ, సిగ్గులేకుండా చంద్రబాబుపై నిందలేస్తున్నావా జగన్‌రెడ్డి? గత ఎన్నికల్లో మాయమాటలు.. మోసపూరిత వాగ్దానాలు చెప్పి ప్రజల్ని నమ్మించి ఒక్కఛాన్స్ అని నాటకాలాడి అధికారంలోకి వచ్చిన జగన్‌ను మరలా నమ్మే స్థితిలో రాష్ట్రం లేదు. రాష్ట్రానికి పట్టిన జగన్ అనే ఖర్మను వదిలించుకోవడానికి ప్రజలు ఎదురుచూస్తున్నారు. చంద్రబాబు బయటకు వచ్చిన వెంటనే జనం జగన్‌కు ఎలాంటి శాస్తి చేయాలో అది చేస్తారని ఆనంద్ బాబు స్పష్టం చేశారు.

## ప్రమాదంలో ప్రజాస్వామ్యం:

### నారా బ్రాహ్మణి

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో ప్రజాస్వామ్యం ఎంత ప్రమాదంలో ఉందో అందరూ గ్రహించాలని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ సతీమణి నారా బ్రాహ్మణి అన్నారు. ఈ మేరకు సోషల్ మీడియా అనుసంధాన ఎక్స్ వేదికగా ఆమె స్పందించారు. స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు గానీ, ఏపీ ఫైబర్ నెట్ ప్రాజెక్ట్ గానీ, అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్ ప్రతిపాదన కానీ ఇవన్నీ చంద్రబాబు ప్రజల కోసం తలపెట్టిన పనులు అన్నారు. వీటినే ఈ వైసీపీ నేరాలు అంటోందని ఆవేదన వ్యక్తం చేశారు. సాగునీటి ప్రాజెక్టుల విషయంలో గట్టిగా నిలదీసినందుకు అంగళ్ళు కేసు పెట్టారని ఆరోపించారు.

చంద్రబాబు మీద పెట్టిన కేసులు చూస్తుంటే ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి చేసినందుకే ఆయనను అరెస్ట్ చేసి జైల్లో పెట్టినట్టుగా ఉందన్నారు. ఒక ముఖ్యమంత్రిగా ప్రజలకు ఉపయోగపడే పని చేయడం తప్పు అనే స్థాయికి రాజకీయం దిగజారిందంటే ప్రజాస్వామ్యం ఎంత ప్రమాదంలో ఉందో తెలుసుకోవాలన్నారు.

# కమీషన్ల స్కిల్ తప్ప సజ్జలకేం తెలుసు

## సజ్జల సవాల్ ను స్వీకరిస్తున్నామన్న వర్ల రామయ్య

అమరావతి: మా నాయకుడు చంద్రబాబు స్కిల్ కేసులో ఎలాంటి అవినీతికి పాల్పడలేదని తాను నిరూపిస్తానని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య ఉద్ఘాటించారు. చంద్రబాబు అవినీతికి పాల్పడలేదని ఎవరైనా నిరూపించగలరా.. అని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి చేసిన సవాల్ ను తాను నిరభ్యంతరంగా స్వీకరిస్తున్నానని స్పష్టం చేశారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వర్ల రామయ్య మాట్లాడుతూ ప్రతి పనిలోనూ కమీషన్లు తీసుకునే స్కిల్ తప్ప సజ్జలకు ఏం తెలుసని ఎద్దేవా చేశారు. చంద్రబాబు ఒక్క రూపాయి కూడా అవినీతికి పాల్పడలేదని స్పష్టం చేశారు. చంద్రబాబు అవినీతికి పాల్పడలేదని ఎవరైనా నిరూపిస్తారా.. అని సజ్జల విసిరిన ఛాలెంజ్ ను పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా నేను స్వీకరిస్తున్నాను. బహిరంగ చర్చ ఎప్పుడు పెడతారో సజ్జల వెంటనే ప్రకటించాలి. సజ్జల విసిరిన సవాల్ ను స్వీకరిస్తున్నాం. టైమ్, డేట్, ప్లేస్ మీరు చెప్పినా సరే, మమ్మల్ని చెప్పమన్నా సరే. లేదంటే మీ ఆఫీసులోనైనా సరే నేను సిద్ధం. చర్చకు నాతోపాటు టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి పట్టాభి వస్తారు, మీరు ఎంతమందినైనా తెచ్చుకోండి. మాకెలాంటి అభ్యంతరం లేదు. అంబటి రాంబాబును తెస్తారా? తెచ్చుకోండి. రోజాను తెస్తారా తెచ్చుకోండి. ఇంకా ఎవరినైనా తెచ్చుకోండి మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. న్యాయ నిర్ణేతలుగా సీనియర్ పాత్రికేయులు, నిష్ణాతులైన అడ్వకేట్ లను పెడదాం. బార్ అసోసియేషన్ ను కలిసి ఇద్దరు సీనియర్ న్యాయవాదులను ఇమ్మని కోరుదాం. నా సవాల్ విని సజ్జల



పారిపోయి ఉంటాడు. రెండు రోజులు ప్రెస్ మీట్ లకు కూడా రారని వర్ల ఎద్దేవా చేశారు. చంద్రబాబును ఎత్తేసిన సంగతి నాకు తెలియదు, ఆ సమయంలో నేను లండన్ లో ఉన్నానని జగన్ చెప్పడం పెద్ద అబద్ధం. ఆరోజు లండన్ నుండి డీఐజీ రఘురామిరెడ్డి, సీఐడీ ఛీఫ్ సంజయ్, ప్రభుత్వ సలహాదారుడు సజ్జలతో వీడియో కాన్ఫరెన్స్‌లో జగన్ మాట్లాడింది నిజంకాదా? వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడి కూడా నాకు ఏమీ తెలియదు, నేను అమాయకుడిని అనడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుంది. లండన్ లో ఉన్నాను, నాకు తెలియదని జగన్ ఆత్మసాక్షిగా చెప్పగలరా అని వర్ల ప్రశ్నించారు.

17 ఏ సెక్షన్ ప్రకారం చంద్రబాబుపై కేసే ఉండదంటే.. ఇంక కేసును రూపించాల్సిన అవసరమేముంది? చంద్రబాబును జైలుకు పంపి జగన్ రాక్షసానందం పొందుతున్నారు. 11 ఏళ్ల నుండి వ్యవస్థలను మేనేజ్ చేసి కోర్టు నుండి తప్పించుకు తిరుగుతున్న జగన్.. కోర్టు విచారణ జరిపితే తన శేష జీవితమంతా జైల్లోనే గడపాల్సి వస్తుంది. అవినీతి రహితుడైన చంద్రబాబు ను అక్రమంగా అరెస్టు చేశారు.జగన్ అవినీతి ఎప్పుడో బట్టబయలైంది. చంద్రబాబుపై కక్ష పూరితంగా తప్పుడు కేసులు పెట్టారని వర్ల ఆగ్రహం వ్యక్తం చేశారు.

జగన్మోహన్ రెడ్డికి బాంఛన్ దొర.. నీ కాల్మొక్తా అనేలా సీఐడీ ఛీఫ్ సంజయ్ ప్రవర్తిస్తున్నారు. చంద్రబాబు అరెస్టుపై జగన్ పబ్లిక్ మీటింగ్ లో ఎగతాళిగా మాట్లాడటం తగదు. జగన్ ప్రభుత్వ కక్షలు, కార్పణ్యాలకు అంతే లేదా? జగన్ గురివింద గింజ సామెతను మరచిపోయి పతివ్రతలా మాట్లాడుతున్నారు. జగన్మోహన్ రెడ్డి 11 ఏళ్ల నుండి వ్యవస్థలను మేనేజ్ చేసి కోర్టు నుండి తప్పించుకు తిరుగుతున్న మాట వాస్తవం కాదా? చంద్రబాబును అరెస్టు చేసిన విధానం సరి కాదని ప్రపంచమంతా కోడై కూస్తోంది. జగన్ తన పాలనా వైఫల్యాన్ని కప్పిపుచ్చుకునేందుకు చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేశారన్న విషయం అందరికీ తెలిసిందే. ప్రభుత్వ వైఫల్యాలనుండి ప్రజల దృష్టిని మళ్లించేందుకు జగన్ స్కిల్ కేసును తెరపైకి తెచ్చారు. మేం అధికారంలోకి వచ్చాక అవినీతి పరులను వదలం, ప్రస్తుతం చంద్రబాబు ను ఉంచిన బ్యారెక్ లోనే జగన్ ను పెడతామని వర్ల రామయ్య హెచ్చరించారు.

చైతన్యరథం

## దేశంలోనే అతితక్కువ ఖర్చుతో

# ఫైబర్ కనెక్షన్లు ఇవ్వటమే చంద్రబాబు నేరమా: పట్టాభి

- అత్యాధునిక టెక్నాలజీతో టీవీ, టెలిఫోన్, ఇంటర్నెట్ సౌకర్యాలను తక్కువ ధరకే ప్రజలకు చేరువ చేయడమే జగన్ దృష్టిలో చంద్రబాబు చేసిన తప్పు
- తక్కువ ఖర్చుతో ఏపీలో ఫైబర్ నెట్ ప్రాజెక్ట్ ను అమలు చేయడమే జగన్ రెడ్డి, సీఐడీ దృష్టిలో చంద్రబాబు చేసిన నేరం
- అదే ఫైబర్ ఆప్టిక్ కేబుల్ వేయడానికి దేశంలో అనేక రాష్ట్రాలు ఏపీ కంటే 100 నుంచి 250 శాతం అధికంగా ఖర్చుపెట్టాయి.

అమరావతి: రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి అజ్ఞానంతో మాట్లాడుతున్నారని టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ మండిపడ్డారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆ వివరాలు చంద్రబాబునాయుడిపై జగన్ రెడ్డి, అతని జేబు సంస్థ సీఐడీ పెట్టిన కేసులు తప్పని నిరూపించడానికి టీడీపీ వద్ద ఎలాంటి ఆధారాలు లేవని తాడేపల్లి ప్రధాన జీతగాడు సజ్జల రామకృష్ణారెడ్డి చెప్పడం చూస్తే అతనికి కళ్లు చెవులతో పాటు మెదడు కూడా పనిచేయడం లేదని అర్థమైందని దుయ్యబట్టారు. నెలరోజులకు పైగా ఈ ప్రభుత్వం స్కిల్ డెవలప్ మెంట్, ఫైబర్ గ్రిడ్ ప్రాజెక్ట్, ఇన్నర్ రింగ్ రోడ్ పై చేస్తున్న నిరాధార ఆరోపణలకు సంబంధించి కట్టలకొద్దీ పత్రాలు, పవర్ పాయింట్ ప్రజంటేషన్లు, apskill devolopmenttruth.com వంటి వెబ్ సైట్‌ను ప్రజల ముందు ఉంచామని అయినప్పటికీ ఒక వెబ్ సైట్ ఓపెన్ చేయడం కూడా తెలియక, దానిలోని సమాచారాన్ని గ్రహించే జ్ఞానం లేకనే టీడీపీ వద్ద ఎలాంటి ఆధారాలు లేవని సజ్జల పిచ్చికూతలు కూస్తున్నాడని పట్టాభి ఆగ్రహం వ్యక్తం చేశారు.

వెబ్ సైట్లు, కొన్ని వందల డాక్యుమెంట్లు, ప్రజంటేషన్ల ద్వారా ఇప్పటికే స్కిల్ డెవలప్ మెంట్, ఫైబర్ గ్రిడ్ ప్రాజెక్ట్, ఇన్నర్ రింగ్ రోడ్ వ్యవహారాలకు సంబంధించిన పూర్తి వాస్తవాలను ప్రజల ముందు తెలుగుదేశం పార్టీ ఉంచింది. సజ్జలకు వెబ్ సైట్లు ఓపెన్ చేసి, వాస్తవాలను పరిశీలించే కనీస పరిజ్ఞానం లేకపోతే, తమ కార్యాలయానికి వస్తే పెద్ద డిజిటల్ స్క్రీన్ పై ఆధారాలు ప్రదర్శించి మరీ ఆయన నోరు మూయిస్తాం. తెలుగుదేశం పార్టీ బయటపెట్టే వాటికి సమాధానం చెప్పడం చేతగాక.. చేతిలో నీలిమీడియా ఉందని, తామేం చెప్పినా ప్రజలు నమ్ముతారని తాడేపల్లి ప్రధాన జీతగాడు సజ్జల, ముఖ్యమంత్రి అనుకుంటే కుదరదని పట్టాభి స్పష్టం చేశారు.

ఏపీ సీఐడీ కొత్తగా ఫైబర్ గ్రిడ్ ప్రాజెక్ట్ పై విచారణ నిమిత్తం, చంద్రబాబుని కస్టడీకి కోరడం చూస్తే విచిత్రంగా ఉంది. ఏపీ ఫైబర్ గ్రిడ్ ప్రాజెక్ట్ ను దేశంలో ఏ రాష్ట్రం అమలు చేయని విధంగా అతి తక్కువ ఖర్చుతో సమర్థవంతంగా అమలుచేసి, ప్రజలకు ఇంటర్నెట్, టెలిఫోన్, టీవీ సౌకర్యం అందించడమే చంద్రబాబు చేసిన నేరమన్నట్లు జగన్ రెడ్డికి ఊడిగం చేసే సీఐడీ వాదిస్తోంది. భారతదేశంలోని అన్ని రాష్ట్రాల కంటే తక్కువ ఖర్చుతో ఏపీలో ఫైబర్ నెట్ ప్రాజెక్ట్ ను పూర్తి చేయడమే జగన్ రెడ్డి, సీఐడీ దృష్టిలో చంద్రబాబు చేసిన నేరం. ఇతర రాష్ట్రాల్లా ప్రజల సొమ్ము వృథా చేయకపోవడ మే ఆయన చేసిన పెద్ద తప్పు అని పట్టాభి ఆగ్రహం వ్యక్తం చేశారు.

### ఏఏ రాష్ట్రాలు ఎంత ఖర్చుపెట్టి, ఎంతదూరం కేబుల్ వేశాయో పార్లమెంట్లో కేంద్రమంత్రే చెప్పారు

ఫైబర్ ఆప్టిక్ కేబుల్ నెట్ ద్వారా దేశంలోని ప్రతి గ్రామానికి ఇంటర్నెట్ సౌకర్యం తీసుకెళ్లాలనే సదుద్దేశంతో భారత ప్రభుత్వం భారత్ నెట్ ప్రాజెక్ట్ ను తీసుకొచ్చింది. ఆ ప్రాజెక్ట్ ను ఫేజ్ -1, ఫేజ్-2 అని రెండుదశల్లో అమలు చేసింది. భారత్ నెట్ ఫేజ్ -1ను వివిధ రాష్ట్రాలు దేశంలో ఎలా అమలుపరుస్తున్నాయో సంబంధిత శాఖ మంత్రి మనోజ్ సిన్హా 2017 మార్చి 15న ఒక ప్రశ్నకు సమాధానంగా పార్లమెంట్ లో వెల్లడించారు.

దేశవ్యాప్తంగా 34 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఒక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మాత్రమే భారత్ నెట్ ప్రాజెక్ట్ ను తమకు తాముగా ఆచరణలో పెడతామని ముందుకొచ్చిందని మంత్రి మనోజ్ సిన్హా చెప్పారు. అలానే తక్కువ ఖర్చుతో కరెంట్ స్తంభాలద్వారా ఏరియల్ పద్ధతిలో ఆప్టిక్ ఫైబర్ నెట్ కేబుల్ వేస్తామని కూడా ఆ రాష్ట్రం చెప్పినట్టు చెప్పారు. 2019, జూలై 18 న కేంద్ర ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిగా ఉన్న రవిశంకర్ ప్రసాద్ లోక్‌సభ సభ్యుడు నదీముల్ హక్ అడిగిన ప్రశ్నకు (అన్ స్టార్డ్ కొశ్చన్ నెం: 2855) సమాధానంగా భారత్ నెట్ ప్రాజెక్ట్ ఫేజ్-1లో ఏఏ రాష్ట్రాలు, ఎన్నెన్ని కిలోమీటర్ల కేబుల్ వేశాయో, అందుకోసం ఎంతెంత ఖర్చు చేశాయో అంకెలతో సహా వివరించారు. ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే ఏపీ ప్రభుత్వం ఫైబర్ నెట్ ప్రాజెక్ట్ ను తామే ఆచరణలో పెడతామని చెప్పకముందే, భారత్ నెట్ ప్రాజెక్ట్ పనుల్ని ఏపీలో పవర్ గ్రిడ్ కార్పొరేషన్ కు అప్పగించారు. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ఫైబర్ నెట్ ప్రాజెక్ట్ అమలు కోసం కేంద్రం అనేక కేంద్రప్రభుత్వ సంస్థలకు బాధ్యతలు అప్పగించింది. అలా ఏపీలో పవర్ గ్రిడ్ కార్పొరేషన్ తెరపైకి తెచ్చింది. కానీ ఎప్పుడైతే చంద్రబాబు ప్రభుత్వం తమకు తాముగా వినూత్నంగా కరెంట్ పోల్స్ ద్వారా ఏరియల్ పద్ధతిలో ఫైబర్ ఆప్టిక్ కేబుల్ నెట్ వర్క్ ను అతి తక్కువ ఖర్చుతో పూర్తిచేస్తామని ముందుకొచ్చిందో అప్పుడు కేంద్ర ప్రభుత్వం పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ను కేవలం విశాఖ, చిత్తూరు జిల్లాల్లోని కొంత భాగానికే పరిమితం చేసి, మిగతా రాష్ట్రమంతా తమకు ప్రతిపాదించిన విధంగా చంద్రబాబు ప్రభుత్వం ప్రాజెక్ట్ అమలుపరిచేలా అనుమతి నిచ్చింది. ఆ విధంగా రాష్ట్రంలో దిగ్విజయంగా చంద్రబాబు ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏపీ ఫైబర్ నెట్ ప్రాజెక్ట్ పూర్తై, అప్పటి రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ చేతుల మీదుగా 2017 డిసెంబర్‌లో ఆవిష్కరింపబడింది. దేశవ్యాప్తంగా కూడా భారత్ నెట్ ఫేజ్-1 ప్రాజెక్ట్ ని డిసెంబర్ 2017కి వివిధ రాష్ట్రాల్లో పూర్తి చేశారు. ఏ ఏ రాష్ట్రాల్లో ఎన్నివేల కిలోమీటర్లు ఫైబర్ ఆప్టిక్ కేబుల్ నెట్ వర్క్ భారత్ నెట్ ఫేజ్-1లో పూర్తిచేశారో, దానికి ఆయా రాష్ట్రాలు ఎంతెంత ఖర్చు చేశాయో కేంద్రమంత్రి రవిశంకర్ ప్రసాద్ పార్లమెంట్లో వెల్లడించారు.

దేశంలోని 15 రాష్ట్రాల్లో భారత్ నెట్ ప్రాజెక్ట్ ఫేజ్-1 అమలైన తీరు.. అందుకయిన ఖర్చు ఏపీతో పోలిస్తే దేశంలోనే అనేక పెద్ద రాష్ట్రాలు ఫైబర్ నెట్ ప్రాజెక్ట్ కు పెట్టిన ఖర్చు 100 నుంచి 250 శాతం అధికం
పార్లమెంట్లో కేంద్రమంత్రి రవిశంకర్ ప్రసాద్ వెల్లడించిన సమాచారం ఆధారంగా ఏఏ రాష్ట్రాలు ఎంతదూరం ఫైబర్ ఆప్టిక్ కేబుల్ వేశాయి .. అందుకు ఎంతెంత ఖర్చుపెట్టాయ నే వివరాలు ఇలా ఉన్నాయి.

భారత్ నెట్ ప్రాజెక్ట్ ఫేజ్-1 లో భాగంగా ఏపీ ప్రభుత్వం (నాటి చంద్రబాబు ప్రభుత్వం) తన సొంత నిధులు రూ.280 కోట్లు వెచ్చించి, 24వేల కిలోమీటర్ల కేబుల్ మరియు నెట్ వర్క్ నిర్వహణకు అవసరమైన పీవోపీ వంటి ఇతర అత్యాధునిక సాంకేతిక పరికరాలు అమర్చింది. వాటన్నింటినీ కలిపి ఒక్కో కిలోమీటర్ కు కేవలం రూ.1,16,666 ఖర్చు పెట్టింది.

అదే కర్ణాటక రాష్ట్రం 14,010 కిలోమీటర్ల ఫైబర్ ఆప్టిక్ కేబుల్ మరియు ఇతర సాంకేతిక పరికరాలతో కూడిన వ్యవస్థకోసం, రూ.561 కోట్ల 57లక్షల 82వేల 273 ఖర్చుచేసింది. అంటే ఆ రాష్ట్రం ఒక్కో కిలోమీటర్ కు పెట్టిన ఖర్చు రూ.4,00,804. ఏపీ కంటే కర్ణాటక ప్రతి కిలోమీటర్ కు 243.5శాతం ఎక్కువ ఖర్చుపెట్టింది.

ఛత్తీస్‌ఘడ్ ప్రభుత్వం 13,189 కిలోమీటర్ల ఆప్టిక్ ఫైబర్ కేబుల్ వ్యవస్థ ఏర్పాటు చేయడంకోసం రూ.514కోట్ల 30లక్షల 87వేల 513 ఖర్చుపెట్టింది. ఒక్కో కిలోమీటర్ కు ఆ రాష్ట్రం రూ.3,89,952 ఖర్చుచేసింది. ఏపీతో పోలిస్తే 234.2శాతం ప్రతి కిలోమీటర్ కు అధికంగా ఛత్తీస్‌ఘడ్ ప్రజలసొమ్ము దుబారాచేసింది. పశ్చిమ బెంగాల్ రాష్ట్రం 8,297 కిలోమీటర్ల కేబుల్ వ్యవస్థ ఏర్పాటు కోసం రూ.310కోట్ల 40 లక్షల 04వేల 373 ఖర్చుపెట్టి, ఒక్కో కిలోమీటర్ కు రూ.3,74,111 వెచ్చించింది. ఏపీతో పోలిస్తే బెంగాల్ కూడా ప్రతి కిలోమీటర్ కు 220.6 శాతం ఎక్కువ ఖర్చు పెట్టింది. మహారాష్ట్ర 33,530 కిలోమీటర్ల కేబుల్ వ్యవస్థ ఏర్పాటుకు, రూ.1238,85,28,424కోట్లు ఖర్చుపెట్టి, ఒక్కో కిలోమీటర్ కు రూ.3,69,475 వెచ్చించింది. ఏపీతో పోలిస్తే ప్రతి కిలోమీటర్ కు మహారాష్ట్ర రూ.216.6 శాతం అధికంగా ఖర్చుపెట్టింది. మన పొరుగున ఉన్న తెలంగాణ 5,369 కిలోమీటర్ల కేబుల్ వ్యవస్థకోసం, 186,73,34,073 కోట్లు ఖర్చుపెట్టి, ఒక్కో కిలోమీటర్ కు రూ.3,47,799లు వెచ్చించింది. ఏపీతో పోలిస్తే ప్రతి కిలోమీటర్ కు తెలంగాణ 198.1 శాతం అదనంగా ఖర్చుపెట్టింది. ప్రతిదానికి రోల్ మోడల్ గా చెప్పుకునే గుజరాత్ 15,708 కిలోమీటర్ల కేబుల్ వ్యవస్థ ఏర్పాటు కోసం, రూ.367,60,07, 666కోట్లు ఖర్చుపెట్టి, ఒక్కో కిలోమీటర్ కు రూ.2,34,021 వెచ్చించింది. ఆ విధంగా గుజరాత్ ఏపీ కంటే అదనంగా ప్రతి కిలోమీటర్ కు 100.5శాతం ఎక్కువ ఖర్చుపెట్టింది. మధ్యప్రదేశ్ 39,519 కిలోమీటర్ల కేబుల్ వ్యవస్థ ఏర్పాటు చేసినందుకు రూ.1357,67,89,575కోట్లు ఖర్చుపెట్టి, ఒక్కో కిలోమీటర్‌కు రూ.3,43,550లు వెచ్చించింది. ఏపీతో పోలిస్తే ఒక్కో కిలోమీటర్ కు 194.4శాతం అధికంగా మధ్యప్రదేశ్ ఖర్చుచేసింది. ఒడిశా 12,103 కిలోమీటర్ల కేబుల్ వ్యవస్థ కోసం రూ.358,56 ,00,014 కోట్లు ఖర్చుపెట్టి, ఒక్కో కిలోమీటర్ కు రూ.2,96,257లు వెచ్చించింది. ఏపీతో పోలిస్తే ప్రతి కిలోమీటర్ కు 153.93శాతం అధికంగా ఖర్చుచేసింది. దేశంలోనే అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్ కూడా 60,558 కిలోమీటర్ల కేబుల్ వ్యవస్థ కోసం, రూ.1437,67,56,686లు ఖర్చుపెట్టి, ఒక్కో కిలోమీటర్ కు రూ.2,37,404లు వెచ్చిం చింది. ఏపీతో పోలిస్తే ఒక్కో కిలోమీటర్ కు రూ.103.4శాతం అధికంగా ఖర్చుపెట్టింది. ఈ విధంగా ఇప్పుడు మేం చెప్పిన వివరాలన్నీ కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో వెల్లడించిన సమాచారమే. దేశంలోని అనేక రాష్ట్రాలు పెట్టిన ఖర్చుకంటే చాలా తక్కువగా దాదాపు నాలుగోవంతు వ్యయంతోనే చంద్రబాబు ఏపీలో ఫైబర్ నెట్ ప్రాజెక్ట్ ను అమలుచేసి కేంద్ర ప్రభుత్వమే ముక్కున వేలేసుకునేలా చేశారు. తక్కువ ఖర్చుతో ఏపీలో ఫైబర్ నెట్ ప్రాజెక్ట్ పూర్తి చేయడమే గాక, ఏపీ ప్రభుత్వం దేశంలో తొలిసారి బీ.ఎస్.ఎన్.ఎల్ తర్వాత టెలికం లైసెన్స్ సాధించిన తొలి రాష్ట్రంగా ఘనత సాధించి '797' తో మొదలయ్యే ప్రత్యేక సిరీస్‌తో టెలిఫోన్ సేవల్ని స్వయంగా రాష్ట్ర ప్రజలకు అందుబాటులోకి తీసుకురానుందని అనాడు నేషనల్ మీడియాలో కూడా పెద్దఎత్తున ప్రశంసాపూర్వకమైన కథనాలు వచ్చాయి. ఈ విధంగా దేశం మెచ్చేలా, మిగతా రాష్ట్రాలు సిగ్గుపడేలా ప్రజల సొమ్ము పైసాపైసా ఆదాచేసి, ప్రజలకు మంచి చేసిన చంద్రబాబు ఈ అవినీతి ముఖ్యమంత్రి దృష్టిలో నేరగాడు. కేవలం తక్కువ ఖర్చుతో ఫైబర్ గ్రిడ్ ప్రాజెక్ట్ పూర్తిచేయడమే గాక, దేశంలోనే మొదటిసారి చంద్రబాబు డీడబ్ల్యూడీఎం (డెన్స్ వేవ్‌లెంగ్త్ డివిజన్ మల్టిప్లెక్సింగ్) అనే అడ్వాన్స్ టెక్నాల జీ ఉపయోగించి, 24వేల కిలోమీటర్ల ఫైబర్ నెట్ ఆప్టిక్ కేబుల్ పూర్తిచేశారు. ఈ డీడబ్ల్యూడీఎం టెక్నాలజీని అప్పటివరకు మరే రాష్ట్రంలో వినియోగించలేదు. కానీ తమ రాష్ట్రంలో దాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని చంద్రబాబు తలచి, సాధారణంగా ఇతర రాష్ట్రాలు వాడే ఐపీఎంపీఎల్ఎస్, జీ-పీఓఎన్ సాంకేతిక పరిజ్ఞానానికి అదనంగా హై లెవల్ టెక్నాలజీ అయిన డీడబ్ల్యూడీఎం సాంకేతిక పరిజ్ఞానాన్ని ఏపీకి తీసుకొచ్చారు. తద్వారా ఎక్కువ బ్యాండ్ విడ్త్ తో కూడిన ఇంటర్నెట్ సేవల్ని రాష్ట్రంలోని నగరాలు, పట్టణాలకే కాక గ్రామాలకు కూడా చేరవేశారు. ఆ విధంగా ఫైబర్ నెట్ ప్రాజెక్ట్ లో భాగంగా మిగతా రాష్ట్రాలకంటే అతి తక్కువ ఖర్చుతో అమలు చేయడమే గాక, అడ్వాన్స్ టెక్నాలజీని అందుబాటులోకి తీసుకొచ్చిన ఘనత చంద్రబాబుదని పట్టాభి తెలిపారు.

### చంద్రబాబు దూరదృష్టి, ఆలోచనల్ని ప్రధాని మోదీనే మెచ్చుకున్నారు

చంద్రబాబునాయుడి దూరదృష్టి, ఆలోచనను మెచ్చుకొని, స్వయంగా దేశ ప్రధాని మోదీనే భారత్ నెట్ ప్రాజెక్ట్ అమలు ఎలా చేయాలో, ఫేజ్-2లో ఇంకా తక్కువ ఖర్చుతో ప్రాజెక్ట్ ను ఎలా ముందుకు తీసుకెళ్లాలో ఏపీని చూసి నేర్చుకోవాలని ఇతర రాష్ట్రాలకు సూచించారు. విద్యుత్ స్తంభాలద్వారా కేబుల్ తీసుకెళ్లిన ఏపీ విధానంపై మిగతా రాష్ట్రాలు అధ్యయనం చేయాలని కూడా ప్రధాని మోదీ, నాటి కేంద్ర టెలికం శాఖ కార్యదర్శి జె.ఎస్.దీపక్ చెప్పారు. దేశం గర్వించేలా చంద్రబాబు అమలు చేసిన ఫైబర్ నెట్ ప్రాజెక్ట్‌లో తప్పు జరిగిందని బురద జల్లుతున్న సజ్జల రామకృష్ణారెడ్డి, అతని అవినీతి ప్రభుత్వం తాము వెల్లడించిన సమాచారంపై ఏం సమాధానం చెబుతారు? పార్లమెంట్ సాక్షిగా అప్పటి కమ్యూనికేషన్ శాఖా మంత్రి రవిశంకర్ ప్రసాద్ చెప్పిన అంశాలపై జగన్ సర్కార్ ఏం సమాధానం చెబుతుంది? జగన్ రెడ్డి దృష్టిలో చంద్రబాబు చేసిన నేరం ఏమిటంటే... దేశంలోని అన్ని రాష్ట్రాల కంటే తక్కువ ఖర్చుతో ఫైబర్ నెట్ ప్రాజెక్ట్ ను రాష్ట్రంలో పూర్తిచేసి, అడ్వాన్స్ టెక్నాలజీని ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావడమే. విభజనానంతరం రాష్ట్రంపై ఆర్థికభారం పడకూడదనే గొప్ప ఆలోచనతో తక్కువ ఖర్చుతో ఫైబర్ నెట్ ప్రాజెక్ట్ పూర్తి చెయ్యడం బాబు చేసిన తప్పా? లక్షలాది యువత జీవితాలు బాగుచేసిన స్కిల్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ పై ఏ విధంగా నేటి ప్రభుత్వం నిరాధార ఆరోపణలతో బురద జల్లుతోందో అదే బాటలో చంద్రబాబు కోట్లాది రూపాయలు ఆదాచేసి కార్యరూపం దాల్చేలా చేసిన గొప్పప్రాజెక్ట్ పై కూడా విషం కక్కుతున్నారు. రాష్ట్ర ఆర్థికాభివృద్ధికే ఒక పునాదిగా చంద్రబాబు అతి తక్కువ ఖర్చుతో పూర్తి చేసిన ఫైబర్ గ్రిడ్ ప్రాజెక్ట్ ఫలితాలు ఇప్పటికే ప్రజల కళ్ల ముందు కనిపిస్తున్నాయి. తనలాగా ప్రజల సొమ్ము తింటే జగన్ కు నచ్చుతారుగానీ... ప్రజల కోసం తక్కువ ఖర్చుపెట్టి, ఎక్కువ ప్రయోజనాలు అందించే చంద్రబాబునాయుడి లాంటి వాళ్లు ఎలా నచ్చుతారు? ఇప్పటికైనా రాష్ట్ర ప్రజలంతా చంద్రబాబునాయుడు చేసిన మంచేమిటో, ఫైబర్ నెట్ ప్రాజెక్ట్ అయినా, మరోటైనా తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రయోజనాలు కలిగేలా రాష్ట్రానికి ఎలా మేలు చేశారో తెలుసుకోవాలని పట్టాభి రామ్ కోరారు



## రాష్ట్రం అప్పుల్లో మునుగుతుంటే

# రూ.270 కోట్లుతో విశాఖలో ఇళ్లు కట్టుకుంటారా?

### టీడీపీ కట్టిన టీడ్కో ఇళ్లకు వైసీపీ రంగులు మండిపడ్డ యనమల రామకృష్ణుడు



తుని (చైతన్యరథం): చంద్రబాబు పూర్తి చేసిన టిడ్కో ఇళ్లకు వైసీపీ రంగులేసి గొప్పగా చెప్పుకుంటుందని... తెలుగుదేశం సీనియర్ నేత యనమల రామకృష్ణుడు మండిపడ్డారు. ఎన్నికలు వస్తున్నందునే.. పూర్తి చేయని ఇళ్లకు జగన్ గృహప్రవేశాలు చేసి ప్రజలను మోసగిస్తున్నారన్నారు. రాష్ట్రం అప్పుల్లో మునుగుతుంటే.. 270 కోట్లు వెచ్చించి రుషికొండలో విలాసవంతమైన క్యాంపు కార్యాలయం నిర్మిస్తున్నారని ధ్వజమెత్తారు. 2లక్షల 35 వేల కోట్ల రూపాయలు జగన్ దోపిడీ చేశారని. వీటికి లెక్కలు చెప్పాలని అన్నారు. రాష్ట్రం అప్పులు 11 లక్షల కోట్లు దాటాయని.. చెప్పారు. రాష్ట్రంలో అప్పులు ఎక్కువ.. అభివృద్ధి మాత్రం శూన్యమని యనమల అన్నారు. జగన్మోహన్‌రెడ్డి వ్యవస్థలను మేనేజ్ చేస్తున్నారని మాజీ మంత్రి జవహర్ అన్నారు. విశాఖ రాజధాని పేరుతో కోట్లాది రూపాయలు దోచేశారని వైసీపీ నేతలు ఎన్ని పన్నాగాలు పన్నినా చంద్రబాబు బయటకు వస్తారని అన్నారు. ఎస్సీ, బీసీలకు సంక్షేమ పథకాలన్నీ రద్దు చేసిన జగన్... పథకాలన్నీ రద్దు చేసి.. మరోవైపు ఖజానా ఖాళీ చేశారు. ఈ నిధులన్నీ ఎవరి జేబుల్లోకి వెళ్లాయో లెక్కలు చెప్పాల్సిన అవసరం ఉంది. అప్పులు ఏ రాష్ట్రమైనా చేస్తుంది.. కానీ అక్కడ అభివృద్ధి కనిపించాలి. ఇళ్ల పట్టాల పేరుతో పేదల పేరు చెప్పి వైసీపీ ప్రభుత్వం భూములు దోచుకుంటోందని యనమల అగ్రహం వ్యక్తం చేశారు.

# అది ఫ్యాక్ట్ చెక్ కాదు.. ఫేక్ చెక్: విజయ్ కుమార్

- ఏపీడీసీలో ఉద్యోగులుగా 120 మంది వైసీపీ సోషల్ మీడియా సిబ్బంది ఉండటం నిజమా.. కాదా?
- ఏపీడీసీ ప్రజలకు జవాబుదారీగా ఉండాలి కానీ..ముఖ్యమంత్రికి, ఆయన భజన మీడియాకు కాదు
- ప్రభుత్వసంస్థగా ఉంటూ ఒక పార్టీ కోసం పనిచేస్తున్న ఏపీడీసీ తీరుని ఎవరూ హర్షించరు

అమరావతి: ఏపీ డిజిటల్ కార్పొరేషన్ ప్రకటనలకు సంబంధించి నీలి మీడియా సాక్షి వెల్లడించిన సమాచారం ఫ్యాక్ట్ చెక్ కాదని..అదంతా ఫేక్ చెక్ అని టీడీపీ అధికారప్రతినిధి నీలాయపాలెం విజయ్‌కుమార్ విమర్శించారు. వైసీపీ సోషల్ మీడియా సిబ్బంది దాదాపు 120 మందికి పైగా డిజిటల్ కార్పొరేషన్లో ఉన్నారనే దానిపై జగన్ అవినీతి మీడియా ఎందుకు స్పందించలేదని, ఒక ప్రభుత్వ సంస్థ తమకింద పనిచేసే సిబ్బందిని ఎలాపడితే అలా నియమించుకోవచ్చనేదే ప్రభుత్వం, జగన్ మీడియా ఉద్దేశమా అని ప్రశ్నించారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో ఆయన గురువారం విలేకరులతో మాట్లాడుతూ కేవలం ముఖ్యమంత్రి ప్రతిష్ట పెంపుదలే తమ లక్ష్యమన్నట్టు ఏపీ డిజిటల్ కార్పొ రేషన్ (ఏపీడీసీ) పనిచేస్తోందని మేము గతంలోనే చెప్పాం.. ఇప్పుడూ అదే చెబుతున్నామన్నారు. ఐ ప్యాక్ విభాగానికి తాము ఎలాంటి ప్రకటనలు ఇవ్వడం లేదని, నాలుగేళ్లలో తాము రూ.88.56 కోట్లు మాత్రమే ఖర్చుపెట్టామని, రూ.500కోట్లు ఖర్చుపెట్టామనడం అవాస్తవమని ఏపీడీసీ వివరణ ఇచ్చింది. అలానే ముఖ్యమంత్రి ఫోటోలు తాము చూపించడం తప్పెలా అవుతుందని కూడా సదరు విభాగం సమర్థించుకునే ప్రయత్నం చేసింది. వైసీపీ సోషల్ మీడియాలోని సిబ్బందే డిజిటల్ కార్పొరేషన్లో పనిచేస్తున్నారు. ఒకవైపు పార్టీ కోసం..మరోపక్క ప్రభుత్వ సంస్థలో అదే వ్యక్తులు పనిచేయడం ఎంతవరకు సరైందో, దాన్ని సాక్షి మీడియా, ప్రభుత్వ పెద్దలు ఎలా సమర్థించుకుంటారో స్పష్టం చేయాలి. ఏపీడీసీలో పనిచేసే ఉద్యోగుల పేర్లు, ఇతర వివరాలను మేము వెల్లడిస్తే, వారి గురించి సదరు విభాగం ఫ్యాక్ట్ చెక్ పేరుతో వెల్లడించిన సమాచారంలో ఎందుకు చెప్పలేదు? అలానే ముఖ్యమంత్రి అంటేనే ప్రభుత్వమన్నట్టుగా, ఆయన ఫోటోలు, వీడియోలు తాము ప్రజలు, ప్రసార మాధ్యమాలకు చూపడం తప్పుకాదని ఏపీడీసీ తన చర్యల్ని సమర్థించుకోవడం సరైంది కాదు. ప్రభుత్వం అంటే ముఖ్యమంత్రి మాత్రమే కాదనే వాస్తవాన్ని ఒక ప్రభుత్వ సంస్థ గుర్తించలేకపోవడం నిజంగా బాధాకరం. కేవలం ముఖ్యమంత్రి ప్రచారం కోసం ప్రజలసొమ్ముని దుర్వినియోగం చేస్తాం..మా ఇష్టమొచ్చినట్టు వ్యవహరిస్తామనే ఏపీడీసీ వాదన ఎంత మాత్రం సహేతుకం కాదు. అలా ప్రవర్తించే ఏపీడీసీని నిలదీయడం ప్రతిపక్షంగా మా కున్న హక్కు అలానే




ప్రధాన ప్రతిపక్షం తరుపున మేం ప్రభుత్వమిచ్చిన జీవోల చట్టబద్ధతనే ప్రశ్నిస్తున్నామనే విషయాన్ని ఏపీడీసీ గ్రహించాలి. ఏపీడీసీ ఇంటిగ్రిటీని.. నిజాయితీని.. అపరిపక్వతతో కూడిన ఆలోచనల్నే మేము ప్రశ్నిస్తున్నామని విజయ్ కుమార్ స్పష్టం చేశారు.

### ఎవరి లెక్కలు నిజం?

ప్రతి ఏటా బడ్జెట్లో ఏపీడీసీకి రూ.100కోట్లు కేటాయిస్తున్నట్టు అసెంబ్లీలో ఆర్థిక మంత్రే చెప్పుకొచ్చారు. అలానే ఆయన చేసిన బడ్జెట్ ప్రసంగాన్ని ప్రచురించినప్పుడు కూడా సాక్షి పత్రిక అదే విధంగా చెప్పింది. ఆర్థిక మంత్రి చెప్పింది, సాక్షి దినపత్రికలో వచ్చింది తప్పా..లేక ఏపీడీసీ చెబుతున్నది తప్పా? ప్రభుత్వం నాలుగేళ్లలో బడ్జెట్లో కేటాయించిన సొమ్ము రూ.400 కోట్లు అయితే, ఏపీడీసీ నాలుగేళ్లలో కేవలం రూ.88.56 కోట్లు మాత్రమే ఖర్చుపెట్టినట్టు చెప్పడం ఎంతవరకు నిజం? అదే నిజమైతే ప్రభుత్వం బడ్జెట్లో కేటాయించిన విధంగా కార్పొరేషన్ కు నిధులు కేటాయించలేదా? నాలుగేళ్లలో ప్రభుత్వం కేవలం రూ.88 కోట్లు మాత్రమే కేటాయించిందా? 2021 జూలై 20న జగన్ ప్రభుత్వమిచ్చిన జీవోలో (జీవో ఆర్.టీ నెం-43) మాత్రం ఏపీడీసీ సిబ్బంది జీతాలు.. కార్పొరేషన్ భవనానికి అద్దెలు.. ఇతరత్రా ఖర్చులు, రోజువారీ అవసరాల కోసం రూ.24.50 కోట్లు కేటాయించినట్టు చెప్పారు. ఆ మొత్తాన్ని 2021-22 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికానికి కేటాయించినట్టు కూడా చెప్పారు. ఆ లెక్కన 2020 నుంచి ఇప్పటివరకు దాదాపు 13 నుంచి 14 త్రైమాసికాలు ముగిస్తే, వాటిలో ఎన్ని త్రైమాసికాలకు రాష్ట్రప్రభుత్వం ఎంత నిధులు కేటాయించింది.. వాటిలో ఏపీడీసీ ఎంత ఖర్చుపెట్టింది? ప్రభుత్వం చేసిన కేటాయింపుల ప్రకారంతో పాటు. మాకు దొరికిన సమాచారాన్ని బట్టే, రూ.500 కోట్లు అని చెప్పాం. ఏపీడీసీ సంవత్సరానికి తాము కేవలం రూ.22కోట్లు మాత్రమే ఖర్చుపెట్టామంటుంటే, ప్రభుత్వమేమో కేవలం ఒక త్రైమాసికానికే రూ.24.50 కోట్లు కేటాయించామని చెబుతోంది. ప్రభుత్వ జీవోలు నిజమా.. ఏపీడీసీ వాదన నిజమా? ప్రభుత్వం ఎప్పటికప్పుడు విడుదల చేసే జీవోలు ప్రజలకు అందుబాటులో ఉంచితే, ఎక్కడా ఎవరినీ అనుమానించాల్సిన పరిస్థితి రాదని విజయ్ కుమార్ అన్నారు.

### ఎక్కడో పనిచేస్తూ ఇక్కడ జీతాలు తీసుకుంటున్నారా?

డిజిటల్ కార్పొరేషన్లో దాదాపు 120కి పైగా ఉద్యోగులు, గుర్రంపాటి దేవేందర్ రెడ్డి తో సహా ముగ్గురు డైరెక్టర్లు ఉన్నారు. వారి జీతభత్యాలు.. ఇతరత్రా నిర్వహణ ఖర్చులు.. గూగుల్ తో పాటు, ఇతర సంస్థలకు యూట్యూబ్ ఛానెళ్లకు ఇచ్చే యాడ్స్ కు కలిపి నిజంగా ఏపీడీసీ విభాగం సంవత్సరానికి కేవలం రూ. 22కోట్లు మాత్రమే ఖర్చు చేస్తోందా? అవన్నీ లెక్కలేసే కదా ప్రభుత్వం జీవో ద్వారా మొదటి త్రైమాసికంలో రూ.24.50 కోట్లు కేటాయిస్తున్నట్టు చెప్పింది. అసలు 120 మందికి పైగా ఉద్యోగులు.. ఏపీడీసీ కార్యాలయంలోనే పనిచేస్తున్నారా..లేక ఎక్కడో చేస్తూ, ఇక్కడ జీతాలు తీసుకుంటున్నారా? మేము చెప్పినట్టు వైసీపీ సోషల్ మీడియాలో పనిచేస్తూ..ఏపీడీసీ ఉద్యోగులుగా చెలామణి అవుతున్నారా? ఏపీడీసీ తమ కార్యకలాపాల కోసం చేసినట్టు చెబుతున్న ఖర్చులు...అందుకు ప్రభుత్వం చేసిన కేటాయింపులు..కాగ్ నివేదికలోని అంశాలకు ఎక్కడా పొంతన కుదరడంలేదు. ఏపీ డిజిటల్ కార్పొరేషన్ ఈ నాలుగేళ్లలో చివరిగా 2019-20 సంవత్సరానికి సంబంధించిన అకౌంట్స్ వివరాలు మాత్రమే వెల్లడించినట్టు కాగ్ చెబుతోంది. 2020-21, 2021-22 సంవత్సరాల అకౌంట్స్ ఇంకా ఫైనలైజ్ చేయలేదని కూడా చెప్పింది. రెండున్నరేళ్లుగా ఏపీడీసీ కాగ్ కు ఎందుకు అకౌంట్స్ వివరాలు వెల్లడించలేదో సదరు విభాగం తక్షణం సమాధానం చెప్పాలని విజయ్‌కుమార్ డిమాండ్ చేశారు.

### లాభాలు వస్తున్నాయని చెప్పడం హాస్యాస్పదం

అలానే ఏపీడీసీకి ఎలాంటి ఆదాయం లేదని ఖర్చు మాత్రమే ఉందని మేము చెప్పిన దానిపై సదరు విభాగం తమకు సంపాదన కూడా ఉన్నట్టు చెప్పుకొచ్చింది. అదే నిజమైతే ఆ ఆదాయ ఖాతాల వివరాలు ఎందుకు బహిర్గతం చేయడంలేదు? టీడీపీ ప్రభుత్వం ఉన్నప్పుడు 2018, నవంబర్ 29న మాత్రమే ఆదాయ వివరాలు ఏపీడీసీ వెల్లడించింది. వైసీపీప్రభుత్వం వచ్చాక ఇన్నేళ్లలో 2019-20 మాత్రమే తూతూ మంత్రంగా కొన్ని వివరాలు వెల్లడించిన ఏపీడీసీ, 2020-21, 2021-22 సంవత్సరాలకు సంబంధించిన ఆదాయ వివరాలు ఎందుకు బయటపెట్టలేదు? నష్టాలు లేవు.. లాభాల్లో ఉన్నామని చెబుతున్న ఏపీడీసీ గతంలో తన నెట్ ప్రాఫిట్ (మైనస్) -1.19 లో ఉన్నట్టు ఎలా చెప్పింది?

తెలుగుదేశం ప్రభుత్వంలో కూడా కంటెంట్ కార్పొరేషన్ ద్వారా యాడ్స్ ఇచ్చారు కదా.. అప్పుడు అది తప్పుకాకపోతే ఇప్పుడు తప్పెలా అవుతుందని కూడా ఏపీడీసీ వాదిస్తోంది.

మాకున్న సమాచారం ప్రకారం తెలుగుదేశం ప్రభుత్వం ఉన్న ఐదేళ్లలో ఎప్పుడూ కూడా కంటెంట్ కార్పొరేషన్ ద్వారా గూగుల్ కు ఎలాంటి యాడ్స్ ఇవ్వలేదు. అలానే ప్రైవేట్ వెబ్ సైట్స్ కు కూడా యాడ్స్ ఇవ్వలేదు. యాడ్సే ఇవ్వనప్పుడు ఇక చెల్లింపులు జరిగే ప్రస్తావనే లేదని విజయ్ కుమార్ స్పష్టం చేశారు. ఐ ప్యాక్ కు తాము ఎలాంటి ప్రకటనలు ఇవ్వడంలేదని కూడా ఏపీడీసీ చెప్తోంది... అదే నిజమైతే ఏపీడీసీ గూగుల్‌కు ఇచ్చే ప్రకటనలు.. ఐప్యాక్ ఇచ్చే ప్రకటనలు ఒకేలా ఎందుకుంటున్నాయి? వాటిలోని కంటెంట్ కూడా ఒకేమాదిరి ఉండటమేంటి? రెండు విభాగాల యాడ్స్ ఒకేలా ఉన్నాయని మాత్రమే మేం గతంలో చెప్పాం..ఇప్పుడూ అదే చెబుతున్నాం. పదులకొద్దీ వెబ్ సైట్స్ కు ప్రకటనలు ఇచ్చారనే మేం చెప్పాం. 5 కు పైగా సంస్థలకు యాడ్స్ ఇచ్చామని ఏపీడీసీనే చెబుతోంది. అదే కదా మేం చెప్పింది కూడా? పదుల కొద్దీ సంస్థలకు ప్రభుత్వ సొమ్ము చెల్లించి ప్రకటనలు ఇచ్చారనేది నిజమే. కాకపోతే అలా ఇవ్వడం అవసరమా అనేదే మా సందేహం? ప్రతిపక్షంగా మా అభిప్రాయాలు, సందేహాలు వెల్లడించాం. సాక్షి సిబ్బందిని ఏపీడీసీ ఉద్యోగులుగా తీసుకున్నారని మేం చెప్పలేదు.. అలా వచ్చినట్టు ఇప్పుడు ఏపీడీసీనే ఒప్పుకుంది. సాక్షి సంస్థ నుంచి ఎవరెవరిని, ఏ అర్హతల ప్రాతిపదికన తీసుకున్నారో.. వారికి ఎంతెంత జీతాలు చెల్లిస్తున్నారో ఏపీడీసీ పూర్తి వివరాలు బయటపెట్టాలి. కొద్దిమంది డిజిటల్ కార్పొరేషన్లో.. జీతాలు తీసు కుంటూ సాక్షిలో పనిచేస్తున్నారనిచెప్పాం.దానిపై కూడా ఏపీడీసీ స్పష్టత ఇవ్వాలి.

ఏపీడీసీ విభాగం మా ముందు 22 పాయింట్లు పెట్టి.. తనను తాను కాపాడుకునే ప్రయత్న చేసింది. ఆ పాయింట్లు అన్నింటికీ మేము సమాధానం చెప్పాం. ఇంకా కావాలంటే చెబుతాం. ఈ మొత్తం వ్యవహారంలో మేం చెప్పేది ఏమిటంటే ప్రభుత్వ కార్యక్రమాల ముసుగులో అత్యధికంగా యాడ్స్ ని వివిధ మాధ్యమాలకు ఇష్టానుసారం ఇవ్వడం సరైన పద్ధతి కాదని. నైతిక రుజువర్తన.. చేసే పనిలో పారదర్శకత అనేది ప్రభుత్వం లోని వారికి.. ప్రభుత్వ విభాగాలకు తప్పనిసరి. ఈ వాస్తవాన్ని ఏపీడీసీ గ్రహిస్తే మంచిది. అలాంటి నైతిక రుజువర్తన అనేది ఏపీడీసీ కార్యకలాపాల్లో లోపించింది. ఒక ప్రభుత్వ కార్పొరేషన్ .. ఒక పార్టీ ప్రచార విభాగంగా పనిచేయడం ఎంతమాత్రం సరైన విధానం కాదని విజయ్ కుమార్ తేల్చిచెప్పారు.

# చంద్రబాబుపై జగన్‌రెడ్డి పైశాచికానందం

- అరెస్ట్ మొదలుకొని అన్నింటా కక్ష సాధింపే!
- జైల్లో సరైన వసతుల్లేక దెబ్బతిన్న టీడీపీ అధినేత ఆరోగ్యం
- ఈ తరుణంలో విజయవాడకు కోర్టుకు వ్యక్తిగతంగా హాజరు
- దెబ్బతిన్న ఆరోగ్యంతో 400 కి.మీ. ప్రయాణమా?
- అరెస్ట్ సమయంలోనూ 48 గంటల పాటు నిద్ర లేకుండా వేధింపులు



అమరావతి, చైతన్యరథం: పిచ్చి జగన్ తన సైకోయిజాన్ని పూర్తి స్థాయిలో ప్రదర్శిస్తున్నారు. చంద్రబాబుపై రాజకీయ కక్ష తీర్చుకుంటూ పైశాచికానందాన్ని పొందుతున్నారు. అక్రమ కేసులో చంద్రబాబును జైలుకు పంపిన జగన్‌రెడ్డి అంతటితో సంతృప్తి పొందక మరో రెండు తప్పుడు కేసుల్లోనూ ఇరికించేందుకు పీటీ వారెంట్లు వేయించారు. ఈ క్రమంలో ఏసీబీ కోర్టు ఫైబర్ నెట్ కేసులో పీటీ వారెంట్‌ను గురువారం అనుమతించింది. చంద్రబాబు రాజమహేంద్రవరం జైలుకు వెళ్లిన తర్వాత ఇప్పటి వరకు విచారణ అవసరమైతే వర్చువల్‌గానే చేశారు. కానీ ఈ కేసులో మాత్రం వ్యక్తిగతంగా హాజరు కావాలని ఆదేశించారు. చంద్రబాబు వ్యక్తిగత హాజరుకు సీఐడీ తరపు న్యాయవాది పదేపదే డిమాండ్ చేయటం గమనార్హం. 73 ఏళ్ల వయస్సులో చేయని తప్పుకు జైల్లో ఇబ్బందులు పడుతున్న విజనరీ లీడర్ చంద్రబాబును మరింత ఇబ్బందులు పెట్టి పైశాచిక ఆనందాన్ని పొందాలనే జగన్ రెడ్డి దుర్బుద్ధి ఇక్కడ కనిపిస్తోంది.

14 ఏళ్ల పాటు ముఖ్యమంత్రిగా పని చేసి, ప్రపంచవ్యాప్తంగా పేరు గడించి, జాతీయ రాజకీయాల్లోనూ కీలక పాత్ర వహించిన చంద్రబాబును అక్రమంగా జైలుకు పంపించడమే కాక అక్కడ సరైన సౌకర్యాలు కూడా కల్పించలేదు. దీంతో ఎండ వేడిమి, ఉక్కపోత ఎక్కువగా ఉండడంతో చంద్రబాబు డీహైడ్రేషన్‌కు గురయ్యారు. ములాఖాత్‌లో తనను కలిసిన కుటుంబసభ్యులు భువనేశ్వరి, బ్రాహ్మణి ఎలా ఉన్నారని అడగగా బడలికగా ఉందని చంద్రబాబు బదులిచ్చారు. ఆయన ఆరోగ్యం బాగోలేని తెలిసినా ప్రభుత్వం ఎటువంటి చర్యలూ తీసుకోలేదు. ఈలోపు ఆరోగ్యం మరింత క్షీణించి ఆయనకు స్కిన్ ఎలర్జీ వచ్చింది. దీంతో హడావిడిగా రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రి నుంచి డెర్మలాజిస్టును పిలిపించి చూపించారు. 73 ఏళ్ల వయస్సులో ఉన్న ఆయన శరీరం శీతల ప్రదేశంలో ఉండడం అవసరం. కానీ అటువంటి చర్యలేమీ ప్రభుత్వం తీసుకోలేదు. పైగా తన పైశాచికానందం తీరని పిచ్చి జగన్ రెడ్డి 200 కిలో మీటర్ల దూరంలో ఉన్న విజయవాడ కోర్టుకు ఒక్క రోజులో రాను పోను తిప్పాలని నిర్ణయించుకున్నారు. అసలే బడలికగా ఉండి ఆరోగ్యం క్షీణించిన 73 ఏళ్ల సీనియర్ నేతను దాదాపు 400 కిలోమీటర్లు ప్రయాణం చేయించడం సైకోయిజానికి పరాకాష్ఠ తప్ప ఇంకేముంటుంది?

అరెస్ట్ సమయంలోనూ చంద్రబాబును ఇదే విధంగా వేధించారు. సెప్టెంబర్ 8వ తేదీ రాత్రి చంద్రబాబు నంద్యాలలోని ఆర్కే ఫంక్షన్ హాల్లో తన వాహనంలో నిద్రపోతుండగా రాత్రి 11 గంటల సమయంలో తలుపులు కొట్టి నిద్ర పాడు చేశారు. ఆ తర్వాత తెల్లవారుజామున 3 గంటల సమయంలో మళ్లీ తలుపులు కొట్టారు. చివరకు ఆరు గంటలకు చంద్రబాబు వాహనం నుంచి బయటకు వచ్చిన తర్వాత అరెస్ట్ నోటీసులు ఇచ్చారు. నంద్యాల నుంచి దాదాపు 322 కిలో మీటర్ల పాటు రోడ్డు మార్గంలో తీసుకువచ్చారు. తాడేపల్లిలోని సిట్ కార్యాలయానికి చేరుకున్న తరువాత అలసట తీర్చుకునేందుకు కూడా అవకాశమివ్వకుండా ప్రశ్నించడం మొదలు పెట్టారు. ఎటువంటి విశ్రాంతి లేకుండా 73 ఏళ్ల వ్యక్తిని అలాగే ఒక్క కుర్చీలో కూర్చొబెట్టారు. గంట, రెండు గంటలు కాదు దాదాపు పది గంటలు అదే విధంగా కూర్చొబెట్టారు. అంతటి వయస్సులో 322 కిలో మీటర్ల ప్రయాణం తర్వాత పది గంటల పాటు ప్రశ్నించి వేధించారు. ముందు రోజు రాత్రి నిద్ర లేకుండా చేయడమే కాక ఆ రోజు రాత్రి కూడా నిద్ర పోనివ్వలేదు. అర్ధరాత్రి దాటిన తర్వాత మూడున్నర గంటల సమయంలో వైద్య పరీక్షలు నిర్వహించి వెంటనే కోర్టులో హాజరు పరిచారు. కోర్టులోనూ ఒక చెక్కకుర్చీలో చంద్రబాబు కూర్చుండిపోయారు. దాదాపు ఆరు గంటల పాటు వాదనలు జరిగాయి. అంతసేపు చంద్రబాబు చెక్క కుర్చీలోనే ఉండిపోయారు. అప్పటికే రెండు రోజుల నుండి నిద్రలేదు. అయినా ఆయనకు విశ్రాంతి దొరకలేదు. కోర్టు రిమాండ్ విధించగానే వెంటనే మరలా వాహనాల్లో రెండు వందల కిలోమీటర్ల దూరంలో ఉన్న రాజమహేంద్రవరం సెంట్రల్ జైలుకు తరలించారు. 73 ఏళ్ల వ్యక్తిని, ఆంధ్రప్రదేశ్ భవిష్యత్‌ను మార్చిన వ్యక్తిని, ఎందరి జీవితాల్లోనో వెలుగులు నింపిన వ్యక్తిని కక్ష గట్టి ఎన్ని రకాలుగా వేధించాలో అన్ని రకాలుగా చేశారు. అయినా అది చాలదన్నట్లు పిచ్చి జగన్ రెడ్డి.. ఆరోగ్యం దెబ్బతిని ఉన్న వ్యక్తిని 400 కిలో మీటర్ల దూరం వాహనాల్లో తిప్పాలని నిర్ణయించారు. నిజంగా ఇది పిచ్చోడి పైశాచికానందమే!

## ఫైబర్ నెట్ కేసులో పీటీ వారెంట్‌కు అనుమతి

**16న ఏసీబీ కోర్టులో చంద్రబాబును వ్యక్తిగతంగా హాజరు పరచాలని ఆదేశం**

అమరావతి: ఫైబర్ నెట్ కేసులో సీఐడీ దాఖలు చేసిన పీటీ వారెంట్‌ను విజయవాడ ఏసీబీ కోర్టు అనుమతించింది. ఈ నెల 16 వ తేదీ ఉదయం 10.30 నుంచి 5గంటల లోపు టీడీపీ అధినేత చంద్రబాబును వ్యక్తిగతంగా కోర్టులో హాజరుపర్చాలని న్యాయాధికారి ఆదేశాలు జారీ చేశారు. స్కిల్ డెవలప్మెంట్ కేసులో అరెస్టయి రాజమహేంద్రవరం కేంద్ర కారాగారంలో ఉన్న చంద్రబాబుకు ఈనెల 19వరకు జ్యుడీషియల్ రిమాండ్ ఉంది. ఈ క్రమంలో 16 వ తేదీన వ్యక్తిగతంగా చంద్రబాబును హాజరుపర్చాలని న్యాయాధికారి ఆదేశించారు. చంద్రబాబు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై శుక్రవారం సుప్రీంకోర్టులో వాదనలు కొనసాగనున్నాయి. సుప్రీంకోర్టు ఇచ్చే ఆదేశాలకు అనుగుణంగా -వ్యవహరిస్తామని ఏసీబీ కోర్టు తెలిపింది. సీఐడీ తరపున న్యాయవాది వివేకానంద వాదనలు వినిపించారు. చంద్రబాబును వ్యక్తిగతంగా కోర్టు ముందు హాజరు పరచాలని ఆయన పదేపదే డిమాండ్ చేశారు.

# ఓటమి భయంతోనే చంద్రబాబు అరెస్టు

- కక్ష సాధింపు తప్ప మరోకటి కాదని అంతర్జాతీయ మీడియా సైతం చెబుతోంది
- జగన్ ప్రభుత్వంపై మండిపడ్డ మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి



నెల్లూరు (చైతన్యరథం): జనం మధ్యకు స్వేచ్ఛగా వచ్చే దమ్ము, ధైర్యం లేని జగన్‌రెడ్డి పోలీసులను అడ్డుపెట్టుకుని రాష్ట్రాన్ని పరిపాలన సాగిస్తున్నారని అటువంటి వ్యక్తి నేడు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. స్కిల్ డెవలప్మెంట్‌లో ఆధారాలు లేని కేసులో అక్రమంగా చంద్రబాబును ఇరికించి పైశాచిక ఆనందం పొందుతున్నారని అన్నారు. ఈ రాష్ట్రానికి ఎందరో ముఖ్యమంత్రులుగా వ్యవహరించినా జగన్‌రెడ్డిలా ఎవరికీ రాజప్రసాదాలు లేవన్నారు. తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకుని కర్ణాటకలోకి యల్లహంకలో 30 ఎకరాల విస్తీర్ణంలో, అత్యంత ఖరీదైన ప్రాంతంలో 3 లక్షల చదరపు అడుగుల రాజభవనం కట్టించుకున్న జగన్... హైదారబాదులో లోటస్‌పాండ్, తాడేపల్లి ప్యాలెస్, పులివెందులలో రాజప్రసాదం, ఇడుపులపాయలో ఎస్టేట్లు, ఇప్పుడు మళ్లీ విశాఖలో రాజప్రసాదాలు ఇలా ప్రజల సొమ్ముతో రాష్ట్రాన్ని దోచుకుంటున్నారు. చంద్రబాబు నిత్యం ప్రజల మధ్య ఉంటే... జగన్ మాత్రం రాజప్రసాదాలు లాంటి భవనాల్లో ఉంటున్నారని అన్నారు. జగన్ బయటకు రావాలంటే పరదాలు కట్టాలి, ట్రాఫిక్ ఆపియాలి, జనం రోడ్లపైకి రాకూడదు, నాలుగు కిలోమీటర్ల మేర చెట్లు నరికేయాలి ఇలా ఆంక్షల నడుమ వచ్చే నాయకుడు జగన్ అని అన్నారు. జగనన్న కాలనీల పేరుతో నిర్మిస్తున్న ఇళ్లలో ఒక్కో ఇంటికి కేంద్ర ప్రభుత్వం రూ.1.50 లక్షలు, ఎన్ఆర్ఈజీఎస్ రూ, 30 వేలు కూడా కేంద్రం నిధులే...ఇక జగన్ రెడ్డి ఇచ్చేదేంటి? అని ప్రశ్నించారు. ఒక్కో ఇంటికి రూ.1.75 లక్షలు ఇస్తున్నానని సామర్లకోట సభలో జగన్ రెడ్డి పచ్చి అబద్దాలు చెబుతున్నారని అన్నారు. జగన్ రెడ్డి ప్యాలెస్ లోని ఒక్క బాత్ రూమ్ విలువతో పేదలకు 2 వేల ఇళ్లు వరకు కట్టించవచ్చు అని అన్నారు. మాట్లాడితే నా ఎస్సీలు, నా బీసీలు, నా పేదలు అంటూ ఓ వైపు కల్లిబొల్లి మాటలు చెబుతూ మరోవైపు ఎస్సీ కార్పొరేషన్ రుణాలు రద్దు చేసి వారి పొట్టగొట్టారని అన్నారు. బీసీ కార్పొరేషన్ నిధులను ఆపేసి ఉపాధి లేకుండా చేశారని అన్నారు. పేదలకు నాసిరకమైన మద్యాన్ని అమ్ముతూ ప్రాణాలు బలితీసుకుంటున్నాడని, గతంలో ఎవరూ జగన్‌రెడ్డి మాదిరిగా పథకాలను ఆపేసి ప్రజలకు ద్రోహం చేయలేదన్నారు. జగన్‌రెడ్డి పాలనలో వ్యవసాయ రంగం నిర్వీర్యమైపోయిందన్నారు. దేశంలోనే అత్యధికంగా రాష్ట్రంలో ఒక్కో రైతు సగటున రూ. 2.45 లక్షల తలసరి అప్పుతో ఉన్నారని, జాతీయ స్థాయిలో రైతు తలసరి అప్పు రూ.74 వేలు మాత్రమే ఉందన్నారు. జనాభా ప్రాతిపదికన తీసుకుంటే రైతుల ఆత్మహత్యల్లోనే ఏపీ దేశంలోనే మొదటి స్థానంలో ఉందన్నారు. స్కిల్ డెవలప్ మెంట్ అంశంలో మా నాయకుడి వెంట్రుక పీకలేకపోయారని, రూ.3 వేల కోట్ల స్కామ్ అని చివరకు 371 కోట్లకు దిగారు. అఖరికి రూ.27 కోట్లు అని అది కూడా టీడీపీకి అధికారికంగా వచ్చిన విరాళాలను చూపుతున్నారని అన్నారు. చంద్రబాబునాయుడికి అంతర్జాతీయ స్థాయిలో సంఘీభావం లభిస్తోందని ఈ కేసుల నుంచి కడిగిన ముత్యంలా బయటకు వస్తారని అన్నారు.

## చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌పై

# 30వ రోజూ కొనసాగిన నిరసనలు

**- రిలే నిరాహార దీక్షలు, ప్రత్యేక పూజలు, ఇంటింటి ప్రచారంతో పాటు ప్రజా వేదికలు నిర్వహించిన పార్టీ శ్రేణులు -**



అమరావతి చైతన్యరథం: టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ రాష్ట్రవ్యాప్తంగా పార్టీ శ్రేణుల నిరసనలు 30వ రోజు గురువారం కూడా కొనసాగాయి. రిలే నిరాహార దీక్షలు, ప్రత్యేక పార్థనలతో పాటు యూనిట్ స్థాయిలో ప్రతి ఇంటికీ వెళ్లి చంద్రబాబు ఎలాంటి తప్పు చేయలేదని.. స్కిల్ డెవలప్మెంట్, ఇన్నర్ రింగ్ రోడ్, ఫైబర్ నెట్ అంశాల్లో వాస్తవాలను వివరించారు. అనంతరం ప్రజావేదికలను నిర్వహించారు. కాకినాడ జిల్లా జగ్గంపేట ఎన్టీఆర్ కాంస్య విగ్రహం దగ్గర ఏర్పాటు చేసిన రిలే నిరాహార దీక్ష శిబిరం వద్ద రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు జ్యోతుల నెహ్రూ, మణి దంపతుల ఆధ్వర్యంలో అక్రమ కేసులో అరెస్ట్ అయిన నారా చంద్రబాబు నాయుడు కోసం తొమ్మిది రోజుల నవగ్రహ శాంతి హెూమం ఉదయం ఐదు గంటలకు ప్రారంభించి చంద్రబాబు నాయుడు త్వరగా బయటకు రావాలని చంద్రబాబు నక్షత్ర, గోత్ర, నామాలు, రోహిణి నక్షత్రం, పునగనీల గోత్రంతో శాస్త్ర యుక్తంగా పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌కోనసీమ జిల్లా రాయవరం మండలంలోని వెదురుపాక సావరం గ్రామంలో ఆ గ్రామ టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో బాబుతో నేను కార్యక్రమాన్ని నిర్వహించారు. బాపట్ల జిల్లా అద్దంకి నియోజకవర్గం లో 75 సంవత్సరాల వృద్ధురాలు పరిటాల ధనలక్ష్మి ఆమరణ నిరాహార దీక్ష మొదలు పెట్టారు. అద్దంకి నియోజకవర్గం పంగులూరు మండల తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో భారీ సైకిల్ ర్యాలీ అలవలపాడు గ్రామం నుండి చందలూరు వరకు ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే గొట్టి పాటి రవికుమార్ 10 కిలోమీటర్లు దూరం సైకిల్ తొక్కారు. పెద్ద ఎత్తున టీడీపీ శ్రేణులు ర్యాలీలో పాల్గొన్నారు. ఎన్టీఆర్ జిల్లా విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 25వ రోజుకు చేరుకున్నాయి. దీక్ష శిబిరాన్ని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర సందర్శించి దీక్షలో కూర్చున్న వారికి సంఘీభావం తెలియజేశారు. రాప్తాడు నియోజకవర్గం రామగిరి మండలం పేరూరు గ్రామంలో బాబుతోనే నేను కార్యక్రమంలో పరిటాల సునీత పాల్గొన్నారు. ప్రతి ఇంటికీ వెళ్లి చంద్రబాబు ఎలాంటి తప్పు చేయలేదని.. స్కిల్ డెవలప్మెంట్, ఇన్నర్ రింగ్ రోడ్ , ఫైబర్ నెట్ అంశాల్లో ఏం జరిగిందన్న విషయం వివరించారు. అనంతరం గ్రామంలో ఒక ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పాలకొల్లు మండలం తెలుగుయువత ఆధ్వర్యంలో నిర్వహించిన రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు, మాజీ ఎమ్మెల్సీ అంగరరామ్మోహన్ రావులు పాల్గొన్నారు. అనంతరం నియోజకవర్గంలో ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు ప్రజావేదిక నిర్వహించి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు గురించి ప్రజలకు వివరించారు. తిరువూరు నియోజకవర్గం తెల్లదేవరపల్లి తండాలో నిర్వహించిన ప్రజా వేదిక (రచ్చబండ) కార్యక్రమంలో మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, శ్యావల దేవదత్ పాల్గొన్నారు. ఈ నిరసన కార్యక్రమాలలో పోలిట్ బ్యూరో సభ్యులు గుమ్మడి సంధ్యారాణి, వంగలపూడి అనిత, బొండా ఉమామహేశ్వరరావు, పార్లమెంట్ అధ్యక్షులు కూనరవికుమార్, తెనాలి శ్రావణ్ కుమార్, పులివర్తి నాని, బి.కె పార్థసారథి, ఎమ్మెల్యేలు వేగుళ్ళ జోగేశ్వరరావు, ఆదిరెడ్డి భవాని, నిమ్మల రామానాయుడు, అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవికుమార్, డోలా బాల వీరాంజనేయస్వామి, మాజీ మంత్రులు కిడారి శ్రావణ్ కుమార్, గొల్లపల్లి సూర్యారావు, దేవినేని ఉమా, ఆలపాటి రాజా, ప్రత్తిపాటి పుల్లారావు, అమర్నాథ్ రెడ్డి, పరిటాల సునీత, భూమా అఖిలప్రియ, నియోజకవర్గ ఇంఛార్జులు, రాష్ట్ర, మండల స్థాయి నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.













# రుషికొండను బోడిగుండు చేసి సీఎం క్యాంపు కార్యాలయం నిర్మించడమా?

## రూ.270 కోట్లతో భారీ విలాసవంతమైన భవనాలు ఎవరి కోసం?

**మూడు రాజధానులే రెఫరెండంగా జగన్ ఎన్నికలకు వెళ్లగలరా : గంటా శ్రీనివాసరావు**

విశాఖ (చైతన్యరథం): నమ్మి ఓట్లు వేస్తే... పరిపాలన రాజధానిగా అని చెప్పిన సీఎం జగన్... ఈ నాలుగేళ్లలో చేసిన అభివృద్ధి ఏంటని తెలుగుదేశం నేత, మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు నిలదీశారు. జగన్ ఎన్నికలకు ముందు ఒకమాట.. ఎన్నికల తర్వాత మరో మాట మాట్లాడుతున్నారని విమర్శలు గుప్పించారు. జగన్‌ను నమ్మి ఓట్లు వేస్తే... అధికారంలోకి వచ్చాక అన్ని ప్రాంతాలను మోసం చేస్తున్నారని గంటా వ్యాఖ్యానించారు. ఆనాడు అసెంబ్లీ సాక్షిగా మాట్లాడిన మాటలు మరచిపోయారా... జగన్ అంటూ గంటా శ్రీనివాసరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. విశాఖకు రాజధాని తరలిస్తామన్న ప్రకటనకు హైకోర్టు తీర్పు అడ్డంకిగా మారడంతో.. దొడ్డిదారిన రాజధాని తరలింపు ప్రయత్నమే తప్ప ఇందులో మరేమీ లేదన్నారు. ఇక అమరావతిలో మిగిలేది సాధారణ ఉద్యోగులు మాత్రమేనన్న ఆయన.. ప్రభుత్వ రికార్డులో మాత్రం అమరావతే రాజధానిగా ఉంటుందన్నారు.



రుషికొండపై పర్యాటకశాఖకు చెందిన దృఢంగా ఉన్న రిసార్టును కొల్లగొట్టి ఏపీటీడీసీ 65 ఎకరాల్లో విదేశీ, స్వదేశీ పర్యాటకులను ఆకట్టుకునేలా సమీకృత పర్యాటక సముదాయం నిర్మిస్తున్నట్టు ప్రకటించి నమ్మబలికారన్నారు. రుషికొండలో సచివాలయం అని ఆగస్టు 12న వైసీపీ అధికారిక ట్విటర్లో ట్వీట్ చేశారు. అది వైరల్ కావడంతో మరుసటి రోజు వాటిని తొలగించారు. రిసార్ట్స్ పేరిట రుషికొండను బోడిగుండు చేసి సీఎం క్యాంపు కార్యాలయం కోసం సుమారు రూ.270కోట్ల భారీ ఖర్చుతో విలాసవంతమైన భవనాల్ని శరవేగంతో నిర్మించారు. ఇప్పుడు ఉత్తరాంధ్ర వెనుకబాటు తనం పేరిట జీవోలను తీసుకురావడం వెనుక ఉద్దేశం ఎవరికి తెలియదు. జీవో ఇచ్చిన అధికారులు సిగ్గు పడాలి. 100 రోజుల్లో జగన్ పదవీ కాలం ముగియనుంది జగన్ ఎన్నికల ముందు అమరావతి అన్నారు. అధికారంలోకి వచ్చాక 3 రాజధానుల ప్రస్తావన తెచ్చారు. నిజంగా జగన్కు దమ్ముంటే వచ్చే ఎన్నికల మేనిఫెస్టోలో 3 రాజధానుల అంశం పెట్టి ఎన్నికలకు వెళ్లాలి అని గంటా శ్రీనివాసరావు సవాల్ విసిరారు.

# అధికార గర్వం తలకెక్కి పెద్దల పట్ల అగౌరవం

తల్లిదండ్రులు పెద్దల పట్ల వినయ విధేయతలు కలిగి ఉండటం, వారు చెప్పిన మాటను గౌరవించటం భారతీయ సంప్రదాయం. శ్రీరాముడిలో ఈ లక్షణాలు అత్యంత ప్రముఖంగా ప్రదర్శమయ్యాయి కనుకనే ఆయన లోకపూజ్యుడు అయ్యాడు. నేటి పాలకులు ఈ లక్షణాలను అందిపుచ్చుకుంటే వారు సైతం అందరి మన్ననలను పొందగలుగుతారు. పెద్దల పట్ల గౌరవం, విధేయత అనే లక్షణాలు జగన్‌లో మచ్చుకైనా కనిపించటం లేదు. పైగా అధికారం తెచ్చిన గర్వం, అహంకారం నిలువెల్లా పుణికిపుచ్చుకొని నన్నెవరూ ఏమీ చేయలేరనే దురహంకారంతో రెచ్చిపోయి ప్రతిపక్ష పార్టీలపై దౌర్జన్యకాండ సాగిస్తున్నారు. పెద్దలు, అనుభవజ్ఞులు పట్ల ఏమాత్రం అయన గౌరవం చూపించరు అనేదానికి చంద్రబాబు అరెస్టు అతిపెద్ద ఉదాహరణ. చంద్రబాబులాంటి అనుభవజ్ఞుడిని, గొప్ప పాలకుడిని, దూరదృష్టి గల గొప్ప నాయకుడిని ఇంత అవమానకరంగా అరెస్టు చేయటాన్ని పార్టీలకు అతీతంగా నాయకులందరూ దేశవ్యాప్తంగా ఖండించారు. మేధావులు సైతం ఈ అరాచకాన్ని గర్హించారు. అయినా ఇవేవి అధికారపు పొరలు కమ్ముకొన్న జగన్ కళ్లకు కనిపించడం లేదు. విజ్ఞుల మాటలు ఆయన చెవికెక్కడం లేదు.

తన తండ్రి స్నేహితుడిని తండ్రి సమానంగా భావించి గౌరవించటం మన సమాజంలో ఉన్న సంప్రదాయం. ఎవరైనా ఒక యువకుడికి ప్రయాణంలో తన తండ్రి స్నేహితుడు కనపడితే ఆయన దగ్గరకు వెళ్లి వినయ విధేయలతో నమస్కరిస్తాడు. మిమ్ములను చూస్తే గతించిన మా తండ్రి గుర్తుకు వస్తున్నారని అప్యాయంగా పలకరిస్తాడు. అయన పాదాలకు నమస్కరిస్తాడు. కానీ జగన్‌లో కాగడ పెట్టి వెతికినా ఇటువంటి లక్షణాలు కనిపించవు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, చంద్రబాబు మంచి స్నేహితులు. వారిద్దరూ ఒకేసారి కలిసి రాజకీయాల్లోకి వచ్చి మంత్రి పదవులు చేపట్టారు. వారు ఒకరినొకరు పరస్పరం ఎంతో గౌరవించుకునేవారు. ఆ తరువాత రాజకీయంగా ఇతర పార్టీలలో ఉన్నా తమ విభేదాలను వారు రాజకీయాలకే పరిమితం చేశారు తప్ప వ్యక్తిగత కక్షసాధింపులకు వారు దిగలేదు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉండగా వైఎస్ ప్రతిపక్ష నాయకునిగా, వైఎస్ ముఖ్యమంత్రిగా ఉండగా, చంద్రబాబు ప్రతిపక్ష నాయకునిగా పనిచేశారు. వారు జగన్ మాదిరిగా కక్షసాధింపులకు దిగితే పరస్పరం ఒకరినొకరు జైళ్లలో పెట్టుకొని ఉండేవారు. కానీ వారు ఆ పని చేయలేదు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉండగా జగన్ ఐదేళ్లు ప్రతిపక్షంలో ఉన్నారు. జగన్ మాదిరిగా కక్ష సాధించాలనుకుంటే ఆరోజు జగన్‌ను చంద్రబాబు అరెస్టు చేయించి ఉండేవారు కదా! ఈ విషయాన్ని గ్రహించకుండా కక్ష సాధింపే ధ్యేయంగా పాలన సాగిస్తున్న జగన్ తన తండ్రితో సమానుడని చూడకుండా, ఏ తప్పు చేయకపోయినా చంద్రబాబును జైలుపాలు చేశారు. జగన్‌లాంటి విపరీత మనస్తత్వం కలిగినవారు ఎదుటి మనిషిలోని మంచి తనాన్ని గుర్తించరు. పైగా మంచితనాన్ని చేతకాని తనంగా భావిస్తారు.

తండ్రి అంతటివాడిపై జగన్‌కు గౌరవం ఉండటం ఏమిటి? ఈయనకు తండ్రిపైనే గౌరవం లేదు. తన అస్తులు పిల్లలిద్దరికీ సమానంగా పంచి ఇస్తానని వైఎస్ అన్నందుకు తినే పళ్లెంతో తన తండ్రిపై దాడి చేసి కొట్టాడని చెబుతారు. జగన్ చేస్తున్న అరాచకాలు భరించలేక హైదరాబాద్ రావొద్దని, బెంగళూరులోనే ఉండాలని వైఎస్ చెప్పాడంటే ఇతడి అరాచకాలు ఏ స్థాయిలో ఉన్నాయో చెప్పవచ్చు. జగన్‌ను స్వంత తండ్రే భరించలేకపోయాడంటే ఇక లోకం ఏవిధంగా భరిస్తుంది. వైఎస్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకొని తేలికగా రాజకీయాల్లోకి రావాలని జగన్ ఎత్తు వేశారు. ఇందుకోసమై కడప పార్లమెంట్ నుంచి ఎంపీగా లోక్‌సభకు ఎన్నిక కావాలని అనుకున్నారు. అనుకున్నదే తడువుగా కడప ఎంపీగా ఉన్న తన బాబాయ్ వైఎస్ వివేకాను ఆ పదవికి రాజీనామా చేయాలని జగన్ ఒత్తిడి తెచ్చారు. ఆయన రాజీనామాకు నిరాకరించడంతో తన తండ్రి తమ్ముడు, పెద్దమనిషి అని చూడకుండా ఆయనపై దాడి చేసి కొట్టారు. తను ఎత్తుకొని పెంచిన కన్నకొడుకులాంటి వ్యక్తి చేతిలో దెబ్బలు తిన్నందుకు తీవ్ర అవమానానికి గురై వివేకా ఎంపీ పదవికి రాజీనామా చేశారు. ఆయన రాజీనామాతో కడప ఎంపీ స్థానం ఖాళీ అయి ఉపఎన్నిక వస్తే దొడ్డిదారిలో పార్లమెంట్‌లో అడుగు పెట్టడానికి జగన్ ప్లాన్ వేశారు. కానీ ఈ రాజీనామా విషయం తెలిసి సోనియాగాంధీ ఆగ్రహం వ్యక్తం చేయడంతో ఈ పథకం బెడిసికొట్టింది.

వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హెలికాప్టర్ ప్రమాదంలో మరణించారు. రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తి చనిపోయి రాష్ట్రం మొత్తం శోకసంద్రంలో మునిగిపోయింది. వైఎస్ కుమారుడిగా జగన్ అందరికంటే ఎక్కువగా దు:ఖంలో మునిగిపోవాలి. కానీ జగన్ కంట కన్నీటి చుక్క రాలటాన్ని ఒక్కరూ చూడలేదు. పైగా తన తండ్రి చనిపోయిందే తడవుగా శవం ఇంటికి రాకముందే తనకు ముఖ్యమంత్రి పదవి కావాలంటూ ఎమ్మెల్యేల చేత సంతకాల సేకరణ చేయించారు. దీనిని బట్టి జగన్‌కు దేనిపై ప్రేమ ఉన్నదో ప్రజలందరూ గ్రహించాలి.

వైఎస్ మరణం తరువాత న్యాయంగా ఆయన అస్తులలో తనకు రావాల్సిన వాటా కోసం వైఎస్ షర్మిల కోరితే అందులో వాటా ఇవ్వటానికి జగన్ ఒప్పుకోలేదు. జగన్ జైలుకు వెళ్లినప్పుడు ఆయన పార్టీని కాపాడటం కోసం వేల కిలోమీటర్లు పాదయాత్ర చేశారు షర్మిల. అప్పుడు వచ్చిన ఉపఎన్నికల్లో అయన పార్టీని గట్టెక్కించటం కోసం ఊరూవాడా ప్రచారం నిర్వహించి వైఎస్ఆర్ పార్టీ కనుమరుగు కాకుండా ఆమె కాపాడారు. పార్టీకి సేవ చేసినందుకు కడప పార్లమెంట్ టిక్కెట్ ఇవ్వాలని షర్మిల కోరగా జగన్ నిరాకరించారు. అటు అస్తులు ఇవ్వక, ఇటు పదవులు ఇవ్వకపోవటంతో షర్మిల మనస్తాపానికి గురై చివరకు ఆంధ్రాను వదిలిపెట్టి తెలంగాణకు వచ్చి కొత్త పార్టీ పెట్టుకున్నారు.

కొత్త పార్టీ పెట్టుకున్న తరువాత ఆ పార్టీకి జవసత్వాలు నింపటం కోసం వైఎస్ భార్య విజయమ్మను.. జగన్ గౌరవ అధ్యక్షురాలిగా నియమించారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి ఉన్న ఇమేజ్ కారణంగా ఆయన భార్యకు ఈ పదవి ఇస్తే అది పార్టీకి కలిసి వస్తుందని జగన్ ఆమెకు ఈ పదవి ఇచ్చారు. అధికారంలో లేనప్పుడు అమెను ఆ పదవిలో కొనసాగించి అధికారం అందిన తరువాత ఆమెతో ఇక పనేమి లేదని గౌరవ అధ్యక్షురాలి పదవికి రాజీనామా చేయించి మెడపెట్టి బయటకు గెంటారు. వైఎస్ విజయలక్ష్మి కొడుకు చేసిన అవమానానికి కన్నీరు పెట్టుకొని ఆంధ్రాలో ఉండకుండా అమె సైతం హైదరాబాద్‌కు వచ్చేశారు.

2019 ఎన్నికల సమయంలో కడప పార్లమెంట్‌కు నేను గానీ, విజయమ్మ గానీ, షర్మిల గాని పోటీ చేయాలి కానీ ఇతరులు పోటీ చేయటానికి తాను ఒప్పుకోనని వైఎస్ వివేకా స్పష్టం చేయటంతో జగన్ బంధువు వైఎస్ అవినాష్‌రెడ్డి ముఠా అయనను గొడ్డలితో నరికి అత్యంత దారుణంగా హతమార్చారు. ఈ విషయాన్ని సీబీఐ తన దర్యాప్తులో ధృవీకరించింది. ఈ విషయం హత్య జరిగిన రోజు వేకువజామున 5గంటల ప్రాంతంలో జగన్‌కు సమాచారం అందినట్లు కూడా సీబీఐ తెలిపింది. తన బంధువులే అత్యంత దారుణంగా తన తండ్రి తమ్ముడిని చంపినా జగన్‌కు ఏమాత్రం బాధ కలగలేదు. వారిని అరెస్టు చేయించటానికి ప్రయత్నించలేదు. పైగా వారిని రక్షించటం కోసం అడుగడుగునా తన అధికారాన్ని ఆయన వాడుతున్నారు. దీని కోసమై వైఎస్ వివేకా కుటుంబ సభ్యులపైననే హత్యా నేరం మోపి, ఈ నేరంలో నిందితులను రక్షించటం కోసం అయన తీవ్ర ప్రయత్నం చేస్తున్నారు. తన బాబాయి హత్య జరిగినందుకు కనీసం అయనలో కొద్దిగానైనా బాధలేదని దీనిని బట్టి స్పష్టమవుతున్నది. నిజంగా తన బాబాయి హత్య పట్ల ఆయనలో కొంచెమైనా బాధ ఉంటే ఈ హత్యలో ఉన్న నిందితులను తన అధికారాన్ని ఉపయోగించి శిక్షించటానికి ప్రయత్నించి ఉండేవారు.

వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కుటుంబం మొత్తం కాంగ్రెస్ పార్టీపై ఆధారపడి పదవుల్లోకి వచ్చారు. ఆ పార్టీ ఇచ్చిన అధికారాన్ని అన్ని విధాలుగా అనుభవించారు. ఆ అధికారాన్ని అడ్డం పెట్టుకొనే జగన్ వేల కోట్లు సంపాదించారు. అనేక వ్యాపారాలు పెట్టుకున్నారు. కానీ, తనకు ముఖ్యమంత్రి పదవి ఇవ్వలేదనే కక్షతో తన కుటుంబాన్ని అందలం ఎక్కించిన పార్టీని ఆయన మర్చిపోయారు. చివరకు కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ ఇటలీ నుంచి వచ్చింది అంటూ అమెపై బురద జల్లుతూ తన పత్రిక సాక్షిలో కథనాలు ప్రసారం చేశారు.

జగన్‌కు అనుభవజ్ఞులు, పెద్దల పట్ల ఏమాత్రం గౌరవం లేదు. చివరకు తన కుటుంబ సభ్యులు తీవ్ర అన్యాయానికి గురైనా ఆయనకు పట్టదు. తనను రాజకీయ అందలం ఎక్కించటానికి కారణమైన వారు కూడా ఆయనకు గుర్తుకు రారు. అధికారాన్ని చేజిక్కించుకోవటానికి దేనికైనా తెగించటం, ప్రత్యర్థులను తుద ముట్టించడానికి చట్టాలను తుంగలో తొక్కి అధికార దుర్వినియోగానికి పాల్పడటం, వాళ్లను జైళ్లకు పంపించటం, వేధింపులకు గురిచేయటం తప్ప ఒక్క మంచి పని చేద్దామనే ఆలోచన అయనకు రావటం లేదు. అధికారం శాశ్వతం కాదు. ఎవరైనా చివరకు మాజీలు కావాల్సిందే. కాకపోతే తాము అధికారంలో ఉండగా ఎన్ని మంచి పనులు చేశామనేది చెప్పుకోవటానికి కొన్నైనా ఉండాలి. కానీ జగన్‌కు చెడ్డ పనులు చేయాలనే తలంపు తప్ప మంచి చెయ్యాలనే ఆలోచనే లేదు. తాను అధికారంలో ఉన్నప్పుడు చేశానని చెప్పుకోటానికి ఒక్క మంచి పని లేదు. ఈరోజు చంద్రబాబు అధికారంలో లేరు. ఆయనను అరెస్టు చేస్తే ఆయన చేసిన మంచి పనుల గురించి చెబుతూ వేలాది మంది రోడ్డెక్కి గొంతెత్తి అరుస్తున్నారు. ఒక్క మన రాష్ట్రంలో కాదు.. దేశంలోని అనేక రాష్ట్రాలలో యువత రోడ్డెక్కి చంద్రబాబు చేసిన అభివృద్ధి గురించి గళం విప్పుతున్నారు. విదేశాల్లో సైతం ఆయనను గురించి రోడ్డెక్కి ధర్నాలు చేస్తున్నారు. ఆయన చేసిన అభివృద్ధిని గురించి చెబుతున్నారు. కనీసం ఇవన్నా జగన్ చెవికి చేరటం లేదు.

## జగన్ అరాచకాలకు స్వస్తి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు

- బికె. పార్థసారథి



సత్యసాయి జిల్లా చైతన్యరథం: జగన్ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలకు ఓటు అనే అయుధం ద్వారా స్వస్తి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నియోజకవర్గం ఇంచార్జి బికె. పార్థసారథి అన్నారు. పెనుకొండ నియోజకవర్గం రొద్దం మండలం తాడంగిపల్లి గ్రామ పంచాయతీ నందు బాబుతో నేను కార్యక్రమన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి "బాబుతో నేను" కరపత్రాలను పంపిణీ చేసి చంద్రబాబు నాయుడి పట్ల, తెలుగుదేశం పార్టీ నాయకుల పట్ల జగన్ ప్రభుత్వం అవలంభిస్తున్న తీరును వివరించారు. చంద్రబాబు నాయుడుని అరెస్టు చేయడం, లోకేష్ ను సిఐడి విచారణ పేరుతో వేధింపులకు గురి చేయడం వంటివి చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం మైండ్ గేమ్ అడుతోందని ధ్వజమెత్తారు. అయినా కానీ తెలుగుదేశం పార్టీ క్యాడర్ అంతా చాలా మనోధైర్యంతో ఉందని, ఏది ఏమైనా చంద్రబాబు నాయుడు విడుదలయ్యే వరకు తమ పోరాటం ఆగదన్నారు. మినీ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లి విస్తృతంగా ప్రచారం చేయడం జరుగుతుందన్నారు. చంద్రబాబు నాయుడి అరెస్టు ను నిరసిస్తూ ఇప్పటికే చాలా కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. చంద్రబాబు నాయుడుకి జరిగిన అన్యాయాన్ని ప్రతి ఒక్కరు వ్యతిరేకిస్తున్నార న్నారు. ఎన్నికల సమయంలో తమ నిరసనను ఓటు ద్వారా చూపిస్తామని ప్రజలు అంటు న్నారని ధైర్యం చెబుతున్నారని, ఇటీవల జరిగిన మహానాడులో చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ మినీ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకు వెళ్తుంటే మంచి స్పందన వస్తుందన్నారు. దానిపై ప్రజల్లో వస్తున్న స్పందన చూసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో వెన్నులో వణుకు పుట్టి చంద్రబాబు నాయుడుని అరెస్టు చేశారని మండిపడ్డారు. ఆ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లకుండా ఉండేందుకు జగన్ చేసిన కుట్రల్లో భాగమే చంద్రబాబు నాయు డి అరెస్టు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు సుబ్బర త్నమ్మ, నియోజకవర్గ కమిటీ అధ్యక్షులు చిన్నప్పయ్య,తెలుగు యువత రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి పుల్లప్ప చౌదరీ స్థానిక సర్పంచ్ మహాలక్ష్మి, సర్పంచ్ నాగరాజు,హరీష్, మురళి, ఈడిగ శ్రీనివాసులు, రెడ్డిపల్లి నాగరాజు, నారనా గేపల్లి ధనుంజయ్య, సోమశేఖర్ ప్ప,రాచూరు నాగేంద్ర, రెడ్డప్ప, శ్రీరాములు, బుడ్డన్న,గొరజీ పల్లి రాజప్ప, ఓబులేసు, సుబ్బారాయప్ప, పాతలింగ, కిష్టా, శ్రీరాములు, అంజి, బీరప్ప, మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

## సజ్జల రామకృష్ణారెడ్డి అబద్ధాల పుట్ట

### సిల్క్ డెవలప్మెంట్ గురించి ఆయనకు ఏం తెలుసు? - తీవ్రస్థాయిలో మండిపడ్డ ఉత్తరాంధ్ర టీడీపీ ఇన్‌ఛార్జ్ బుద్దా వెంకన్న

విజయవాడ (చైతన్యరథం): ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ఓ అబద్ధాల పుట్టని తెలుగుదేశం ఉత్తరాంధ్ర టీడీపీ ఇన్‌ఛార్జ్ బుద్దా వెంకన్న మండిపడ్డారు. చంద్రబాబును జైలుకు పంపిన కేసులో ఎలాంటి ఆధారాలు లేవన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆయన విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ లోకేష్ కుటుంబ విలువలు తెలిసిన వ్యక్తి అని, సీఎం జగన్ వస్తుంటే విశాఖ ప్రజలు గడగడలాడుతు న్నారని అన్నారు. తెలంగాణ సీఎం కేసీఆర్, జగన్ కలవ లేదా?.. చంద్రబాబు, పవన్ కల్యాణ్ కలిస్తే మీకేంటని ఆయన ప్రశ్నించారు. అసలు స్కిల్ డెవలప్‌మెంట్ గురించి సజ్జల రామకృష్ణారెడ్డికి ఏం తెలుసునని బుద్దా వెంకన్న ప్రశ్నించారు. రెండు ఎకరా



లతో వ్యవసాయం చేసి వచ్చిన ఫ్యామిలీ చంద్రబాబు ఫ్యామిలీ... చట్టసభల్లో ఏరోజూ లేని సజ్జలకు ఏం తెలుసు? స్కిల్ డెవలప్మెంట్ గురించి మాట్లాడే అర్హత సజ్జలకు లేదు? చంద్రబాబుపై దొంగ అని ముద్ర వేయాలని చూస్తున్నారని అన్నారు. విజయవాడ సభకు జనాల్ని తోలుకొచ్చే పరిస్థితికి ప్రభుత్వం వచ్చిందన్నారు. జగన్‌కు బాబాయి వివేకను చంపడం తెలుసునని, ఆ కేసును మాఫీ చేయడం సజ్జల, విజయసాయిరెడ్డిలకు తెలుసునని అన్నారు. సజ్జల సాక్షి పేపర్‌లో ఉద్యోగి అని, అలాంటి వ్యక్తిని జగన్ తీసుకువచ్చి సీఎంవో కార్యాలయంలో కూర్చోబెట్టి.. పనికిమాలిన మాటలు మాట్లాడిస్తున్నారని మండిపడ్డారు. కొడాలినాని విశ్వాసం లేని కుక్కని, వైసీపీకి పోయేకాలం దాపురించిందన్నారు. చంద్రబాబునాయుడు లాంటి వ్యక్తిని జైల్లో పెట్టి సునకానందం పొందుతున్నారని బుద్దా వెంకన్న తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

# సదా సేవలో... సదాశివుడు!

ఈ ఏడాదికి చాలా ప్రత్యేకత ఉంది. తెలుగుజాతి కీర్తి ప్రతిష్టలను ప్రపంచానికి చాటి చెప్పిన ఐదుగురు మహానుభావుల శతజయంతి ఉత్సవాలను జరుపుకుంటున్నాం. స్వర్గీయ నందమూరి తారక రామారావు, ఘంటసాల వెంకటేశ్వరరావు, ప్రముఖ శాస్త్రవేత్త యలవర్తి నాయుడమ్మ. అలాగే ఈ ఏడాది అక్కినేని నాగేశ్వరరావు శతజయంతి ఉత్సవాలు కూడా ప్రారంభమయ్యాయి. ఉన్నతమైన విలువలు, విద్య, వైద్య, సాంస్కృతిక, సాహితీ, రాజకీయ రంగాలలో సేవలందించిన డాక్టర్ కాసరనేని సదాశివరావు కూడా ఈ కోవకే చెందుతారు. ఆయన శతజయంతి ఉత్సవాలను ఈ నెల 13వ తేదీన జరుపుకుంటున్నారు. ఇందులో ముగ్గురికి సినీ నేపథ్యం ఉంటే.. మిగిలిన ఇద్దరు వైద్య రంగం, శాస్త్రరంగంలో పేరు ప్రతిష్టలు గడించారు. ఇలాంటి ఘనత తెలుగునేలపై కొందరికే సొంతం.

డాక్టర్ కాసరనేని ఆరు దశాబ్దాల పాటు ప్రజలతో మమేకమై తన జీవన పయనాన్ని సాగించారు. పేదల డాక్టర్‌గా పేరు గడించారు. వృత్తి వైద్యం అయినప్పటికీ.. ప్రవృత్తి సాహితీ, రాజకీయ రంగాలు. మధ్య తరగతి రైతు కుటుంబంలో జన్మించి తన స్వశక్తితో ఎదిగారు. ఆయన 13-10-1923న గుంటూరు జిల్లా తక్కెళ్లపాడు శివారు రామచంద్రపాలెంలో జన్మించారు. తన మేనమామ స్వాతంత్ర్య సమరయోధులు పిన్నమనేని సూరయ్య ప్రోత్సాహంతో వైద్యవృత్తిని ఎంచుకున్నారు. ఆ రోజుల్లో ఎంఎస్ కోర్సులో గోల్డ్ మెడల్ సాధించడం అంత చిన్న విషయమేమీ కాదు. పట్టుదల, కృషి ఉంటే ఏదైనా సాధ్యమవుతుందని కాసరనేని నిరూపించారు. కుటుంబసభ్యులు కూతుళ్లు, కొడుకులు, కోడళ్లు, అల్లుళ్లు, మనవలు, మనవరాళ్లు అందరూ వైద్యులు కావడం అనేది అరుదుగా ఉంటుంది. బహుశా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఏ కుటుంబంలో ఇంతమంది డాక్టర్లు ఉండరు.

గుంటూరులో 1951లో ప్రజా వైద్యశాలను స్థాపించారు. అది పేరుకు మాత్రమే ప్రజా వైద్యశాల కాదు.. ఆచరణలో కూడా ప్రజల వైద్యశాలగా స్థిరపడింది. గ్రామీణ పేద ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని కొంతమంది వైద్యులు వివిధ రూపాల్లో దోచుకునే రోజులవి. ఆ పరిస్థితుల్లో గ్రామీణ పేదల కష్టాన్ని దగ్గర చూసిన నేపథ్యంలో వారికి ఉచిత వైద్యాన్ని అందించాలని నిర్ణయించుకున్నారు. జీవితాంతం ఆచరించి చూపారు. ప్రజా వైద్యశాల ప్రభుత్వ వైద్యశాలను మరిపించేది. నిరుపేదలైతే మందులు కూడా ఉచితంగా ఇచ్చేవారు. నిరక్షరాస్యులు, అమాయకులు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చే రోగుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపేవారు. ఆయనకు ధనిక, పేద అనే తారతమ్యం లేదు. వైద్య పరీక్షలు నిర్ధారించేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం లేని రోజుల్లో రోగ నిర్ధారణ చేయడంలో ఆయనకు ఎవరూ సాటిరారు. విద్యుత్ సౌకర్యం లేకపోయినా లాంతర్ల వెలుతురులో శస్త్ర చికిత్సలు చేసిన సందర్భాలు కూడా ఉన్నాయి. రోగుల కుటుంబాలతో మమేకమై.. వారి కుటుంబ సభ్యుల్లో ఒకరిగా ప్రేమను, అప్యాయతను పంచారు. సదాశివరావు రోగులపట్ల చూపిస్తున్న వాత్సల్యమే సగం రోగాలను నయం చేసేది.

అనేకమంది యువ వైద్యులను ప్రోత్సహించి వారికి తగిన సలహాలు, సూచనలు ఇచ్చేవారు. నూతన ఆసుపత్రిని ప్రారంభించే క్రమంలో అనేక ఆసుపత్రులను తన చేతుల మీదుగా ప్రారంభించారు. దీనికి కారణం ఆయన హస్త వాసిపై ఉన్న నమ్మకమే. రాష్ట్రంలో ఎక్కువ ఆసుపత్రులు ప్రారంభించిన ఘనత ఆయనకే దక్కుతుంది. వైద్య రంగాన్ని వ్యాపార దృష్టితో కాకుండా మానవతా దృక్పథంతో చూడాలని ఎప్పుడూ ఆయన చెబుతుండేవారు. ఈ తరం వైద్యులు ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుంటే సమాజంలో విలువలు, విశ్వసనీయత పెరుగుతాయి.




డాక్టర్ సదాశివరావు స్ఫూర్తిరూపి, బహుముఖ ప్రజ్ఞా శాలి. ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేసేవారు. క్రమశిక్షణ, విషయ పరిజ్ఞానం, సమయస్ఫూర్తి, ఏకాగ్రత ఆయనలో ఉన్నాయి. ఆయన ఒక వ్యక్తి కాదు.. ఒక వ్యవస్థ. అన్నింటికంటే సహృదయత, జాలి, దయ, దాతృత్వ స్ఫూర్తి ఆయనను ఉన్నత శిఖరాలపై నిలిపాయి. చదువు, సంధ్యలపై ఆయనకున్న అపారమైన ఆసక్తి విద్యాసంస్థల అభివృద్ధికి బాటలు వేసేలా చేశాయి. చదువు లక్ష్యం సంపాదన కోసం కాదు.. విద్య వివేకాన్ని, సృజనాత్మకతను, సంస్కారాన్ని అందించాలని తపించేవారు. విద్యార్థి దశ నుంచే గ్రామీణ పేదలకు విద్యను అందించాలనే తపన ఆయనలో ఉండేది. విద్యార్థినీ, విద్యార్థుల వసతి గృహాలకు తనవంతు సాయం అందించారు. పాటిబండ్ల సీతారామయ్య హైస్కూల్ అధ్యక్ష బాధ్యతలు నిర్వర్తించి దానిని కార్పోరేట్ పాఠశాలలను తలదన్నేలా తీర్చిదిద్దారు. సుదీర్ఘకాలం జేకేసీ కళాశాల పాలకవర్గంలో వివిధ హోదాల్లో పనిచేశారు. తన దార్శనికత, ముందుచూపుతో రాష్ట్రంలోనే అత్యుత్తమ కళాశాలగా తీర్చిదిద్దారు. సాంకేతిక విద్య అవసరాన్ని, ప్రాధాన్యతను గుర్తించి ఆర్.వి.ఆర్ అండ్ జేసీ ఇంజనీరింగ్ కాలేజీ స్థాపనలో, పాలకవర్గంలో పనిచేశారు. విద్యార్థుల ప్రతిభను వెలికితీసి దేశంలోనే ప్రముఖ విద్యాసంస్థగా తీర్చిదిద్దారు. ఆయన సతీమణి జయప్రదాంబ పేరుతో ఒక కళాశాలను కూడా నెలకొల్పారు. స్వాతంత్ర్య సమరయోధులు కొండా వెంకటప్పయ్య పంతులు స్థాపించిన శారద నికేతన్ కు సదాశివరావు దంపతులు వివిధ రూపాల్లో తమ సేవలను అందించారు. ఒక జాతిని సామాజికంగా, ఆర్థికంగా నడిపించే శక్తి విద్య, విజ్ఞానానికి, నైపుణ్యానికి మాత్రమే ఉందని ఆయన ప్రగాఢ విశ్వాసం. విద్యా బోధనలో, విద్యా ప్రమాణాలలో ఎక్కడా రాజీపడేవారు కాదు.

చదువుకున్నవారు రాజకీయాల్లోకి రావాలని బలంగా నమ్మేవారు. ఆనాటి కేంద్ర కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న నియంతృత్వ పోకడలను తీవ్రంగా వ్యతిరేకించారు. ముఖ్యంగా ఎమర్జెన్సీ సమయంలో అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ పాలనను నిరసించారు. రైతు సమస్యలపై పోరాడుతున్న ఆచార్య ఎన్జీ రంగా అంటే ఎనలేని అభిమానం. 1977లో జనతాపార్టీ అభ్యర్థిగా కేంద్రమంత్రి కొత్త రఘురామయ్యపై గుంటూరు పార్లమెంట్ నుంచి సదాశివరావు పోటీ చేశారు. అనంతరం తన రాజకీయ గురువైన ఎన్జీ రంగాపై కూడా పోటీ చేశారు. పోటీదార్లను శత్రువులుగా కాకుండా ప్రత్యర్థులుగా చూసే స్వభావం కలిగిన సంస్కారవంతుడు సదాశివరావు. స్వర్గీయ నందమూరి తారక రామారావు పిలుపు మేరకు 1985లో పెదకూరపాడు నుంచి పోటీ చేసి శాసనసభ్యుడిగా ఎన్నికయ్యారు. ఒక మహానటుడిగా, నాయకుడిగా ఉన్న ఎన్టీఆర్ పట్ల అపారమైన గౌరవం, అభిమానం ఆయనకు ఉన్నాయి. చివర వరకు తెలుగుదేశం పార్టీలోనే కొనసాగారు. చంద్రబాబు విజన్‌ను ఆయన అనేక సందర్భాల్లో ప్రశంసించారు. నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారు. రైతుల కోసం అనేక లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు చేపట్టారు. 1992లో తెలుగుదేశం పార్టీ ఎన్నికల ఓటమిపై ఎన్టీఆర్ సమీక్ష నిర్వహించారు. ఆ సందర్భంలో తన అభిప్రాయాలను నిర్మొహమాటంగా ఎన్టీఆర్ ముందుంచారు. ప్రజలు మిమ్మల్ని ముఖ్యమంత్రిగా చూడాలనుకుంటున్నారు, సినీ యాక్టర్‌గా కాదని ఆయన సమక్షంలో తన అభిప్రాయం చెప్పారు. ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా జరిగే మహానాడు కార్యక్రమాన్ని వేసవిలో కాకుండా నిర్వహిస్తే బాగుంటుందని సూచించారు. ఆయన సూచనలను ఎన్టీఆర్ చిరునవ్వుతో స్వీకరించారు.

సాహిత్యం పట్ల ఆయనకు ఎనలేని మక్కువ. దీంతో తెలుగు సాహిత్యాన్ని ఔపాసన పట్టారు. బలమైన వర్తమానం, ఆశావహ దృక్పథంతో అనేక మంది కవులు, సాహితీవేత్తలను ఒక వేదికపైకి తీసుకువచ్చారు. ప్రతి సందర్భంలోనూ ప్రజల ఆలోచనలతో మమేకమవుతూ, వారి ఊహలకు, ఉద్వేగాలకు, అనుభూతులకు, అనుభవాలకు అద్దం పడుతూ ముందుకు నడిచారు. సాహితీ జగత్తులో నూతన వ్యవస్థ నిర్మాణం కోసం కృషిచేశారు. గుర్రం జాషువాతో కలిసి సాహితీవేత్తలతో సదస్సులు నిర్వహించారు. ఈ సాహితీ సదస్సుల్లో తుమ్మల సీతారామమూర్తి, దివాకర్ల వెంకటావధాని, వానమామలై వరదాచార్యులు, ఉత్పల సత్యనారాయణ, కాళోజీ నారాయణరావు, ఏటుకూరి వెంకటనరసయ్య, సి.నారాయణ రెడ్డి, నాయని కృష్ణకుమారి, బి.వి. నరసింహారావు, బుర్రకథలో ప్రసిద్ధులు షేక్ నాజర్, మరుపూడి కోదండరామిరెడ్డి, పుట్టపర్తి నారాయణాచార్యులు, రాజన్న కవి, రామలక్ష్మి ఆరుద్ర, మాధవరాయ శర్మ, జంధ్యాల పాపయ్యశాస్త్రి, నాగళ్ల గుళ్ల ప్రసాదరావు, బేతవోలు రామబ్రహ్మం, ప్రసాదరాయ కులపతి లాంటి సాహితీ దిగ్గజాలు పాల్గొనేవారు.

తెలుగుదనానికి ఆయన నిలువెత్తు నిదర్శనం, మహోన్నత మానవత్వం, సమోన్నత వ్యక్తిత్వం. ఆయన పంచె కట్టినా, సూటుబూటు వేసినా ఎన్టీఆర్ గుర్తుకువస్తారు. ఆనాటి సమాజంలో విలువలు, విశ్వసనీయతకు ప్రతిరూపంగా నిలిచారు. నీతి, నిజాయతీలే ఊపిరిగా శ్వాసించి, ధ్యాసించి అమరుడైన డాక్టర్ కాసరనేనికి ఘనంగా శతవసంతాల నీరాజనాలు అర్పిద్దాం. తెలుగుజాతి ఉన్నంతకాలం చరిత్రపుటల్లో, జనహృదయాల్లో ఆయన చిరస్మరణీయులే. ఆయన కీర్తి అజరామరం. సదాశివరావు జీవితం భావితరాలకు స్ఫూర్తిదాయకం కావాలి.

(డాక్టర్ కాసరనేని సదాశివరావు శతజయంతి ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక వ్యాసం)



మన్నవ సుబ్బారావు

## చంద్రబాబుతోనే మహిళా సంక్షేమం సాధ్యం: కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి



నెల్లూరు చైతన్యరథం: చంద్రబాబుతోనే మహిళా సంక్షేమం సాధ్యమని, ప్రతీ మహిళా తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకోవాలని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పిలుపునిచ్చారు. చంద్రబాబుకు మద్దతుగా గురువారం రాత్రి ఆయన నెల్లూరు 38వ వార్డులోని శోధన్ నగర్‌లో ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, మాజీ మేయర్ నందిమండలం భానుశ్రీ, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తదితర ముఖ్య నేతల అధ్వర్యంలో సంఘీభావ కార్యక్రమం నిర్వహించారు. ఈ సదస్సుకు స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ రాజకీయ కక్ష సాధింపు కోసమే చంద్రబాబును అరెస్టు చేశారన్నారు. ముఖ్యంగా మహిళా లోకం చంద్రబాబుకు అండగా ఉంటున్నారని పేర్కొన్నారు. 2024 వచ్చే ఎన్నికల్లో టీడీపీని ప్రభుత్వం మహిళలకు అనేక రకాల సంక్షేమ కార్యక్రమాలు చంద్రబాబు అమలు చేయనున్నారని తెలిపారు. ప్రతీ మహిళకు నెలకు 1500వందలు, తల్లికి వందనం పేరుతో చదువుకునే ప్రతీ బిడ్డకూ ఏడాదికి 15వేలు, ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యాలు అమలవుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంఛార్జీ అల్లాబక్షు, ఒంటేరు శ్రీనివాస రావు, అనిల్ కుమార్, రియాజ్, బషీర్, వేలూరు కేశవ చౌదరి, మదార్, గౌస్ మొహిద్దీన్, కరీముల్లా, షైను, దుర్గా ప్రసాద్, షేక్ కరీముల్లా, కంసాని మల్లికార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి రాజ్యమేలుతోంది..!

- టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్



రాజమహేంద్రవరం (చైతన్యరథం): నిజాయితీని నిర్బంధించి అవినీతి రాజ్యమేలుతోందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్ ధ్వజమెత్తారు. స్థానిక 38వ డివిజన్లో గురువారం సాయంత్రం బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బుడ్డిగ గోపాలకృష్ణ, బీసి సెల్ నగర అధ్యక్షుడు బుడ్డిగ రవి డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఇంటింటికి తెలుగుదేశం - బాబుతో నేను కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. జగన్ ప్రభుత్వం రాష్ట్రంలో అక్రమ కేసులు బనాయించి ప్రజల్ని భయభ్రాంతులకు గురి చేస్తోందన్నారు. ఉద్యోగులకు ఉద్యోగ భద్రత లేకుండా చేశారన్నారు. యువత ఉపాధి కోసం పరిశ్రమలు ఏర్పాటు చేయకపోగా ఉన్న పరిశ్రమలను తరిమికొడుతున్నారన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్‌లో ఎలాంటి అవినీతి జరగకున్నప్పటికి రాజకీయంగా అణగదొక్కాలనే దురుద్దేశంతో చంద్రబాబుపై అన్యాయంగా అక్రమ కేసులు పెట్టారన్నారు.

## చంద్రబాబు అక్రమ అరెస్టుపై యర్రగొండపాలెంలో ఇంటింటి ప్రచారం

- పాల్గొన్న గూడూరి ఎరిక్షన్ బాబు



యర్రగొండపాలెం (చైతన్యరథం): టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్టుకు నిరసనగా పార్టీ శ్రేణులు నిర్విరామంగా చేపట్టిన రిలే దీక్షలు విజయవంతం కావడంతో అధిష్ఠానం కొత్త కార్యక్రమాన్ని రూపొందించింది. 'బాబుతో నేను' పేరుతో మరింత విస్తృతంగా ప్రజల్లోకి వెళ్లాలని పిలుపునిచ్చింది. పార్టీ అధిష్ఠానం ఇచ్చిన పిలుపు మేరకు 'బాబుతో నేను' కార్యక్రమం కొనసాగుతుంది. టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఇందులో భాగస్వాములయ్యారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను అందించారు. చంద్రబాబు అరెస్టును, వైసీపీ సర్కారు కుట్రను ప్రజలకు తెలియజేశారు. పలుచోట్ల నిరసన కార్యక్రమాలు కూడా చేపట్టారు. నియోజకవర్గంలోని పుల్లల చెరువు మండలం కవలకుంట్ల గ్రామంలో బాబుతో నేను మరియు రచ్చ బండ కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ ఇన్-చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. డోర్ టు డోర్ వెళ్లి చంద్రబాబు అక్రమ అరెస్టును ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పులల చెరువు మండల టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సిఐడి జగన్మోహన్ రెడ్డి "జేబు సంస్థలా" పని చేస్తుంది

## - మాజీ మంత్రి దేవినేని ఉమా



**మైలవరం (చైతన్యరథం) :** జగన్మోహన్‌రెడ్డి జేబు సంస్థలా సీఐడీ పని చేస్తుందని, ఎటువంటి ఆధారాలు లేని సిల్క్ డెవలప్మెంట్ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడును అక్రమంగా ఇరికించి పైశాచిక ఆనందం పొందుతున్నారని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మండిపడ్డారు. చంద్రబాబు అరెస్టుకు నిరసనగా గురువారం ఎన్టీఆర్ జిల్లా విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలో చేపట్టిన రిలే నిరాహార దీక్షకు ఆయన సంఘీభావం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... నాడు రాష్ట్రంలోని యువతకు నైపుణ్యాభివృద్ధిని పెంపొందించేందుకు ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్మ మెంట్ సెంటర్ల ద్వారా లక్షల మందికి శిక్షణ కల్పించడం జరిగిందని, నాడు శిక్షణ పొందిన వారిలో 75 వేల మందికి ఉన్నతస్థాయిలో ఉద్యోగాలు లభించాయని తెలిపారు. యువతకు ఉపయోగపడే కార్యక్రమం చేపట్టినా అందులో వైసీపీ నేతలకు స్కామ్ కన్పించడం దారుణమన్నారు. సిల్క్ కేసులో మొదట రూ.3 వేల కోట్ల అవినీతి అని ప్రచారం చేసిన వైసీపీ ప్రభుత్వం అనంతరం రూ. 270 కోట్లు అంటూ మాట మార్చడమే కాకుండా ముచ్చటగా మూడోసారి రూ.27 కోట్లు మాత్రమే అవినీతి జరిగిందని కోర్టుకు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. పార్టీకి కార్యకర్తలు సభ్యత్వ నమోదు ద్వారా పార్టీ అకౌంట్ కు వచ్చిన డబ్బులను కూడా అవినీతి అని చెప్పడం దారుణమన్నారు. ప్రజల సొమ్ము దుర్వినియోగం కాకుండా భారతదేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయని విధంగా తక్కువ ఖర్చుతో ఏపీలో ఫైబర్ నెట్ ప్రాజెక్ట్ ను చంద్రబాబు అమలు చేశారని, కేవలం తక్కువ ఖర్చుతో ఫైబర్ గ్రిడ్ ప్రాజెక్ట్ పూర్తిచేయడమే గాక, దేశంలోనే మొదటిసారి చంద్రబాబు డీడబ్ల్యూడీఎమ్ అనే అడ్వాన్స్ టెక్నాలజీ ఉపయోగించి, 24వేల కిలోమీటర్ల ఫైబర్ నెట్ ఆప్టిక్ కేబుల్ పూర్తి చేశారని అన్నారు. ఫైబర్ నెట్ ప్రాజెక్ట్‌లో భాగంగా మిగతా రాష్ట్రాల కంటే తక్కువ ఖర్చుతో అమలుచేయడమే గాక, అడ్వాన్స్ టెక్నాలజీని అందుబాటులోకి తీసుకొచ్చిన ఘనత చంద్రబాబుదేనన్నారు. చంద్రబాబు నాయుడి దూరదృష్టి, ఆలోచనను మెచ్చుకున్న కేంద్రం... భారత్ నెట్ ప్రాజెక్ట్ అమలు ఎలా చేయాలో ఏపీని చూసి నేర్చుకోవాలని ఇతర రాష్ట్రాలకు సూచించారని దేవినేని ఉమా తెలిపారు. దేశం గర్వించేలా చంద్రబాబు అమలు చేసిన ఫైబర్ నెట్ ప్రాజెక్ట్ లో తప్పు జరిగిందని సజ్జల రామకృష్ణారెడ్డి, అవినీతి వైసీపీ ప్రభుత్వం బురదజల్లుతుందని, అంగళ్లు కేసులో మా అందరికీ బెయిల్ వచ్చింది... కానీ చంద్రబాబుని %ూ%1 ముద్దాయిగా పెట్టి వాయిదాలపై వాయిదాలు బెయిల్ పిటీషన్ సీఐడీ వాళ్లు నడిపిస్తున్నారని అన్నారు. బాబుతో నేను అనే కార్యక్రమం, బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ సర్టిఫికేట్ ప్రతి క్లస్టర్ యూనిట్ బూతు లెవెల్ ప్రతి ఇంటికి చేరవేస్తాం తెలుగుదేశం పార్టీ సానుభూతి పరుల ఓట్లు తీసివేయడానికి వైసీపీ నాయకులు గ్రామాలలో తిరుగుతూ ఈ దుర్మార్గపు ప్రభుత్వం కార్యక్రమాలు చేస్తుందని వీటిని కట్టడి చేయాలని దేవినేని ఉమా కార్యకర్తలకు సూచించారు.

## చంద్రబాబుకు మద్దతుగా విజయవాడలో కరపత్రాల పంపిణీ

**విజయవాడ (చైతన్యరథం):** నాలుగు దశాబ్దాల చంద్రబాబు రాజకీయ జీవితంలో చూడని చీకటి రోజులు నేడు చూడాల్సి రావడం బాధాకరంగా ఉందని, మచ్చలేని నాయకుడిపై బురదచల్లి రాజకీయ ప్రయోజనం కాపాడుకోవడం కోసమే జగన్ ప్రభుత్వంపై తప్పుడు అధారాలతో జైలులో పెట్టించిందని విజయవాడలో టీడీపీ నేతలు వ్యాఖ్యానించారు. గురువారం మీతోనే మేము.. దేనికైనా కరపత్రాలను 64వ డివిజన్ పరిధిలోని ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు.

అరాచక ప్రభుత్వం కక్షపూరితంగా చంద్రబాబును అరెస్టు చేయడాన్ని ఖండిస్తూ సిల్క్ డెవలప్మెంట్ కేసులోని వాస్తవాలను ప్రజలకు తెలియజేస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం చంద్రబాబుకు మద్దతుగా మిస్డ్ కాల్ ఇప్పించారని అన్నారు. విజయవాడలోని ప్రజాశక్తి నగర్ లోని ఇంటింటికి ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో టీఎన్టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పరుచూరి ప్రసాద్, 64 డివిజన్ ఇన్‌ఛార్జ్ పలగాని శివ, ఎన్టీఆర్ జిల్లా నాయీ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు, సూరవరపు నాగరాజు, డివిజన్ తెలుగు మహిళా అధ్యక్షురాలు తేళ్ల భవాని కంకణాల బాబు, కోరాడ రమణ, ఇప్పిలి మణి, గోల్డ్ షాప్ రాజేష్, తదితరులు పాల్గొన్నారు.



## ఇళ్ళు కోల్పోయిన వారికి నష్టపరిహారం ఇచ్చి పనులు చేపట్టాలి



- డోన్ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి

**డోన్ (చైతన్యరథం):** ప్యాపిలి మండలం, బురుగుల గ్రామంలో బైపాస్ రోడ్డు కట్టింగ్ లో కోల్పోయే వారికి నష్టపరిహారం ఇచ్చిన తరువాతనే పనులు మొదలు పెట్టాలని డోన్ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి అన్నారు.ఆయన రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యదర్శి వై.నాగేశ్వరావు యాదవ్, మాజీ ఎంపిపి అర్.ఈ.రాఘవేంద్ర టీడీపీ నాయకులతో కలసి బురుగుల గ్రామంలో రోడ్డు కట్టింగ్ అయ్యే ప్రాంతాన్ని సందర్శించి గ్రామంలో రోడ్డు పై బైటాయించి నిరసన చేశారు. ఈ సందర్భంగా ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి మాట్లాడుతూ... బైపాస్ రోడ్డు రాచర్ల గ్రామం నుండి బురుగుల గ్రామం మీదుగా వేస్తున్నా బైపాస్ రోడ్డు ప్రజలకు ఇబ్బంది కాకుండా బైపాస్ రోడ్డు గ్రామం బయట వెళ్ళే విధంగా వేయాలని అన్నారు. తప్పని సరిగా బురుగుల గ్రామం ఊరిలోనుండే వెయవలసి వస్తే 74 ఇళ్ళు కోల్పోతారని , ఆ 74 కుటుంబాలు రోడ్డున పడకుండా తప్పని సరిగా వారికి నష్టపరిహారం ఇచ్చిన తరువాతనే పనులు మొదలు పెట్టాలని తెలుగుదేశంపార్టీ తరుపున మేము డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ బైపాస్ రోడ్డు కేవలం కాంట్రాక్టర్లకు ,జెన్కోషర్ల అదాయాల కోసమే తప్పా ప్రజల కొరకు కాదనీ , అవసరమైన చోట వేయకుండా అనవసరమైన చోట వేస్తున్నారని ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు.. హేమంత్ రెడ్డి, వెంకటరాముడు, గంగరాజు యాదవ్, సూర్యప్రకాష్ రెడ్డి, ఓబులరాజు తదితరులు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా టిడిపి బీసీ సెల్ అధికార ప్రతినిధి రాంమోహన్ యాదవ్, ప్యాపిలి మండలం టిడిపి అధ్యక్షులు గండికోట రామసుబ్బయ్య, ప్యాపిలి మండలం టిడిపి ప్రధాన కార్యదర్శి మెట్టుపల్లె సుదర్శన్, క్రిష్టయ్య, డోన్ నియోజకవర్గ టిడిపి తెలుగుయువత అధ్యక్షులు కుమ్మరి సుధాకర్,రమేశ్వరరెడ్డి,కొలుపల్లె శివారెడ్డి, మండలం తెలుగుయువత అధ్యక్షులు కోదండరామయ్య, నియోజకవర్గ టిడిపి ఐటిడిపి ఉపాధ్యక్షులు సురేంద్ర చౌదరి, శ్రీరాములు,లాల్ రెడ్డి,క్రిష్టారెడ్డి, శ్రీరాములు, కాంతారావు, ఐటిడిపి వినయ్ చౌదరి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ వేంకటేష్ చౌదరి,శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా బాబుతోనేను రచ్చబండ కార్యక్రమం చేపట్టారు.

## దిగజారుడు రాజకీయానికి నిదర్శనం వైసీపీ

- అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేయ్యడం దుర్మార్గమైన చర్య
- చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు వస్తారు
- రచ్చబండ కార్యక్రమంలో మాజీ మంత్రి కిడారి శ్రావణ్‌కుమార్



**అరకు (చైతన్యరథం) :** వైసీపీ పార్టీ దిగజారుడు రాజకీయానికి నిదర్శనం చంద్రబాబు నాయుడు అరెస్టు, అక్రమ అరెస్టు ను ప్రజలకు తెలియజేస్తూ చంద్ర బాబు కడిగిన ముత్యంలా బయటకు వస్తారని రచ్చబండ కార్యక్రమంలో మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. నియోజకవర్గం డుంబ్రీగూడ మండలం కురిడి పంచాయతీలో టీడీపీ అరకు నియోజకవర్గం ఇంచార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా టీడీపీ నాయకులు కార్యకర్తలతో కలిసి అక్రమ అరెస్ట్ కోసం ప్రజలకు తెలియజేస్తూ ఇంటింటికీ తిరిగి రచ్చబండ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి ఇవి చీకటి రోజులని ఆంధ్ర ప్రదేశ్ చరిత్ర లో అత్యధిక కాలం ముఖ్యమంత్రిగా పని చేసిన చంద్రబాబు నాయుడుని అక్రమ కేసులు బనాయించి అరెస్ట్ చెయ్యడం దారుణమన్నారు. తెలుగు ప్రజల యొక్క ఉనికిని ప్రపంచానికి చాటి చెప్పిన చంద్రబాబుపై ఆధారాలు లేని కేసులు బనాయించి అరెస్ట్ చెయ్యడం దుర్మార్గమైన చర్య. ఇది ప్రపంచంలో ఉన్న ప్రతి తెలుగు వారికి జరిగిన అవమానమని టీడీపీకి ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్చుకోలేక ఆసహనంతో ఈ వైసీపీ జగన్ ప్రభుత్వం విధంగా అరెస్ట్ చెయ్యడం పిరికిపంద చర్యనని ఎవరెన్ని కుట్రలు చేసినా చంద్ర బాబు కడిగిన ముత్యంలా అక్రమ అరెస్టును చేదించుకొని వస్తారని చంద్రబాబు మీద నింద వెయ్యడం సూర్యుని వెలుగుకి చెయ్యి అడ్డు పెట్టడమే అంటూ తీవ్రంగా దుయ్యబట్టారు. ఈ దుర్మార్గపు ప్రభుత్వం తెలుగు ప్రజలకు బేషరతుగా క్షమాపణలు చెప్పి, చంద్రబాబుని వెంటనే విడుదల చేయాలని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ డిమాండ్ చేశారు.

## అసాంఘిక కార్యక్రమాలకు బిగ్‌బాస్ రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

- ఆధారాలతో బయటపెట్టిన ప్రొద్దుటూరు టీడీపీ ఇన్చార్జ్ డా.జీ.వి ప్రవీణ్ కుమార్ రెడ్డి




**ప్రొద్దుటూరు (చైతన్యరథం):** నియోజకవర్గంలో జరుగుతున్న అసాంఘిక కార్యక్రమాలకు 100% బిగ్ బాస్ ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్ రెడ్డేనని, ప్రొద్దుటూరు టిడిపి ఇన్చార్జ్ డా.జీ.వి ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధారాలతో బయటపెట్టారు. నేను కాణిపాకం , మంత్రాలయం ఎక్కడైనా వచ్చి 'ప్రమాణం చేయడానికి సిద్ధం' అని అన్నారు. శివాలయం సర్కిల్‌లో ప్రజల ముందు బహిరంగ చర్చకు నేను సిద్ధం నువ్వు సిద్ధమా రాచమల్లు అని ప్రవీణ్ కుమార్‌రెడ్డి ప్రశ్నించారు. ఏఎస్పీ కార్యాలయానికి వచ్చినా బహిరంగ చర్చలకు సిద్ధం. ఏపీకి సీఎం జగన్, మాకు సీఎం ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి అని ప్రముఖ క్రికెట్ బుకి మీ పక్కన కూర్చొని మాట్లాడలేదా అని ప్రశ్నించారు. 2020లో ఏఎస్పీ చక్రవర్తి ఉన్నప్పుడు జరిగిన సంఘటన గుర్తు లేదా.. 2020లో ఎఫ్ఐఆర్ లో ఉన్న 23 మంది వద్ద ఏడు లక్షలు తీసుకున్న విషయం నిజం కాదా అని ప్రశ్నించారు. పోలీసులు ఒక్క రూపాయి తగ్గించరు అని మీ సొంత అనుచరుల దగ్గర డబ్బులు వసూలు చేసింది నిజం కాదా అని అడిగారు. మరో మారు నా కుటుంబం పైన వ్యక్తిగత ఆరోపణలు చేస్తే ఆరు నెలలుగా మీ కుటుంబంలో జరిగిన ప్రతి విషయాన్ని మీడియా ముందు ప్రవేశపెడతానని హెచ్చరించారు. గత నాలుగు సంవత్సరాలుగా అసాంఘిక కార్యక్రమాలకు బాసుగా ఉండి ఎన్నికల సమయం సమీపిస్తున్న తరుణంలో అసాంఘిక కార్యక్రమాలపై ఉక్కు పాదం మోపుతానని చెప్పడం రాచమల్లు రాజకీయాలకు నిదర్శనమన్నారు. రసపుత్ర రజిని అరెస్టుకు ముందు రెండు రోజులు ముందు మీరు ఎన్నిసార్లు ఫోన్ చేశారో కాల్ డేటా ప్రజలకు చూపించాలన్నారు. స్వతంత్ర సమరయోధుని కుటుంబం అని చెప్పే నీవు మీ పార్టీలో ఉన్న మీ సొంత అనుచరులకు ఎంతవరకు స్వాతంత్రం ఇచ్చావో చెప్పాలా అని ప్రవీణ్ కుమార్‌రెడ్డి ఆరోపించారు.

## చంద్రబాబు అరెస్టులో శునకానందం పొందుతున్న వైసీపీ నేతలు



**- గుంటూరులో కరపత్రాల పంపిణీలో మండిపడ్డ కోవెలమూడి రవీంద్ర**

గుంటూరు (చైతన్యరథం): టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడును చేయని తప్పుకు జైల్లో పెట్టి వైసీపీ నేతలు శునాకానందం పొందుతున్నారని, అక్రమ కేసుల్లో ఇరికించి ఇబ్బందులకు గురి చేస్తున్నారని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నేత కోవెలమూడి రవీంద్ర వ్యాఖ్యానించారు. చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ సిల్క్ డెవలప్మెంట్ లోని వాస్తవాలను ప్రజలకు తెలియజేస్తూ రూపొందించిన కరపత్రాలను ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు. నగరంలోని 31వ డివిజన్ అధ్యక్షులు దాసరి రమణ, కార్పొరేటర్ అధ్యక్షురాలు దాసరి జ్యోతి నేతృత్వంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టి కోర్టుల చుట్టూ తిప్పుతున్నారని, ఇది కక్ష సాధింపు కాక మరేంటని? కోవెలమూడి ప్రశ్నించారు. ఎన్ని కక్ష పూరిత చర్యలకు పాల్పడిన ప్రజలు జగన్‌రెడ్డిని నమ్మే పరిస్థితి లేదని, వైసీపీని బంగళాఖాతంలో కలిపేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు.

ఈ కార్యక్రమంలో సింహాద్రి కనకాచారి, గొర్రెల శ్రీనివాస్ రావు, కిషోర్, నసీదా, నిర్మల, లావణ్య, శకుంతల, శ్రీరాములు, తాళ్ల వెంకటేష్ యాదవ్, గంటా మౌలిక, కారంగి అనిల్, ఈరంటి వర ప్రసాద్, వేములపల్లి శ్రీరామ్ ప్రసాద్, ముత్తినేని రాజేష్, పేరం అనిత తదితరులు పాల్గొన్నారు.

# రైతు కంట కన్నీరు... సమాజానికి శాపం

**- ఈ గుడ్డి ప్రభుత్వంలో... ఎమ్మెల్యేలు కళ్లకు గంతలు కట్టుకున్నారా**

**- 9గంటల ఉచిత విద్యుత్ అని.. ఇప్పుడు 4గంటలు కూడా ఇవ్వడం లేదు**

**- విద్యుత్ కోతలపై నిప్పులు చెరిగిన మాజీ మంత్రి పరిటాల సునీత**



కనగానపల్లి (చైతన్యరథం): లక్షల రూపాయలు పెట్టుబడులు పెట్టి సాగు చేసిన పంటలు విద్యుత్ కోతలతో నిలువునా దెబ్బతింటున్నాయని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. పంటలు ఎండుతున్న తీరు చూసి రైతులు కన్నీరు పెట్టుకుంటుంటే ఈ గుడ్డి ప్రభుత్వానికి కనిపించడం లేదా అని ఆమె నిలదీశారు. శ్రీసత్యసాయి జిల్లా కనగానపల్లి మండల వ్యాప్తంగా గత రెండు నెలలుగా విద్యుత్ కోతలతో పంటలు తీవ్రంగా దెబ్బతింటున్నాయి. ఈ విషయంపై పరిటాల సునీత క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తూ రైతుల ఇబ్బందులు తెలుసుకుంటున్నారు. ఇందులో భాగంగా కనగానపల్లి మండలం నరసంపల్లి పంచాయతీలోని గుడివాండ్లపల్లి, సోమరవాండ్ల పల్లి, నరసంపల్లి గ్రామాల్లో ఆమె పర్యటించారు. రైతులతో నేరుగా మాట్లాడారు. ప్రధానంగా ఈ ప్రాంతంలో చీనీ, అరటి, టమోటా, వరి, వేరు సెనగ తదితర పంటలు సాగు చేస్తున్నారు. విద్యుత్ కోతల కారణంగా ఇప్పటికే వరి పంట ఎండిపోయిందని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. టమోటా, చీనీ పంటలు కీలక దశలో ఉన్నాయని.. ఇలాంటి సమయంలో 9గంటలు కాదు కదా.. కనీసం 3గంటలు కూడా విద్యుత్ అందడంలేదన్నారు. దీంతో బత్తాయి మొక్కల పూత, పిందె రాలిపోతోందని కన్నీరు పెట్టుకున్నారు. ఇప్పటికే పంటలకు లక్షల రూపాయలు పెట్టుబడులు పెట్టామని.. ఇలాంటి పరిస్థితుల్లో పెట్టిన పెట్టుబడి కాదు కదా.. కనీసం ఒక్క రూపాయి కూడా వచ్చే పరిస్థితి లేకుండా పోయిందని మాజీ మంత్రి సునీత దృష్టికి తీసుకెళ్లారు. మరోవైపు విద్యుత్ సరఫరా సరిగా లేక లో ఓల్టేజ్ కారణంగా మోటార్లు, స్టార్టర్లు కాలిపోతున్నాయన్నారు. నరసంపల్లి పంచాయతీలోనే గత నెలలో 35 మోటర్ల వరకు లో వోల్టేజ్ వల్ల కాలిపోయాయని... నిన్న ఒక్కరోజు లో వోల్టేజ్ వల్ల 15 మోటర్ల వరకు కాలిపోయాయన్నారు. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ.. ఎన్నికల ముందు 9గంటల ఉచిత విద్యుత్ అందిస్తామన్న జగన్ రెడ్డి ఇప్పుడు కనీసం 4 గంటలు కూడా అందించడం లేదన్నారు. గతంలో కనీసం 7గంటలు అరకొరగా విద్యుత్ అందేదని.. అయితే ఇప్పుడు అది కూడా అందడం లేదన్నారు. ప్రతి గంటకు రెండు మూడు సార్లు కోతలు విధిస్తుండటంతో మోటార్లు కాలిపోతున్నాయన్నారు. ఒక్క నెలలోనే సుమారు 50మోటార్లు కాలిపోయాయంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. ఇంత జరుగుతున్నా.. రైతులను పరామర్శించడం కానీ.. పొలాలను పరిశీలించే వారు ఒక్కరైనా ఉన్నారా నిలదీశారు. అధికారులు కానీ, ఎమ్మెల్యేలు కానీ పొలాల వైపు చూడలేదన్నారు. సీఎం జగన్ కు రైతుల కన్నీరు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ఓట్లు వేయించుకున్న ఎమ్మెల్యేలు మొద్దు నిద్రపోతున్నారని విమర్శించారు. లక్షల రూపాయలు పంటలు నష్టపోతున్న రైతులకు ఏం సమాధానం చెబుతారన్నారు. అసలే ఈ ఏడాది వర్షాలు లేక జనం అల్లాడిపోతున్నారని.. ఉన్న అరకొర నీటితో పంటలు పండించుకుంటే కనీసం కరెంటు ఇవ్వలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. సీఎం జగన్ కు ఎంత సేపు చంద్రబాబుకి ఎలా బెయిల్ రాకుండా చేయాలన్న దాని మీద ఉన్న ధ్యాస.. రైతులపై లేదన్నారు. ఇప్పటికైనా 9గంటల విద్యుత్ ఇవ్వకపోతే.. ఎస్ఈ కార్యాలయాన్ని ముట్టడించేందుకు సైతం వెనుకాడమన్నారు.

## సామాజిక బస్సు యాత్ర పేరుతో మరో జగన్నాటకం



**- బస్సు యాత్రతో ప్రజల్ని మోసం చేస్తున్నారు**

**- మండిపడ్డ మాజీ మంత్రి కొల్లు రవీంద్ర**

మచిలీపట్నం (చైతన్యరథం): సొంత సామాజిక వర్గానికి న్యాయం చేయలేనివాడు..... సామాజిక బస్సు యాత్ర పేరుతో రోడ్డు ఎక్కడానికి రెడీ అవుతున్నాడని మాజీ మంత్రి కొల్లు రవీంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బస్సు యాత్రపేరుతో ప్రజల్ని మోసం చేయడానికి మరో జగన్నాటకానికి తెర తీశారని అన్నారు. టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా 31వ రోజు మచిలీపట్నం నియోజకవర్గంలో టీడీపీ శ్రేణులు చేపట్టిన బాబుకు తోడుగా ఒక నియంతపై పోరాటం కోసం మేము సైతం అంటూ నిరాహార దీక్షలో కొల్లు రవీంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనార్టీలనే కాకుండా సొంత సామాజిక వర్గాన్ని కూడా జగన్ రెడ్డి నట్టేట ముంచడాని అన్నారు. ఈ రాష్ట్రం కోసం అనునిత్యం పాటుపడే వ్యక్తిని అక్రమ అరెస్టు చేసి పైశాచిక ఆనందం పొందుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం చంద్రబాబు రాజధాని నిర్మాణం చేపడతే... జగన్ మాత్రం తన సొంత ప్రయోజనాల కోసం విలాసాల కోసం వైజాగ్ లో కొండను తొలిచి ఇల్లు నిర్మించుకోవడం దుర్మార్గమన్నారు. పర్యాటక ప్రాంతమైన రుషికొండని బోడిగుండు కొట్టించి ప్రజాధనంతో రూ. 300 కోట్లతో భవనాలు నిర్మించుకున్నారని అన్నారు. జగన్మోహన్ రెడ్డి లా ప్రజల్ని దోచుకుని నందమూరి కుటుంబ సభ్యులు ఎప్పుడు చూడలేదన్నారు. ఎన్ని తప్పుడు కేసులు పెట్టినా అంతిమంగా న్యాయమే గెలుస్తోందని, ఈ కేసుల నుంచి చంద్రబాబుకు కడిగిన ముత్యంలా బయటకు వస్తారని అన్నారు. జగన్ రెడ్డి మరోసారి చిప్పకూడు తినిపించే రోజు దగ్గరలోనే ఉందన్నారు.

## చంద్రబాబు అక్రమ అరెస్టుతో ఆగిన మరో గుండె



చిన్ననందిపాడు (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుతో తీవ్ర మనోవేదనకు గురైన ఓ గుండె ఆగిపోయింది. చిన్ననందిపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మువ్వా సింగారావు చంద్రబాబు అక్రమ అరెస్టు నాటి నుంచి తీవ్ర దిగులు చెందాడు. ప్రతిరోజు టీవీ చూస్తూ బాబుకు బెయిల్ రాకపోవడంతో తీవ్ర కలత చెందాడు. చికిత్స నిమిత్తం కుటుంబ సభ్యులు ఆయన ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఆయన మరణం పట్ల తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబ శివరావు, సంతాపం తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. తెలుగుదేశం పార్టీ మంచి నాయకుడ్ని కోల్పోయిందన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని దేవుని ప్రార్థించారు.

## జగన్ రెడ్డి అక్రమ కేసులకు భయపడేది లేదు

**- ప్రజాక్షేత్రంలోనే తేల్చుకుంటాం**

**- టీడీపీ గుంటూరు నగర అధ్యక్షులు దేగల ప్రభాకర్**



గుంటూరు (చైతన్యరథం): ఓటమి భయంతోనే సీఎం జగన్ వ్యవస్థల్ని అడ్డుపెట్టుకుని చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులతో రాజకీయ కక్ష సాధిస్తున్నారని తెలుగుదేశం పార్టీ గుంటూరు నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్ మండిపడ్డారు. గురువారం అర్బన్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ప్రభాకర్ మాట్లాడారు. స్కిల్ డెవలప్మెంట్, ఇన్నర్ రింగ్ రోడ్, ఫైబర్ గ్రిడ్ అంటూ ఒక దాని తర్వాత మరో కేసు పెడుతున్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇచ్చేందుకు స్కిల్ డెవలప్మెంట్ ఏర్పాటు చేశారు. కానీ జగన్ రాజకీయ కక్షతోనే దాన్ని నిర్వీర్యం చేసి యువతకు ఉపాధి లేకుండా చేశారు. డబ్బు ఎంతో తెలియకుండా, ఎవరి ఖాతాల్లోకి వెళ్లిందో తేలకుండా, చంద్రబాబు తప్పు చేశాడని ఎలా అంటారు? ఇందులో ఎలాంటి అవినీతి జరగకున్నా.. కేవలం రాజకీయ కక్ష, దురాలోచనతోనే అక్రమ కేసులు మోపుతున్నారు. వ్యవస్థల్ని మ్యానేజ్ చేసి చంద్రబాబు నాయుడికి బెయిల్ రాకుండా అడ్డుకుంటున్నారు, దళితుడిని చంపి డోర్ డెలివరి చేసిన వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబుకు బెయిల్ ఇప్పించి బయటకు తెచ్చారు.వైసీపీ పాలనలో నేరస్తులు బయట తిరుగుతున్నారు, నిరపరాధులు చెరసాలలో ఉంటున్నారు, అరాచక పాలనకు కాలం చెల్లింది.జగన్ రెడ్డి చంద్రబాబు నాయుడుపై పెట్టిన అక్రమ కేసుల్లో ఒక్కటి కూడా నిరూపించలేదు.

ఎన్ని కేసులు పెట్టినా భయపడేది లేదు. ప్రజా క్షేత్రంలో తేల్చుకుంటాం. 43 వేల కోట్లు దోచుకుని 10 ఏళ్ల నుంచి జగన్ బెయిల్‌పై తిరుగుతున్నారు. జగన్ లా చంద్రబాబుకి వ్యవస్థల్ని మ్యానేజ్ చేయటం రాదు.జగన్ పరిస్థితి ఎప్పుడు ఎలా ఉంటుందో ఆయనకే తెలియదు. అధికారం కోల్పోతే జైలుకెళ్లడం ఖాయమని తెలిసే, పదేపదే అబద్ధాలు.. అసత్యాలతోప్రజల్ని నమ్మించేందుకు వెంపర్లాడుతున్నాడు. తనపై ఉన్న అవినీతి కేసుల విచారణ తిరిగి న్యాయస్థానాల్లో మొదలైతే చాలు.. జగన్‌కు నిద్రపట్టదు. చంద్రబాబునాయుడు నిజంగా తప్పు చేసి ఉంటే.. స్కిల్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్.. ఫైబర్ నెట్ ప్రాజెక్ట్... ఇన్నర్‌రింగ్ రోడ్ అంశాల్లో నిజంగా అవినీతి జరిగి ఉంటే, జగన్ ఇన్నాళ్లు చంద్రబాబుని, టీడీపీని వదిలేసేవాడా? దాదాపు 11ఏళ్లుగా తనపై ఉన్న కేసుల విచారణకు హాజరు కాకుండా, న్యాయస్థానాలకు కుంటిసాకులు చెప్పి తప్పించుకుంటూ, సిగ్గులేకుండా చంద్రబాబుపై నిందలేస్తున్నావా జగన్ రెడ్డి? జైల్లో పెట్టింది చంద్రబాబు నాయుడిని కాదు, రాష్ట్ర ప్రజల్ని అన్న సంగతి జగన్ గుర్తుంచుకోవాలి.

# కైలాస పర్వతాన్ని సందర్శించిన మోదీ



**ఉత్తరాఖాండ్ :** ప్రధాని నరేంద్ర మోదీ గురువారం ఉదయం ఉత్తరాఖండ్‌లోని పితోర్‌గఢ్‌లోని కైలాష్ వ్యూ పాయింట్ నుంచి ఆది కైలాసాన్ని సందర్శించారు. కైలాస పర్వతం స్పష్టంగా కనిపించే జోలింగ్ కాంగ్ ప్రాంతంలో ఈ వ్యూ పాయింట్ ఉంది. ఇందుకోసం చైనా ఆక్రమించిన టిబెట్‌కు వెళ్లాల్సిన అవసరం ఉండదు. దీనితో పాటు పార్వతీ కుండ్ వద్ద ప్రధాని ప్రార్థనలు చేశారు. ఇక్కడికి 20 కిలోమీటర్ల దూరంలో చైనా సరిహద్దు మొదలవుతుంది. ఉత్తరాఖండ్‌లోని భారత్-చైనా సరిహద్దులో ఉన్న ఆది కైలాస పర్వతాన్ని సందర్శిం చిన దేశానికి తొలి ప్రధాని నరేంద్ర మోదీ కావడం విశేషం. ప్రధానమంత్రి ఆది కైలాస పర్వతం ముందు ధ్యానం కూడా చేశారు. ప్రధాని శివ-శక్తి ఆలయంలో హారతి నిర్వహిం చారు. పార్వతీ కుండ్ వద్ద పూజ సమయంలో ప్రధానమంత్రి డ్రమ్ము వాయించడంతో పాటు శంఖం పూరించారు. అక్కడి నుంచి మోదీ 14000 అడుగుల ఎత్తులో ఉన్న గుంజి గ్రామానికి చేరుకున్నారు. ఇది ఉత్తరాఖండ్‌లోని ధార్చుల నుండి 70 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. ఇక్కడ ఆయన స్థానిక ప్రజలను కలిశారు. ఈ గ్రామం రాబోయే రెండేళ్లలో పెద్ద మతపరమైన నగరమైన శివధామ్‌గా అభివృద్ధి చెందనుంది. ధార్చుల తర్వాత, కైలాష్ వ్యూ పాయింట్, ఓం పర్వతం మరియు ఆది కైలాష్‌లను సందర్శించడానికి వచ్చే భక్తులకు ఇది ముఖ్యమైన విడిదిగా మారనుంది. ఇక్కడ గెస్ట్ హౌస్ లు, హెూటళ్లు నిర్మించనున్నారు. భారతీయ టెలికాం కంపెనీల నెట్‌వర్క్ కూడా అందుబాటులో ఉంటుంది. గుంజి వ్యాస్ లోయలో సురక్షితమైన భూమిలో ఉంది. ఇక్కడ కొండచరియలు విరిగిపడే ప్రమాదం కానీ వరదలు వచ్చే అవకాశం కానీ లేదు. ప్రస్తుతం ఇక్కడ 20 నుంచి 25 కుటుంబాలు మాత్రమే నివసిస్తున్నాయి. ఈ గ్రామం కైలాస యాత్రికుల సౌకర్యానికి అనువుగా ఉంటుంది. ప్రధాని మధ్యాహ్నం అల్మోరాలోని జగేశ్వర్ ధామ్ చేరుకున్నారు. ఇక్కడ శివలింగానికి పూలు, నీళ్లు సమర్పించి స్వామివారికి హారతి ఇచ్చారు. దాదాపు 6200 అడుగుల ఎత్తులో ఉన్న జగేశ్వర్ ధామ్‌లో 224 రాతి దేవాలయాలు ఉన్నాయి. గ్రామీణాభివృద్ధి, రోడ్లు, విద్యుత్, నీటిపారుదల, తాగునీరు, ఉద్యానవనం, విద్య, ఆరోగ్యం మరియు విపత్తు నిర్వహణ వంటి రంగాలకు సంబంధించిన సుమారు రూ. 4200 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను పితోర్‌గఢ్‌లో ప్రధాని ప్రారంభించారు. ప్రధాని పర్యటన వల్ల పర్యాటక రంగం విస్తరిస్తుందని ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి అన్నారు.

## బీహార్ రైలు ప్రమాద బాధితులకు 10 లక్షల పరిహారం

**బుక్సర్:** బీహార్‌లోని బుక్సర్ జిల్లాలో నార్త్‌ఈస్ట్ సూపర్‌ఫాస్ట్ రైలు పట్టాలు తప్పిన ప్రమాదానికి గురైందని తెలిసిన విషయమే. ఆ దుర్ఘటనలో నలుగురు ప్రయాణికులు మృతిచెందారు. మరో 50 మంది గాయపడ్డారు. రైలు ప్రమాద బాధితులకు పది లక్షల నష్టపరిహారాన్ని ఇవ్వనున్నట్లు రైల్వే శాఖ ప్రకటించింది. ఈ ప్రమాద ఘటన పట్ల ఉన్నత స్థాయి విచారణకు ఆదేశించినట్లు రైల్వేశాఖ తెలిపింది. ఈ ప్రమాదం పట్ల బీహార్ సీఎం నితీశ్ కుమార్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో మృతిచెందిన వారిని ఉషా భండారి, ఆకృతి భండారి, అబూ జైద్, నరేంద్రగా గుర్తించారు. ఢిల్లీ నుంచి అస్సాంలోని టిన్‌సుకియా వెళ్తున్న రైలు బుధవారం రాత్రి రఘునాథ్‌పుర్ వద్ద పట్టాలు తప్పింది. ఈస్ట్ సెంట్రల్ రైల్వే శాఖకు చెందిన రెస్క్యూ బృందం ప్రమాద స్థలానికి చేరుకున్నది.



## 3 నెలల చిన్నారికి 31 ధ్రువపత్రాలు

**- శరణ్య సూర్యవన్షికి వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు**




**భోపాల్ :** బిడ్డ పుట్టగానే బర్త్ సర్టిఫికెట్, ఆ తర్వాత ఆధార్ వంటి ఇతరత్రా ధ్రువపత్రాలు సంపాదిం చేందుకు ఎంతగానో కష్ట పడాల్సి వస్తుంది. అయితే మధ్యప్రదేశ్‌లోని ఛింద్‌వాఢా జిల్లాకు చెందిన మూడు నెలల శరణ్య సూర్యవన్షికి 72 రోజుల వ్యవధినే ఏకంగా 31 రకాల ధ్రువపత్రాలు వచ్చాయి. దీంతో ఆ పాప వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించుకొన్నది. ఛందన్‌గావ్‌కు చెందిన కేసరి నందన్ సూర్యవన్షి, ప్రియాంక దంపతులు తమ బిడ్డ పేరిట ఎప్పటికీ గుర్తుండేలా ప్రత్యేకంగా చేయాలనుకొన్నారు. 28 పత్రాలతో ఓ చిన్నారి రికార్డు సృష్టించిందన్న వార్త విని దాన్ని బద్దలు కొట్టాలనుకున్నారు. ఈ క్రమంలో శరణ్య పేరిట ఆధార్, పాన్ కార్డు, పాస్‌పోర్టు, పోస్టాఫీసు ఇలా 31 పత్రాలు సంపాదించారు. దీంతో పాప శరణ్య ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌తోపాటు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకొన్నది.

## కోర్టు అనుమతితో శిశువును చంపాలనుకుంటున్నారా? : సీజేఐ చంద్రచూడ్

**- నేడు తీర్పు ఇవ్వనున్న సుప్రీంకోర్టు**



**న్యూఢిల్లీ:** సుప్రీంకోర్టులో ఇవాళ సీజే డీవై చంద్రచూడ్ ఓ కేసులో సీరియస్ అయ్యారు. 26 వారాల ప్రెగ్నెంట్ పెట్టుకున్న అభ్యర్థన కేసులో ఆయన కొన్ని కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రెగ్నెన్సీ తొలగించుకునేందుకు అవకాశం కల్పించాలని కోరుతూ పెట్టు కున్న రిక్వెస్ట్‌పై స్పందిస్తూ.. కోర్టు ఆర్డర్ ద్వారా పర్మిషన్ తీసుకుని శిశువును చంపాలనుకుంటున్నారా అని చీఫ్ జస్టిస్ డీవై చంద్ర చూడ్ ప్రశ్నించారు. ఈ కేసులో శుక్రవారం మళ్లీ విచారణ చేపట నున్నారు. అబార్షన్ అపీల్ గురించి ఆ మహిళతో కేంద్రం తరపున లాయర్ మాట్లాడాలని సుప్రీంకోర్టు సూచించింది. సీజే నేతృత్వం లోని త్రిసభ్య ధర్మాసనం ఈ కేసును విచారిస్తున్నది. 26 వారాల గర్భాన్ని తొలగించుకునేందుకు అనుమతి ఇవ్వాలని ఓ మహిళా సుప్రీంలో పిటీషన్ వేసింది. ఇద్దరు పిల్లల తల్లి అయిన ఆమె ఇప్పటికే డిప్రెషన్‌తో బాధపడుతున్నట్లు ఆ పిటీషన్‌లో పేర్కొన్నారు. మానసికంగా, ఆర్థికంగా మూడవ శిశువును పెంచే స్థితిలో తాను లేనట్లు ఆమె ఆ పిటీషన్‌లో తెలిపింది. ఈ కేసులో అబార్షన్‌కు అనుమతి ఇస్తూ అక్టోబర్ 9వ తేదీన కోర్టు ఆదేశాలు ఇచ్చింది. అయితే ఎయిమ్స్ వైద్యుల బృందం మాత్రం అబార్షన్‌కు నిరాకరించారు. జస్టిస్ హిమా కోహ్లీ, జస్టిస్ బీవీ నాగరత్నతో కూడిన ఇద్దరు సభ్యుల ధర్మాసనం బుధవారం ఈ కేసులో భిన్న అభిప్రాయాలు వ్యక్తం చేసింది. దీంతో ఆ కేసును ఇవాళ సీజే చంద్రచూడ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం టేకప్ చేసింది. నేడు మళ్లీ తీర్పు ఇవ్వనున్నారు.

## భారత్‌లో అమెజాన్ ఇంటర్నెట్ సేవలు..!

**- అనుమతి కోసం రెగ్యులేటరీకి దరఖాస్తు**




**ఢిల్లీ :** ప్రముఖ ఈ కామర్స్ సంస్థ అమెజాన్ త్వరలోనే భారత్‌లో ఇంటర్నెట్ సేవలు అందించబోతున్నది. ఉపగ్రహ ఆధారిత బ్రాడ్‌బ్యాంట్ ఇంటర్నెట్ సేవలైన ప్రాజెక్ట్ కైపర్‌ను ప్రారంభించే దిశగా అడుగులు వేస్తున్న కంపెనీ.. ఇందుకోసం వివిధ ప్రభుత్వ శాఖల నుంచి అనుమతుల కోసం దరఖాస్తు చేసుకున్నట్లు తెలుస్తున్నది. వేగవంతమైన బ్రాడ్‌బ్యాండ్ సేవలను అందించేందుకు లోయర్ ఎర్త్ ఆర్బిట్‌లో 3,236 ఉపగ్రహాలను ప్రవేశపెట్టనున్నది. ప్రాజెక్టులో భాగంగా 2026నాటికి సగానికిపైగా ఉపగ్రహాలను నింగిలోకి పంపాలని అమెజాన్ లక్ష్యంగా పెట్టుకున్నది.

అమెజాన్ ఈ-కామర్స్‌తో పాటు ప్రైమ్ వీడియో సేవలను విస్తరించేందుకు దోహదపడనున్నది. ఈ క్రమంలో భారత్‌లోనూ శాటిలైట్ సేవలను ప్రారంభించేందుకు రెగ్యులేటరీ ఆమోదం పొందేందుకు అమెజాన్ ఇండియన్ నేషనల్ స్పేస్ ప్రమోషన్ అండ్ అథరైజేషన్ సెంటర్‌కి దరఖాస్తు చేసిందని జాతీయ మీడియా పేర్కొంది. ప్రాజెక్ట్ కైపర్‌కు భారత్లో ఉపగ్రహ ఆధారిత ఇంటర్నెట్ సేవలను అందించేందుకు డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్ నుంచి శాటిలైట్ సర్వీసెస్ అనుమతి కూడా కావాల్సి ఉంటుంది. శాటిలైట్ ద్వారా తక్కువ ధరకే వన్ జీబీపీఎస్ వేగంతో ఇంటర్నెట్ సేవలు అందించే అవకాశాలున్నాయి. భారత్‌లోని గ్రామీణ, మారుమూల ప్రాంతాలతో సహా దేశవ్యాప్తంగా తక్కువ ధరలకే బ్రాడ్‌బ్యాండ్ సేవలు అందుతా యని పేర్కొన్నాయి. భారత్‌లో బ్రాడ్‌బ్యాండ్ సేవల్లోకి ఎంట్రీ ఇవ్వబోతుండడంతో కంపెనీ విస్తరణకు తోడ్పాటునందించే అవకాశం ఉంది. అమెజాన్ ఈ కామర్స్ ప్లాట్‌ఫారమ్‌తో పాటు అమెజాన్ ప్రైమ్ సేవల విస్తరణకు సైతం దోహదపడనున్నది. ఇంతకు ముందు వన్‌వెబ్, జియో శాటిలైట్లకు ప్రభుత్వం జీఎంపీసీఎస్ లైసెన్సులు మంజూరు చేసింది. ఎలాన్ మస్క్ నేతృత్వంలోని స్టార్‌లింక్ సైతం దరఖాస్తు చేసుకోగా.. ఇంకా అనుమతి ఇవ్వాల్సి ఉంది. ప్రస్తుతం స్టార్‌లింక్ ఐదువేలకుపైగా ఉపగ్రహాలను లోయర్ ఎర్త్ ఆర్బిట్‌లో ప్రవేశపెట్టింది. ఇదిలా ఉండగా.. అమెజాన్ ప్రాజెక్ట్ కైపర్ ఇంటర్నెట్ సేవల కోసం భారత్‌లో ఎంత వసూలు చేయనుందనే వివరాలు తెలియరాలేదు. 2024 చివరి నాటికి ప్రపంచవ్యాప్తంగా వినియోగదారులకు ఈ సేవలను అందుబాటులోకి తేవాలని అమెజాన్ భావిస్తున్నదని వ్యక్తమౌతుంది.

## సూళ్లూరుపేట మార్గంలో 11 రైళ్ల రద్దు



**ఐసిఎఫ్(చెన్నై):** రైలు పట్టాల మరమ్మతుల కారణంగా చెన్నై సెంట్రల్ - సూళ్లూరుపేట మార్గంలో గురువారం 11 ప్యాసింజర్ రైళ్లు రద్దు చేసినట్లు చెన్నై రైల్వే డివిజన్ అధికారులు తెలిపారు. సెంట్రల్-సూళ్లూరుపేట ఉదయం 5.20, 7.45, సూళ్లూరుపేట - సెంట్రల్ మధ్యాహ్నం 12.35, సాయంత్రం 6.40, సూళ్లూరుపేట - నెల్లూరు ఉదయం 7.55, 10.00, నెల్లూరు - సూళ్లూరుపేట, ఉదయం 10.20, సాయంత్రం 4.15, ఆవడి - సెంట్రల్ తెల్లవారుజామున 4.25, ఉదయం 6.40, సెంట్రల్ - ఆవడి రాత్రి 9.15 రైళ్ల సేవలు రద్దుకానున్నాయి.

## ఢిల్లీ షూ ఫ్యాక్టరీలో ఘోర అగ్నిప్రమాదం



**ఢిల్లీ :** పీరాగర్హి ప్రాంతంలోని షూ ఫ్యాక్టరీలో గురువారం ఘోర అగ్నిప్రమాదం జరిగింది. తెల్లవారు జామున 4 గంటల సమయంలో ప్రమాదం జరిగినట్లు సమాచారం అందిందని అగ్నిమాపకశాఖ అధికారులు తెలిపారు. సంఘటనా స్థలంలో 30కిపైగా ఫైర్‌టెండర్లను మోహరించి మంటలను అదుపులోకి తీసుకువచ్చేందుకు ప్రయత్నించామని పేర్కొన్నారు. పీరాగర్హి మెట్రో స్టేషన్‌కు సమీపంలో ఉన్న బూట్లకు సంబంధించిన కర్మాగారంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. అయితే, ప్రమాదానికి గల కారణాలు తెలియరాలేదు.

## వందే భారత్ రైలులో టికెట్ లేకుండా ప్రయాణించిన పోలీస్

**- ఆగ్రహించిన టీటీఈ**



**న్యూఢిల్లీ:** సాధారణంగా పోలీసులు టికెట్ తీసుకోకుండా బస్సుల్లో ప్రయాణిస్తుంటారు. అయితే ఒక పోలీస్ అధికారి టికెట్ కొనుగోలు చేయకుండా ఏకంగా వందే భారత్ రైలులో ప్రయాణించాడు. గమనించిన ఒక ప్రయాణికుడు టికెట్ ట్రావెలింగ్ ఎగ్జామినర్ (టీటీఈ)కు ఈ విషయం చెప్పాడు. దీంతో ఆ పోలీస్‌ను టీటీఈ నిలదీశాడు. ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేశాడు. టికెట్ లేకుండా రైలులో ప్రయాణించడం శిక్షార్హమైన నేరమని తెలిసినా వందే భారత్ రైలులో ఎందుకు ఎక్కారని ప్రశ్నించాడు. టికెట్ లేకపోతే బస్సులో వెళ్లాలని సూచించాడు. దీంతో ఆ పోలీస్ అధికారి టీటీఈకి నచ్చజెప్పేందుకు ప్రయత్నించాడు.

# ఇజ్రాయెల్‌లోని భారతీయుల కోసం 'ఆపరేషన్ అజయ్'

**INDIA LAUNCHES 'OPERATION AJAY' TO BRING BACK STRANDED INDIAN CITIZENS FROM ISRAEL**



**EXTERNAL AFFAIRS MINISTER S JAISHANKAR INFORMED THAT SPECIAL CHARTER FLIGHTS ARE BEING ARRANGED**

పాలస్తీనాలోని హమాస్ తీవ్రవాద సంస్థతో యుద్ధం నేపథ్యంలో ఇజ్రాయెల్‌లో చిక్కుకుపోయిన భారతీయులను క్షేమంగా స్వదేశానికి తీసుకువచ్చే కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం చేపట్టింది. ఆ కార్యక్రమానికి 'ఆపరేషన్ అజయ్' అనే పేరు పెట్టింది. 'ఆపరేషన్ అజయ్' అనే పేరుతో ఇజ్రాయెల్‌లో చిక్కుకుపోయిన భారతీయులను సురక్షితంగా భారత్‌కు తీసుకువచ్చే కార్యక్రమాన్ని భారత ప్రభుత్వం చేపట్టింది. పాలస్తీనా, ఇజ్రాయెల్ యుద్ధంలో భారత్ ఇజ్రాయెల్‌కు మద్దతుగా నిలిచింది. ఇజ్రాయెల్ ప్రధాని నెతాన్యాహూ భారత ప్రధాని మోదీకి స్వయంగా ఫోన్ చేసి యుద్ధ పరిస్థితులను వివరించారు.

ఇజ్రాయేల్‌లో మొత్తం 18,000 మంది భారతీయులు ఉండగా, వీరిని తరలించేందుకు ప్రత్యేక విమానాలను ఏర్పాటు చేస్తున్నట్టు కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ట్విట్టర్‌లో వెల్లడించారు. విదేశాలలో ఉన్న భారతీయుల భద్రత, శ్రేయస్సుకు తమ ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. ప్రత్యేక చార్టర్డ్ విమానాలు, ఇతర ఏర్పాట్లు చేస్తున్నట్టు అధికారులు తెలిపారు. స్వదేశానికి వచ్చేందుకు పేర్లు నమోదు చేసుకున్న వారికి మొదటి ప్రాధాన్యత ఇస్తామని, వారిని తీసుకొచ్చేందుకు తొలి ప్రత్యేక విమానం గురువారం అందుబాటులో ఉంటుందని ఇజ్రాయేల్‌లోని భారత రాయబార కార్యాలయం మరొక పోస్ట్‌లో తెలిపింది. 'ప్రత్యేక విమానం కోసం నమోదు చేసుకున్న భారతీయ పౌరులు చాలా మందికి ఇ-మెయిల్ పంపాం. తదుపరి విమానాల కోసం ఇతర నమోదిత వ్యక్తులకు సమాచారం ఇస్తాం' అని పేర్కొంది. మరోవైపు, భారతీయ పౌరుల కోసం హెల్ప్‌లైన్ నంబర్ ఏర్పాటుచేసినట్టు అక్కడి ఎంబసీ తెలిపింది. అత్యవసర పరిస్థితుల్లో +972-35226748, +972-543278392 నంబర్లకు ఫోన్ చేయాలని,



cons1.telaviv@mea.gov.in మెయిల్ చేయాలని కోరారు.

ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం మధ్య మొదటి బ్యాచ్ భారతీయులు ఇజ్రాయెల్ నుండి తిరిగి రానున్నారు టెల్ అవీవ్లోని బెన్ గురియన్ విమానాశ్రయం నుండి ఈ రాత్రికి బయలుదేరనున్నారు. తిరిగి రావడానికి భారత రాయబార కార్యాలయంలో నమోదు చేసుకున్న వారిలో చాలా మంది భారతీయ విద్యార్థులు ఇజ్రాయెల్ విద్యాసంస్థల్లో ఉన్నారు.

# కెనడాలోని హిందూ ఆలయాల్లో వరుస చోరీలు

**- రెండు నెలల్లో ఆరు ధ్వంసం -**



ఖలిస్తాన్ ఉగ్రవాదులకు అడ్డాగా మారిన కెనడాలో హిందూ దేవాలయాలపై దాడులు, విధ్వంసాలు ఆగడం లేదు. గత నెల సెప్టెంబర్ నుండి అంటారియో ప్రావిన్స్‌లో కనీసం ఆరు హిందూ దేవాలయాలు ధ్వంసం చేయబడ్డాయి. దర్హామ్ ప్రాంతీయ పోలీసులు ఈ నెలలో మూడు దేవాలయాల్లో దొంగతనాలు జరిగాయి. సెప్టెంబరు నుంచి ఇప్పటి వరకు మొత్తం ఆరు ఆలయాలపై దాడులు జరిగినట్లు పోలీసుల ప్రకటనలో వెల్లడైంది. అక్టోబర్ 8 తెల్లవారుజామున దాని పరిధిలోని మూడు దేవాలయాలలో నిరంతర విధ్వంసం, అక్రమ ప్రవేశానికి సంబంధించిన నివేదికలు అందాయని దర్హామ్ పోలీసులు తెలిపారు. ఈ సంఘటనలు జరిగిన ఆలయాలలో పికరింగ్‌లోని దేవి ఆలయం, అజాక్స్‌లోని సంకట్ మోచన్ ఆలయం, ఓషావాలోని హిందూ దేవాలయం దర్హామ్ ఉన్నాయి. ఆ ప్రాంగణంలో నివసించే పూజారి గిరీష్ ఖలీ అనుమానిత దొంగను చూసి ఫైర్ అలారం ఎత్తడంతో దేవి ఆలయంలోని విరాళాల పెట్టె చోరీకి గురికాకుండా కాపాడారు. దీంతో నిందితుడు పారిపోయాడు.

గ్రేటర్ టొరంటో ఏరియాలో మూడు దేవాలయాలు ఉన్నాయి. సెప్టెంబర్ 9న టార్గెట్ చేసిన బ్రాంప్టన్‌లోని చింత్‌పూర్ణి ఆలయం, సెప్టెంబర్ 18న లూటీకి గురైన కాలెడన్‌లోని రామేశ్వరాలయం, అక్టోబర్ 4న మిస్సిసాగాలోని హిందూ హెరిటేజ్ సెంటర్‌ను లక్ష్యంగా చేసుకున్నారు. నిందితుడిని 5 అడుగుల 9 అంగుళాల పొడవు, సుమారు 200 పౌండ్ల బరువున్న వ్యక్తిగా పోలీసులు వివరించారు. అతను బ్లూ సర్జికల్ మాస్క్ ధరించాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, నిందితుడు నల్లటి పూఫీ జాకెట్, ఆకుపచ్చ రంగు క్యామో కార్గో ప్యాంట్, ఆకుపచ్చ రన్నింగ్ షూ ధరించి ఉన్నాడు. సీసీటీవీ ఫుటేజీలో అతడు కుంటుతూ నడుస్తూ కనిపించాడు. హిందూ హెరిటేజ్ సెంటర్‌లోని సీసీటీవి ఫుటేజీ కూడా చొరబాటుదారుని కుంటుతున్నట్లు చూపిస్తుంది.

# ఇరాన్‌ను హెచ్చరించిన జో బైడెన్



ఇజ్రాయెల్‌పై పాలస్తీనాకు చెందిన హమాస్ సంస్థ దాడులను అగ్రరాజ్యం అమెరికా ఖండించింది. ఈ నేపథ్యంలో ఇరాన్‌ను 'జాగ్రత్తగా' ఉండాలని అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ హెచ్చరించారు. నెతన్యాహు 40 ఏళ్లుగా తనకు తెలుసునన్నారు. ఇజ్రాయెల్ కోపం, నిరాశ సమయంలోనూ యుద్ధ నిబంధనల ప్రకారం అడుగులు వేస్తుందన్నారు. హోలోకాస్ట్ తర్వాత యూదులకు ఇది అత్యంత ఘోరమైన ఘటన అని, ఇజ్రాయెల్ శక్తి మేరకు ప్రతిదీ చేస్తుందన్నారు. హమాస్ దాడులను అత్యంత క్రూరమైన చర్యగా అభివర్ణించారు. మరో వైపు అమెరికా పౌరులకు యూఎస్ స్టేట్ డిపార్ట్‌మెంట్ ట్రావెల్ అడ్వైజరీని జారీ చేసింది. గాజా వైపు వెళ్లొద్దని, ఈ విషయంలో జాగ్రత్త వహించాలని సూచించింది. ప్రాంతీయ యుద్ధంగా మారిన హమాస్‌తో వివాదంలో జోక్యం చేసుకోవద్దని ఇరాన్‌కు సూచించారు. ఇజ్రాయెల్ వైమానిక దాడుల వల్ల వేల మంది గాజాలో తమ ఇళ్లను వదిలి పారిపోయేలా చేశారు. ఇజ్రాయెల్ సరిహద్దులోకి ప్రవేశించి సమీపంలోని పట్టణాలు, గ్రామాలలో విధ్వంసం సృష్టించి 1,200 మందిని చంపగా.. 2,700 మందికి పైగా గాయపడ్డారు. చాలా మంది బందీలను పట్టుకున్న హమాస్ ఉగ్రవాదులు దాడికి ప్రతీకారం తీర్చుకుంటున్నట్లు ఇజ్రాయెల్ సైన్యం తెలిపింది. ఈ నేపథ్యంలోనే ఇజ్రాయెల్‌కు వాషింగ్టన్ తిరుగులేని మద్దతును ప్రదర్శించడానికి, అమెరికన్లతో సహా ఖైదీలను విడుదల చేయడానికి బైడెన్ తన అగ్ర రాయబారి అంటోనీ బ్లింకెన్‌ను మధ్యప్రాచ్యానికి పంపాడు. ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా కార్యకలాపాలు ప్రారంభించాలనే హమాస్ ప్రణాళికల గురించి ఇరాన్‌కు ముందస్తు అవగాహన ఉందని యుఎస్ వర్గాలు బుధవారం తెలిపాయి. అయితే యుఎస్ ఇంటెలిజెన్స్ నివేదికల ప్రకారం, గాజా నుంచి సమూహం అపూర్వమైన దాడితో కొంతమంది ఇరానియన్ అధికారులు కాపలాగా ఉన్నారని తెలిసింది. బ్లింకెన్ గురువారం ఇజ్రాయెల్‌లో దిగి జోర్డాన్‌ను కూడా సందర్శిస్తారని భావిస్తున్నారు. బుధవారం ఇజ్రాయెల్ నాయకులు ఐక్య ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. తమ రాజకీయ విభేదాలను పక్కనపెట్టి హమాస్‌పై యుద్ధంపై దృష్టి పెడతామని ప్రతిజ్ఞ చేశారు.

# బందీలు తిరిగివచ్చేవరకు.. గాజాకు అన్ని సరఫరాలు బంద్



బందీలను హమాస్ ఉగ్రవాదులు విడిచిపెట్టేవరకు గాజాకు విద్యుత్, ఇంధనం, మంచినీరు సరఫరా చేసే ప్రసక్తి లేదని ఇజ్రాయెల్ ఇంధన శాఖ మంత్రి ఇజ్రాయెల్ కట్జ్ గురువారం ప్రకటించారు. ఇజ్రాయల్ బందీలు తమ ఇళ్లకు తిరిగివచ్చే వరకు వరకు గాజాలో కరెంట్ స్విచ్ నొక్కే అవకాశం లేదు, మంచినీటి నల్లాలు తిప్పే అవసరం రాదు, ఏ ఇంధనం ట్రక్కు అక్కడకు ప్రవేశించదు అంటూ ఎక్స్‌లో రాసిన పోస్టులో ఇజ్రాయెల్ మంత్రి స్పష్టం చేశారు. ఇజ్రాయల్ బందీలు తమ ఇళ్లకు తిరిగివచ్చేవరకు వరకు గాజాలో కరెంట్ స్విచ్ నొక్కే అవకాశం లేదు, మంచినీటి నల్లాలు తిప్పే అవసరం రాదు, ఏ ఇంధనం ట్రక్కు అక్కడకు ప్రవేశించదు అంటూ ఎక్స్‌లో రాసిన పోస్టులో ఇజ్రాయెల్ మంత్రి స్పష్టం చేశారు. మానవత్వానికి ప్రతిగా మానవత్వం ఉంటుంది. మాకు ఎవరూ నీతులు చెప్పనక్కర్లేదు అంటూ ఆయన ఘాటుగా జవాబి చ్చారు. ఇజ్రాయెలీ అధికారులు తెలిపిన ప్రకారం అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై దాడి చేసిన హమాస్ ఉగ్రవాదులు దాదాపు 150 మంది ఇజ్రాయెలీలను గాజాలో బందీలుగా చేసుకు న్నారు. ఇందుకు ప్రతీకారంగా గాజాను దిగ్బంధిస్తున్నట్లు ఇజ్రాయెల్ రక్షణ మంత్రి యోవ్ గాలంట్ సోమవారం ప్రకటించారు. గాజాకు విద్యుత్, ఆహారం, మంచినీరు, ఇంధన సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఇంధన కొరత కారణంగా గాజాలోని ఏకైక విద్యుత్ స్టేషన్ బుధవారం నుంచి పనిచేయడం ఆగిపోయింది. గాజా స్ట్రిప్‌పై ఇజ్రాయిల్ రక్షణ దళాలు చేసిన దాడిలో 1203 మంది పాలస్తీనియన్లు మృతిచెందినట్లు హమాస్ గ్రూపు పేర్కొన్నది. ఆ దాడిలో సుమారు ఆరు వేల మంది గాయపడినట్లు హమాస్‌కు చెందిన ఆరోగ్యశాఖ తెలిపింది. దీంతో హమాస్ అధీనంలో ఉన్న గాజాలోని ఆసుపత్రులలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. జనరేటర్లు కూడా ఇంధన కొరత కారణంగా పనిచేయడం నిలిచిపోయాయి. ఇదే పరిస్థితి కొనసాగితే ఆసుపత్రులన్నీ మార్చురీలుగా మారతాయని రెడ్ క్రాస్ అంతర్జాతీయ కమిటీ గురువారం హెచ్చరించింది.

# ఇజ్రాయెల్‌కు పలు దేశాల మద్దతు



ఇజ్రాయెల్‌పై హమాస్ మిలిటెంట్లు క్రూరమైన దాడులను ప్రారంభించిన తర్వాత ప్రపంచవ్యాప్తంగా ప్రదర్శనలు, ర్యాలీలు, జాగరణలు జరిగాయి, దీర్ఘకాలంగా కొనసాగుతున్న సంఘర్షణను నిర్దేశించని, ప్రమాదకరమైన కొత్త భూభాగానికి తరలించింది. ఇజ్రాయెల్‌పై హమాస్ చేస్తున్న క్రూరమైన దాడుల శ్రేణికి ప్రతిస్పందనగా అనేక దేశాలలో మద్దతు వెల్లువెత్తుతోంది, ఇది తీవ్రమవుతున్న సంఘర్షణ గురించి ఆందోళనలకు దారితీసింది. అనేక దేశాలలో, హింసను ఖండిస్తూ, ఇజ్రాయెల్‌కు సంఘీభావం తెలుపుతూ ప్రదర్శనలు, ర్యాలీలు, జాగరణలు పుట్టుకొ చ్చాయి. సంఘర్షణ నేపథ్యంలో మరణాల సంఖ్య గణనీయంగా పెరిగింది, ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ 1,200 మంది మరణించినట్లు నివేదించింది. పౌరులను పట్టుకుని గాజాలోకి తీసుకెళ్లడం పట్ల ఇజ్రాయెల్ అధికారులు ఆందోళన వ్యక్తం చేశారు.



దాడులకు ప్రతిస్పందనగా, ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు, హమాస్‌పై బలమైన ప్రతీకారం తీర్చుకుంటామని హామీ ఇచ్చారు. రెండు మిలియన్ల పాలస్తీనియన్లు నివసించే గాజాపై "పూర్తి ముట్టడి"కి రక్షణ మంత్రి యోవ్ గల్లంట్ ఆదేశించారు. పారిస్‌లోని ఈఫిల్ టవర్ నుండి సిడ్నీలోని ఒపెరా హౌస్, వాషింగ్టన్‌లోని వైట్ హౌస్ వరకు గ్లోబల్ ల్యాండ్‌మార్క్‌లు ఇజ్రాయెల్ నీలం, తెలుపు రంగులతో ప్రకాశిస్తూ, అంతర్జాతీయ మద్దతు అసాధారణ ప్రదర్శనను ప్రదర్శిస్తాయి. యూదు సంఘం ఈ సంఘీభావ సంజ్ఞలను స్వాగతించింది. పెరుగుతున్న హింసకు ప్రతిస్పందనగా ప్రపంచ నాయకులు, అధికారులు, ప్రముఖ వ్యక్తులు కూడా తమ సంతాపాన్ని, దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ మద్దతు ఉన్నప్పటికీ, నగరాలు తమ కమ్యూనిటీల భద్రతను నిర్ధారించడానికి ప్రార్థనా మందిరాలు, ఇతర యూదు సంస్థల చుట్టూ భద్రతను పటిష్టం చేయాల్సి వచ్చింది. ఈ గ్లోబల్ ప్రదర్శనలు మరియు సంఘీభావం యొక్క వ్యక్తీకరణలు అంతర్జాతీయ సమాజం యొక్క ఆందోళన, ఇజ్రాయెల్ పట్ల మద్దతును నొక్కి చెబుతాయి.


తీవ్ర ఎండ వేడిమి, ఉక్కపోతతో
చంద్రబాబుకు అలర్జీ.
THINK TANK
● రాజమహేంద్రవరం ప్రభుత్వాస్పత్రికి సమాచారం ఇచ్చిన జైలు అధికారులు .
● జైలులోకి వెళ్లి చంద్రబాబును పరిశీలిస్తున్న వైద్యులు.
ఏపీని అభివృద్ధి
చేసినందుకా
ఈ కక్ష సాధింపు ?